WWW.nindam.co.in

# నినాదం

తెలుగు దినపత్రిక

నిఖార్సైన జర్నలిజం

బుధవారం, అక్టోబర్ 2, 2024 | సంపుటి - 21 | సంచిక 15 | వెల - 7 | పేజీలు - 12

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## చేప పిల్లలు వచ్చేస్తున్నయ్..

నినాదం ఎఫెక్ట్



- నినాదం కథనానికి స్పందన..
- సర్కారును కదిలించిన నినాదం కథనం
- రేపటి నుంచి చేప పిల్లల పంపిణీకి ఏర్పాట్లు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో(నినాదం):**

నినాదం కథనం ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వంలో కదలిక తీసుకు వచ్చింది. మత్స్యకారులకు ఉపాధి కల్పించే దిశగా చర్యలు మొదలయ్యాయి. చెరువులు, కుంటలు, జలశయాల్లో చేప పిల్లల పంపిణీకి ప్రభుత్వం ముహూర్తం ఫిక్స్ చేసింది. ఈ నెల 3న చేప పిల్లల పంపిణీకి ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అధికారులకు ఆదేశించిన నేపథ్యంలో మత్స్యాకారుల్లో ఆశలు చిగురించాయి. ఈనెల 28న నీలి విప్లవానికి నీలి నీడలు అనే శీర్షికన నినాదం దినపత్రికలో మెయిన్ పేజీలో ప్రచురితమైన కథనానికి ప్రభుత్వం నుంచి స్పందన లభించింది. ఈ మేరకు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చేపపిల్లల పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేయాలంటూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. చెరువులు, జలాశయాలు నిండిన క్రమంలో చేప పిల్లల పంపిణీ చేసి మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపాలని, అందుకు అన్ని ఏర్పాట్లు చేయాలంటూ అధికారులను ఆదేశిస్తున్నట్లు ప్రకటన విడుదల చేశారు.



వివరాలు 4లో..

### ఆడి పాడే అతివల పండగ
## నేటి నుంచి బతుకమ్మ వేడుకలు

- పూలను పూజించడం ప్రత్యేకత
- నిధుల కొరత నేపథ్యంలో పంచాయతీల్లో ఏర్పాట్లు జరిగేనా

**పెద్దపల్లి ప్రతినిధి(నినాదం):**

రాష్ట్రవ్యాప్తంగా నేటి( బుధవారం) నుంచి మొదలు కానున్నాయి. తొమ్మిది రోజులపాటు జరిగే వేడుకలకు ఆడపడుచులు సిద్ధమయ్యారు. తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా ప్రధాన కూడళ్ళు, ఆలయాల ఆవరణలో ఆడపడుచులంతా ఒకచోట చేరి బతుకమ్మ ఆడనున్నారు. ఊరు,వాడ తొమ్మిది రోజులపాటు సందడిగా మారనుంది.

## 25 మంది చిన్నారులు మృతి

మంటల్లో చిక్కుకున్న స్కూల్ బస్సు

థాయ్‌ల్యాండ్ రాజధాని బ్యాంకాక్‌లో ఘోరం



2లో..

## అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం

- నలుగురు దుర్మరణం
- ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్‌లో ఘటన

**ఆదిలాబాద్,అక్టోబర్1(నినాదం):**

అర్ధరాత్రి ఇంటికి చేరే క్రమంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు దుర్మరణం చెందారు. కారులో ఇంటికొస్తున్న సమయంలో ..మరో 15 నిమిషాలైతే ఇంటికి చేరేవారు. ఈ క్రమంలో వారు ప్రయాణిస్తున్న కారు డివైడర్‌ను రాసుకుంటూ దూసుకెళ్లింది. అదుపు తప్పి సిమెంట్ కాల్వలో బోల్తాపడటంతో నలుగురు దుర్మరణం చెందారు. ఈ ఘటన ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలం మేకలగండి వద్ద జాతీయ రహదారి`44 పై సోమవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది.

### లారీ, బస్సు ఢీ.. 40మందికి గాయాలు

ఇద్దరు డ్రైవర్ల పరిస్థితి విషమం

ఏపీలోని అన్నమయ్య జిల్లాలో ప్రమాదం

## మూసీ ప్రక్షాళన పేరుతో లూటీ

- మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్
- ఎమ్మెల్యేలతో కలసి అంబర్‌పేటలో పర్యటన
- బాధితులకు భరోసా ఇచ్చిన బిఆర్ఎస్ నేతలు



**హైదరాబాద్, (నినాదం):**

మూసీ ప్రక్షాళన పేరుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న సర్వే, కూల్చివేతలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. హైదరాబాద్‌లో లక్షలాది మందికి నిద్రలేకుండా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎప్పుడు ఇండ్లు కూల్చుతరోనని ప్రజలు ఆవేదనలో ఉన్నారని చెప్పారు. అంబర్‌పేట నియోజకవర్గంలోని గోల్నాక పరిధి తులసీరామ్ నగర్‌లో మూసీ ప్రాంత వాసులను మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, మహమూద్ అలీ, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, సుధీర్ రెడ్డితో కలిసి కేటీఆర్ పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో బీఆర్ఎస్‌కు ఓట్లు వేసిన వారిపై సీఎం పగపట్టారన్నారు. 02

### మూసీ రివర్‌ఫ్రంట్ కార్పొరేషన్‌ను తెచ్చిందే బీఆర్ఎస్

- మూసీలో అక్రమ కట్టడాలను గుర్తించాలని కేసీఆర్ ఆదేశించలేదా?
- మూసీ ప్రక్షాళనపై విపక్షాలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాయి
- మంత్రి శ్రీధర్‌బాబు కీలక వ్యాఖ్యలు



02

### అమెరికాలో చదువుకున్నావ్
## నీకు కామన్ సెన్స్ ఉందా?

మూసీ మీద చర్చకు నీ అయ్యను రమ్మను

- కేటీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి తీవ్ర విమర్శలు
- ప్రతి బాధితుడికి న్యాయం చేస్తాం
- బీఆర్ఎస్ పార్టీకి మానవత్వం లేదు..



### పేట గురుకులం సమస్యలతో సతమతం

నినాదం ఎఫెక్ట్



# పాఠశాలలో 10 గంటలు

### అడుగడుగునా పరిశీలించి.. అక్కడే నిద్రించి..
### హడలెత్తించిన కలెక్టర్ సిక్తా పట్నాయక్
### నినాదం స్టోరీ ఎఫెక్ట్
### హర్షం వ్యక్తం చేసిన చిన్నారులు



సోషల్ వెల్ఫేర్ హాస్టల్ ను పర్యవేక్షించడమే కాదు... ఆ కలెక్టర్ సాయంత్రం ఏడున్నర గంటల నుండి తెల్లవారే దాకా అక్కడే గడిపారు. తరగతి గదులను పరిశీలిస్తూ, భోజనాన్ని పరికిస్తూ, హాస్టల్ గదులను నిశితంగా గమనిస్తూ ఏకంగా ఆమె అక్కడే నిద్రించారు కూడా. పిల్లలతో మాట్లాడుతూ, ప్రశ్నలు అడుగుతూ, నవ్విస్తూ నవ్వుతూ.. పుట్టినరోజు గడుపుకుంటున్న పిల్లలకు విషెస్ చెబుతూ వాళ్లలో కలిసిపోయారు. "పేట గురుకులం.. సమస్యలతో సతమతం" అంటూ 'నినాదం' లో వచ్చిన స్పెషల్ స్టోరీ కి ఆమె ఇలా స్పందించారు. కలెక్టర్ గారు రావడం.., తమతో సమస్యల గురించి చర్చించడం.., తమతో కలిసి భోజనం చేయడం.. తమ సమస్యలను పరిష్కరిస్తానంటూ హామీ ఇవ్వడం చూసిన పిల్లలు హర్షం వ్యక్తం చేశారు. 'నినాదం'కు కృతజ్ఞతలు తెలిపారు.



**నారాయణపేట ప్రతినిధి, (నినాదం):**

నారాయణపేట జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సోమవారం రాత్రి బస చేశారు. సోమవారం రాత్రి 7.45 గంటల ప్రాంతంలో గురుకుల పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్ పాఠశాల వంటగదికి వెళ్లి విద్యార్థులకు అందిస్తున్న భోజన, వసతి సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. వంట సామాగ్రి, నిత్యావసర సరుకుల స్టాక్ రిజిస్టర్ ను క్షుణ్ణంగా పరిశీలించారు. డైనింగ్ హాల్ కి వెళ్లి మెనూ వివరాలను పాఠశాల ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు. కొత్త మెనూ బోర్డును ఏర్పాటు చేయాలని ఆదేశించారు.తర్వాత విద్యార్థినులతో కలిసి రాత్రి భోజనం చేశారు. అక్కడే ఉన్న ఆర్వో ప్లాంట్ ను చూశారు.

2లో..



### నేటినుంచి స్కూళ్లకు సెలవులు

తిరిగి 14న తెరుచుకోనున్న పాఠశాలలు

**హైదరాబాద్/అమరావతి, నినాదం:**

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో స్కూళ్లకు బుధవారం నుంచి దసరా సెలవులు ప్రారంభం కానున్నాయి. బుధవారం అక్టోబర్ 2న గాంధీజయంతి కాగా, 3 నుంచి సెలవులు ప్రకటించారు. తిరిగి 14న స్కూళ్లు తెరచుకోనున్నాయి. ఇదే క్రమంలో ఏపీలో పాఠశాలలకు దసరా సెలవులను ప్రకటిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 2లో..

### తప్పుడు వాగ్దానాలతో తప్పుదోవ పట్టిస్తున్న కాంగ్రెస్

- 370 ఆర్టికల్‌ను పునరుద్ధరిస్తామన్న పార్టీ మేలు చేస్తుందా
- కుటుంబాన్ని బలోపేతం చేసుకోవడమే దాని లక్ష్యం
- హర్యానా ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ విమర్శలు

వివరాలు 2లో..



## మూసీ ఇళ్ల కూల్చివేత మొదలు

- ఖాళీ చేసిన వారి ఇళ్ల కూల్చివేత ప్రారంభం
- పోలీస్ బందోబస్తు మధ్య కొనసాగుతున్న పనులు
- ఖాళీ చేసిన వారిని డబుల్ ఇళ్లకు తరలింపు

**హైదరాబాద్,అక్టోబర్1(నినాదం):**

మూసీ పరివాహక ప్రాంతాల్లో కూల్చివేతలు మొదలయ్యాయి. చాదర్‌ఘాట్ శంకర్ నగర్ బస్తీలో కూల్చివేతలను మంగళవారం ఉదయం అధికారులు ప్రారంభించారు. ఇళ్ళు ఖాళీ చేసిన వాటిని అధికారులు కూల్చివేస్తున్నారు. ఎలాంటి అవాంతరాలు జరుగకుండా భారీగా పోలీసులను మోహరించారు. దాదాపు 140 ఇళ్లు ఖాళీ అయ్యాయి. ఇళ్లు ఖాళీ చేసిన వారికి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం డబుల్ బెడ్ రూం ఇళ్లను కేటాయించినట్లు సమాచారం. ఈ క్రమంలో మలక్‌పేట పరిధిలోని శంకర్‌నగర్‌లో మూసీ రివర్‌బెడ్‌లోని ఇళ్ల కూల్చివేతలను అధికారులు చేపట్టారు. ఇక్కడ స్వచ్ఛందంగా ఖాళీ చేసిన నిర్వాసితుల ఇళ్లను కూల్చివేస్తున్నారు.

తరువాయి 2లో..

### ప్రభుత్వ కార్యక్రమ అమలులో
## ఫ్యామిలీ డిజిటల్ కార్డు కీలకం


- అక్టోబర్ 3 నుండి 8 వరకు సర్వే
- ప్రతి నియోజకవర్గంలోనూ 2 అర్బన్,రూరల్ అమలు
- ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి
- ధాన్యం కొనుగోలుకు పటిష్ట చర్యలు
- రెవెన్యూ, హౌసింగ్,సమాచార శాఖ మంత్రి పొంగులేటి
- ఫ్యామిలీ డిజిటల్ కార్డు, ఎల్.ఆర్.ఎస్, యూ.డి.ఏ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో సమీక్ష



**హైదరాబాద్,అక్టోబరు 01(నినాదం):**

సమగ్రసమాచారంతో రూపొందబోయే ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే పైలెట్ విధానంలో పూర్తిచేయాలని, ప్రభుత్వం అమలు చేయబోయే ప్రతీ కార్యక్రమంలో ఇదే కీలకమవుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. మంగళవారం ప్రభుత్వ ప్రాధాన్యత గల వివిధ కార్యక్రమాల అమలుపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాద్ సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అక్టోబర్ 3 నుండిర 8 వరకు పైలెట్ ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే నిర్వహించాలని సూచించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఉన్నతాధికారులు రాజస్థాన్ మహారాష్ట్ర వంటి 4 రాష్ట్రాల్లో పర్యటించి, ఫ్యామిలీ డిజిటల్ కార్డు రూపకల్పన, వీటి వల్ల వచ్చే ఫలితాలపై నివేదిక అందించారని తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం మిగతా 2వ పేజిలో..



## మిమ్మల్ని వదిలేదు లేదు

### చేయరాని నేరాలు చేశారు

- ప్రతి నెలా జీతాలు, పెన్షన్లను చెల్లిస్తున్నాం
- ప్రతి నెలా ఒకటో తేదీన మీ ఇంటికే పెన్షన్
- వైసీపీ పాలనలో ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేదు
- వైసీపీ ప్రభుత్వంపై ఏపీ సీఎం చంద్రబాబు ఆగ్రహం
- కర్నూలు జిల్లాలో సీఎం పెన్షన్ల పంపిణీ

వివరాలు 2లో..



# పాఠశాలలలో పది గంటలు

మొదటిపేజీ తరువాయి

## కస్తూర్బా తనిఖీ

అనంతరం అదే పాఠశాల ఆవరణలో ఉన్న కస్తూర్బా విద్యాలయాన్ని తనిఖీ చేశారు. ఆ విద్యాలయంలోని పదవ తరగతి విద్యార్థినులను పలు ప్రశ్నలు అడిగి వారి సామర్థ్యాన్ని పరిశీలించారు. భవిష్యత్తులో ఏం అవుతారని విద్యార్థినులను అడిగారు. ఎక్కువ సంఖ్యలో విద్యార్థినిలు ఐ పి ఎస్ , డాక్టర్ , ఇంజనీర్ అవుతామని చెప్పడంతో కలెక్టర్ ఎవరూ కారా ? ఈ జిల్లా నుంచి ఇద్దరు కలెక్టర్లు( ఐఏఎస్ లు ) ఉన్నారని ఆమె విద్యార్థులకు తెలిపారు. విద్యాలయ వంటగది, మెనూ, బియ్యాన్ని పరిశీలించారు. సోమవారం పుట్టినరోజు ఉన్న లక్ష్మి అనే చిన్నారి విద్యార్థిని కి కలెక్టర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. విద్యాలయం లోని తొమ్మిదవ తరగతి గదిలోకి వెళ్ళి విద్యార్థినిలతో ముచ్చటించారు. ఇద్దరు, ముగ్గురు విద్యార్థినులు పాడిన పాటలను విని వారిని అభినందించారు. కస్తూర్బా విద్యాలయానికి బోరు అవసరమని ఎస్ ఎస్.ఓ కలెక్టర్ ను కోరడంతో ఆమె సానుకూలంగా స్పందించారు. అనంతరం కలెక్టర్ తిరిగి గురుకుల పాఠశాలకు చేరుకుని అక్కడి ఐదవ తరగతి విద్యార్థుల స్టడీ అవర్ ను, విద్యార్థుల చదువు తీరును పర్యవేక్షించారు. పాఠశాలలోని మిగతా తరగతి గదులకు వెళ్లి భారత దేశం, తెలంగాణ రాష్ట్రం, జిల్లా, పుట్టిన ఊరు, చదువే పాఠశాల గురించి పది వాక్యాల ఉపన్యాసం చెప్పాలని విద్యార్థినులను కోరారు. పాఠశాలలోని పదో తరగతి విద్యార్థుల స్టడీ అవర్ ను పరిశీలించి, పదో తరగతిలో మంచి ఫలితాలు సాధించాలని, కష్టపడి చదవాలని, కనీసం పది మంది విద్యార్థినులైన 10 జి పి ఏ సాధించాలని సూచించారు. పాఠశాలలో ఇంటర్ విద్యార్థినులు చేస్తున్న డాన్స్ రిహార్సల్స్ ను చూసి వారిని మెచ్చుకున్నారు. అనంతరం పాఠశాల డార్మెటరీ కి వెళ్లి విద్యార్థినులతో మాట్లాడి గురుకుల పాఠశాలలోనే కలెక్టర్ నిద్రించారు.

# 25 మంది చిన్నారులు మృతి

**బ్యాంకాక్, అక్టోబర్1(నినాదం):**

థాయ్‌ల్యాండ్ రాజధాని బ్యాంకాక్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకొంది. పాఠశాల విద్యార్థులు, వారి టీచర్‌ను తీసుకెళుతున్న ఓ బస్సు మంటల్లో చిక్కుకొంది. సెంట్రల్ ఉతాయ్ థాని ప్రావిన్స్ నుంచి తిరిగివస్తుండగా జరిగిన ఈ ఘటనలో మొత్తం 25మంది చనిపోయి ఉంటారని భావిస్తున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో మొత్తం 44 మంది ప్రయాణిస్తున్నారు. థాయ్‌ల్యాండ్ ప్రధాని పేటోంగ్టార్న్ షినవత్రా మృతులకు సంతాపం తెలిపారు. విద్యార్థులు ట్రిప్‌కు వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకొంది. థాయ్‌ల్యాండ్ రవాణశాఖా మంత్రి ఈ ప్రమాదం వివరాలను వెల్లడిరచింది. ''మొత్తం 44 మంది బస్సులో ప్రయాణిస్తున్నట్లు తెలిసింది. వీరిలో 38 మంది విద్యార్థులు, ఆరుగురు టీచర్లు ఉన్నారు. ఇప్పటివరకు 16 మంది విద్యార్థులు, ముగ్గురు టీచర్లను రక్షించారు. మిగిలిన వారి విషయంపై ఇంకా స్పష్టత లేదు'' అని పేర్కొన్నారు. ఇటీరియర్ మంత్రి అనుతిన్ చర్నవిరకుల్ మాట్లాడుతూ మృతుల సంఖ్యను ఇంకా ధ్రువీకరించలేమని పేర్కొన్నారు. ఘటనా స్థలంలో దర్యాప్తు ఇంకా పూర్తి కాలేదన్నారు. ప్రమాదం నుంచి బయటపడిన వారి సంఖ్య ఆధారంగా.. 25 మంది చనిపోయి ఉండొచ్చన్నారు. ప్రమాదం జరిగి గంటలు గడుస్తున్నా.. మృతదేహాలు ఇంకా బస్సులోనే ఉండిపోవడం గమనార్హం. ఈ ప్రమాదంపై ఆన్‌లైన్‌లో పోస్టు అయిన వీడియోల్లో బస్సు నుంచి నల్లటి పొగ, భారీగా మంటలు ఎగసిపడుతున్నట్లు తెలుస్తోంది. విద్యార్థుల వయస్సు ఇతర వివరాలు వెల్లడికావాల్సి ఉంది. ఒక టైరు పేలిపోయినట్లు కొందరు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. సహాయక చర్యల్లో పాల్గొన్న ఓ సంస్థ తాము 10కిపైగా మృతదేహాలను చూసినట్లు ఫేస్‌బుక్‌లో పేర్కొంది.

# అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం

స్థానికుల సమాచారం మేరకు.. అదుపు తప్పిన కారు డివైడర్‌ను రాసుకుని దాదాపు వంద మీటర్లు వెళ్లి ప్రమాదానికి గురైంది. అందులో ప్రయాణిస్తున్న ఎనిమిది మందిలో మోయిజ్(60), అలీ(8), ఖాజా మోయినొద్దీన్(40), మొహమ్మద్ ఉస్మానుద్దీన్(11) దుర్మరణం పాలయ్యారు. ఆయేషా ఆఫ్రీన్, ఫరీద్, ఎక్రా, సాథ్‌లు తీవ్ర గాయాలపాలయ్యారు. వీరిని సంఘటనా స్థలం నుంచి మూడు 108 అంబులెన్స్‌ల ద్వారా రిమ్స్‌కు తరలించారు. వీరంతా ఆదిలాబాద్‌కు చెందినవారే. మేకల గండి నుంచి ఆదిలాబాద్ 15 కి.మీ.దూరం. 15 నిమిషాల్లో ఇంటికి చేరే వారని అంతలోనే మృత్యువు కబళించిందని బంధువులు రోదించారు.

# లారీ, బస్సు ఢీ.. 40మందికి గాయాలు

**అన్నమయ్య, నినాదం:**

అన్నమయ్య జిల్లాలో మంగళవారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. కురబలకోట మండలం సర్కారు తోపు వద్ద లారీ, ఆర్టీసీ బస్సు ఢీ కొట్టుకున్నాయి. ఈ ప్రమాదంలో 40 మందికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. లారీలో ఇరుక్కుపోయిన డ్రైవర్‌ను జేసీబీ సాయంతో బటయకు తీశారు. ఇద్దరు డ్రైవర్ల పరిస్థితి విషమంగానే ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# మూసీ ప్రక్షాళన పేరుతో లూటీ

గరీబోళ్లంతా కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఉన్నరని, వాళ్ల బతుకులను ఆగం చేయాలని చూస్తున్నాడని విమర్శించారు. మూసీమే లూతో.. దిల్లీ మే బాంటో అనేది కాంగ్రెస్ నినాదమని విమర్శించారు. మీ ఇండ్ల మీదకు బుల్డోజర్ వస్తే కంటె అడ్డుపెట్టాలన్నారు. రేవంత్ రెడ్డి కాదు.. ఆయన తాత వచ్చినా ఏమీ చేయలేరన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో సగం డబ్బులతో మూసీ ప్రక్షాళన చేపట్టారని ఆరోపించారు. మూసీ పరివాహక ప్రాంత వాసులను అడవిలోకి పంపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు కడతామంటూ కూల్చుతున్నారని చెప్పారు. పేదల ఇళ్లు కూల్చుతుంటే ఈ ప్రాంత ఎంపీ ఎక్కడికి వెళ్లారని ప్రశ్నించారు. కిషన్‌రెడ్డి, రేవంత్‌రెడ్డి ఇద్దరూ కూడపలుక్కున్నారా? అని అడిగారు. పేదలకు కష్టం వస్తే అండగా ఉండేవాడే దేవుడని అన్నారు. రేవంత్ రెడ్డి నీవు మొగోడివైతే నీవు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ బ్రోకర్లు విడగొట్టే ప్రయత్నం చేస్తారని, మన హక్కులను లాక్కునే హక్కు ఎవరికీ లేదన్నారు. మీకోసం బీఆర్‌ఎస్ తరఫున కోర్టులో కొట్లాడుతామని భరోసానిచ్చారు.

# మూసీ రివర్‌ఫ్రంట్ కార్పొరేషన్ ను తెచ్చిందే బీఆర్‌ఎస్

**హైదరాబాద్, (నినాదం):** మూసీ ప్రక్షాళన విషయమై బీఆర్‌ఎస్ నేతలు చేస్తున్న విమర్శలకు మంత్రి శ్రీధర్ బాబు గట్టి కౌంటర్ ఇచ్చారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బీఆర్‌ఎస్ నేతల తీరును తప్పుబట్టారు. 'మూసీ ప్రక్షాళనపై విపక్షాలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాయి. మూసీ రివర్ ఫ్రంట్ కార్పొరేషన్ ను తెచ్చిందే బీఆర్‌ఎస్ సర్కారు. మూసీలో అక్రమ కట్టడాలను గుర్తించాలని గతంలో కేసీఆర్ ఆదేశించలేదా?. మూసీని కాలుష్య రహితంగా చేయాలని కేసీఆర్ చెప్పలేదా? గతంలో బీఆర్‌ఎస్ నేతలు చేసిన పనులను మరిచిపోయినట్లున్నారు. పేదలు, మధ్య తరగతి ప్రజల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం. 2021లో మూసీపై బీఆర్‌ఎస్ ప్రభుత్వం సమావేశాలు నిర్వహించింది. మూసీకి 50 మీటర్ల దూరంలో బఫర్ జోన్ ను నిర్ణయించారు. మాస్టర్ ప్లాన్ పూర్తి చేయాలని హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. బీఆర్‌ఎస్ హయాంలోనే మూసీ సరిహద్దులను ఫిక్స్ చేశారు. ఇప్పుడు మూసీ ప్రక్షాళన ఎందుకంటూ బీఆర్‌ఎస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. విశ్వనగరం అనే పేరులోనే కాక కార్యాచరణ చేపట్టాలని మా ప్రభుత్వం ఆలోచిస్తుంది' అంటూ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

### ప్రభుత్వ కార్యక్రమ అమలులో

# ఫ్యామిలీ డిజిటల్ కార్డు కీలకం

నుంచి 2 లేదా ఒక గ్రామ పంచాయతీ, ఒక డివిజన్ తీసుకుని పైలెట్ విధానం ద్వారా ఫ్యామిలీ డిజిటల్ కార్డు అమలు చేయాలన్నారు. అక్టోబర్ 3న ఫ్యామిలీ డిజిటల్ కార్డు ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని,ఇదే నెల 8 వరకు బృందాలు సర్వే నిర్వహించి వివరాలు సేకరించాలని, అక్టోబర్ 9న సేకరించిన వివరాలను సరి చేసుకోవాలని , 10 వ తేదీ సాయంత్రం నాటికి 238 పైలెట్ మోడ్ లో వచ్చిన వివరాల నివేదిక అందించాలని తెలిపారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డ్ అమలులో వచ్చే లోపాలను సవరిస్తూ ప్రభుత్వమే రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్డు పర్యవేక్షణకు ఉమ్మడి జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించామని, డిజిటల్ కార్డులో వివరాల నమోదుకు సంబంధించి ఐటీ పరమైన అంశాల పర్యవేక్షణకు ప్రతి జిల్లాకు నిపుణులను కేటాయిస్తామని వివరించారు. సర్వే వివరాలు ఎప్పటికప్పుడు కంప్యూటర్ లో నమోదు చేయాలన్నారు. కార్డు జారీలో ఎదురయ్యే ఇబ్బందులను పైలెట్ ప్రాజెక్టుల ద్వారా తెలుసుకొని వాటిని సవరించాలన్నారు. ఎల్.ఆర్.ఎస్ 2020 సంబంధించి ఆశించిన మేర ఫలితం రాలేదని, ప్రభుత్వం పాలసీ పరమైన నిర్ణయం తీసుకుని 3 నెలలు గడిచిందని, ఇప్పటికీ దరఖాస్తులను డిస్పోస్ చేయకపోవడానికి గల కారణాలను తెలియజేయాలని ఆదేశించారు. ఎల్.ఆర్.ఎస్ 2020 దరఖాస్తులకు సంబంధించి అర్హులవి మాత్రమే ఆమోదించాలని, దీనికి సంబంధించి క్షేత్రస్థాయిలో అవసరమైన వనరులను ప్రభుత్వం అందిస్తుందని, అధికారులు వేగవంతం చేయాలని కలెక్టర్ అన్నారు. జిహెచ్ఎంసి మినహా రాష్ట్ర వ్యాప్తంగా లబ్ధిదారులకు కేటాయించని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు దసరా కంటే ముందు లబ్ధిదారులను ఫైనల్ చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. జిల్లా ఇంఛార్జి మంత్రి చైర్మన్, కలెక్టర్ కన్వీనర్‌గా కమిటీ ఏర్పాటు చేసుకొని లబ్ధిదారుల ఎంపిక జరగాలని అన్నారు. ధాన్యం కొనుగోలు సంబంధించి సన్న వడ్ల కొనుగోలు సందర్భంగా ప్రభుత్వ మార్గదర్శకాలను పకడ్బందీగా పాటించాలని, ప్రస్తుతం కొనుగోలు చేస్తున్న సన్న వడ్లను బియ్యం గా మార్చి జనవరి మాసం నుంచి సన్న బియ్యం రేషన్ దుకాణాల ద్వారా సరఫరా చేస్తున్నామని, కనుక నాణ్యత అంశంలో ఎక్కడ రాజీ పడవద్దని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ సిఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, కుటుంబంలోని మహిళ పేరు మీద ఫ్యామిలీ డిజిటల్ కార్డు జారీ చేయడం జరుగుతుందన్నారు. ఒక వ్యక్తి ఒకే కుటుంబంలో ఉండే విధంగా ఫ్యామిలీ కార్డుల రూపకల్పన ఉండాలని, రెండు కార్డులలో ఒకరి పేరు రావద్దని సూచించారు. అక్టోబర్ 3 నుంచి అక్టోబర్ 7 వరకు ఫ్యామిలీ డిజిటల్ కార్డు జారీ పూర్తి కావాలని, దీనికి అనుగుణంగా గ్రామాలు, పట్టణ వార్డు లోని కుటుంబాల సంఖ్య ఆధారంగా అవసరమైన బృందాలను ఏర్పాటు చేసుకోవాలనే సీఎస్ కలెక్టర్ కు సూచించారు. పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన గ్రామాలు డివిజన్ నుంచి ప్రతి కుటుంబాన్ని మిస్ కాకుండా వివరాలు సేకరించి వివరాల నమోదు చేయాలని అన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు ప్రతి కుటుంబానికి రావాలని, ఆదాయ పరిమితి తో సంబంధం లేదని అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ విస్తరణ, నూతన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ రూపకల్పనకు ప్రతిపాదనలు సమగ్ర సమాచారంతో అందించాలని సీఎస్ జిల్లా కలెక్టర్ లను ఆదేశించారు. అర్బన్ డెవలప్మెంట్ అథారిటీల్లో ఏజెన్సీ ఎరియాలను కలుపవద్దని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ పెండింగ్ దరఖాస్తులను ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకొని అర్హులైన లేఔట్ క్రమబద్ధీకరణ పూర్తి చేయాలని అన్నారు. లేఔట్ క్రమబద్ధీకరణ సమయంలో చెరువుల బఫర్ జోన్, ఎఫ్.టి.ఎల్ పరిధిలో ఉంటే క్రమబద్ధీకరణ చేయవద్దని, దీనికి సంబంధించి నీటి పారుదల శాఖ అధికారుల మద్దతు తీసుకోవాలని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎన్.డి.ఆర్.ఎఫ్ మార్గదర్శకాల ప్రకారం మరమ్మత్తుకు గురైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు, కమ్యూనిటీ భవనాలు మొదలగు భవనాల వివరాలు పకడ్బందీగా అందజేయాలని, ఆ వివరాల ప్రకారం బడ్జెట్ విడుదల చేయడం జరుగుతుందని అన్నారు.

వరద ప్రభావిత ప్రాంతాల్లో వెంటనే చర్యలు తీసుకునేందుకు విడుదల చేసిన నిధులను పరిహారం అందించేందుకు , అత్యవసర మరమ్మత్తు పనులు చేపట్టేందుకు, ప్రజా సంచార ప్రదేశాల్లో చెత్త తొలగింపుకు, త్రాగునీటి పైప్లైన్ పనుల పునరుద్ధరణ పనులకు వినియోగించాలని అన్నారు. ప్రస్తుత ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ నుంచి సన్న వడ్లకు ప్రభుత్వం క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ప్రకటించిందని అన్నారు. సన్న వడ్ల కొనుగోలుకు క్వింటాల్ కు 500 రూపాయలు అధికంగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సన్న ధాన్యం, దొడ్డు ధాన్యం కొనుగోలు కోసం ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు. అక్టోబర్ 15 నాటికి పూర్తి స్థాయిలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి అవసరమైన మౌలిక వసతుల కల్పించాలని అన్నారు. సన్న వడ్ల గుర్తింపు ప్రభుత్వ మార్గదర్శకాలు తూచ తప్పకుండా పాటించాలని అన్నారు. ఈ వీడియో సమీక్షలో జిల్లా కలెక్టర్లు, ఆయా శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సాగర్ కాలువలో ఈతకు దిగి ముగ్గురు గల్లంతు

### ఒకరి మృతదేహం లభ్యం..

**ఖమ్మం:** గంజాయి కేసులో బెయిల్ కోసం వెళ్లిన ముగ్గురు యువకులు సాగర్ కాలువలో గల్లంతయిన ఘటన ఖమ్మం జిల్లాలో చోటు చేసుకుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం బాపణకుంటకు చెందిన నలుగురు వ్యక్తులు ఖమ్మం సబ్ జైలులో ఉన్న చల్లా రాము బెయిల్ పని వీరీద నగరానికి వచ్చారు. అక్కడ పని పూర్తయిన వెంటనే తిరుగు ప్రయాణంలో జైలు పక్కనే ఉన్న సాగర్ కాలువలో ఈత కొట్టేందుకు వెళ్లారు. అయితే ఒకరికి ఈత రాకపోవడంతో అతను ఆటోలో ఒడ్డుపైనే ఉన్నాడు. చల్లా రమేశ్, ప్రసాద్, బండారి భరత్ అనే వ్యక్తులు నీటిలోకి దిగారు. అయితే చల్లా రమేశ్ కాస్త లోత్కెనా ప్రాంతానికి వెళ్లడంతో మునిగిపోబోయాడు. దీంతో మిగిలిన ఇద్దరూ అతణ్ని రక్షించేందుకు ప్రయత్నించారు. వరద ఉధృతి ఎక్కువగా ఉండడంతో ముగ్గురూ కొట్టుకుపోయారు. అయితే ఆటోలో ఉన్న వ్యక్తి ప్రమాదం గురించి వెంటనే పోలీసులు, కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చాడు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. వెంటనే గాలింపు చర్యలు చేపట్టారు. వరద ప్రవాహం ఎక్కువగా ఉండడంతో గాలింపు చర్యలకు తీవ్ర ఆటంకం కలుగుతోంది. గాలింపు చర్యల్లో భాగంగా బండారి భరత్ అనే వ్యక్తి మృతదేహం లభ్యమైంది. మిగతా ఇద్దరి కోసం పోలీసులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. తమ గ్రామానికి చెందిన ముగ్గురూ ఒకేసారి గల్లంతు కావడంపై వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బెయిల్ కోసం వెళ్లి ఇలా ప్రాణాలు పోయే స్థితి వస్తుందని అనుకోలేదంటూ కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. అప్పటివరకూ తమ కళ్లెదుటే ఉన్న కుటుంబ సభ్యులు ఇక లేరన్న వార్త విని బాధిత కుటుంబాలు శోకసంద్రంలో మునిగి పోయారు. సమాచారం తెలుసుకున్న కుటుంబసభ్యులు తమ వారి కోసం ఖమ్మం నగరానికి చేరుకున్నారు.

# మూసీ ఇళ్ల కూల్చివేత మొదలు

మొదటిపేజీ తరువాయి

వీధులు ఇరుకుగా ఉండటంతో కూలీల సహాయంతో కూల్చివేతలు కొనసాగిస్తున్నారు. నిర్వాసితులను రెండు పడక గదుల ఇళ్లకు తరలిస్తున్నారు. నిర్వాసితుల సామగ్రి తరలింపునకు వాహనాలను ఏర్పాటు చేశారు. మరోవైపు అంబర్‌పేట్ నియోజకవర్గం గోల్నాక డివిజన్ తులసి రామ్ నగర్‌లో మూసీ పరివాహక ప్రాంత వాసులను భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించనున్నారు. ఈ కూల్చివేతలపై స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ స్పందించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మండిపడ్డారు. మా ఇళ్లు కూల్చడానికి మీరు ఎవరు..? ఇళ్లు కూల్చి ఇక్కడ పార్కులు కడతారా..? అని ప్రశ్నించారు. కాగా.. మూసీ సుందరీకరణ ప్రాజెక్టును తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌ను వరదల నుంచి రక్షించేందుకు, ఆక్రమణకు గురైన మూసీ నది పరివాహక ప్రాంతాలను పునరుద్ధరించి, కాలుష్య కోరల నుంచి మూసీని కాపాడేందుకు ప్రభుత్వం మూసీ సుందరీకరణ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది.అధికారులు ముందుగా మూసీ నది ఎఫ్‌టీఎల్ పరిధిని సర్వే చేశారు. అందులో దాదాపు 16 వేల నివాసాలు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నట్లు తేలింది. అందులో పేద, మధ్యతరగతి వారు నివసిస్తున్నారు. దీంతో ప్రభుత్వం.. మూసీ సుందరీకరణ ప్రాజెక్టులో భాగంగా ఎఫ్‌టీఎల్ పరిధిలో నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తున్న పేదలకు ఉచితంగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించింది. అందుకోసం ఇప్పటికే జీఓ కూడా జారీ చేసింది. అయితే డబుల్ బెడ్రూమ్‌లు ఎవరికి ఇవ్వాలనే దానిపై తాజాగా రెవెన్యూ అధికారులు సర్వే చేసి.. గుర్తించి ఇళ్లపై గుర్తులు వేశారు. కాగా... ఇటీవల మూసీ నది పరివాహక ప్రాంతాల్లో అధికారులు పర్యటించి ఎఫ్‌టీఎల్ పరిధిలోకి వచ్చే ఇళ్లను గుర్తించి వాటిపై పెద్ద అక్షరాలతో పెయింట్ వేసిన విషయం తెలిసిందే. అయితే తమ ఇళ్లను కూల్చి వేస్తారంటూ ఆందోళన చెందిన స్థానిక ప్రజలను అధికారులపై తిరగబడ్డారు. దీంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మూసీ రివర్ బెడ్‌లో ఉన్న ఇళ్లు, వాటి యాజమానుల వివరాలు నమోదు చేసేందుకు వచ్చిన అధికారులను పలు ప్రాంతాల్లో నివాసితులు అడ్డుకున్నారు. చివరకు భారీ పోలీసులు భద్రత నడుమ రెవెన్యూ అధికారులు ఇళ్లపై మార్క్ వేశారు. ప్రస్తుతం మరికొన్ని ప్రాంతాల్లో కూడా మార్క్ సర్వే ను అధికారులు కొనసాగిస్తున్నారు. పోలీసు భద్రత మధ్యే ఈ సర్వే సాగుతోంది.

# నేటినుంచి స్కూళ్లకు సెలవులు

టీచర్ల అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకొని దసరా సెలవుల తేదీలను ఒక రోజుకు ముందుకు మార్చారు. తొలుత అక్టోబర్ 4 నుంచి 13 వరకు సెలవులను ప్రకటించారు. ఉపాధ్యాయ సంఘాల నుంచి అభ్యర్థనలు రాగా.. ఈ సెలవులను అక్టోబర్ 3 నుంచి 13 వరకు మార్చారు. 14న పాఠశాలలు తిరిగి తెరుచుకోనున్నాయి. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయ్ రామరాజు ఉత్తర్వులు జారీ చేశారు. అక్టోబర్ నెలలో అటు తెలంగాణ.. ఇటు ఆంధ్రప్రదేశ్ లోని స్కూళ్లు, పాఠశాలలకు సెలవులే సెలవులు ఉండనున్నాయి. ఈ సంవత్సరంలో అత్యధికంగా ఈ నెలలోనే ఎక్కువ పండుగులు వచ్చాయి. దసరా, దీపావళి పండుగలు ఒకే నెలలో రావడంతో విద్యార్థులకు భారీగా సెలవులు లభించాయి. ఈ రెండు పండుగుల దృష్ట్యా అక్టోబర్ నెలలో ఏకంగా స్కూల్స్ 16 రోజుల పాటు మూతపడనున్నాయి. అక్టోబర్ 3 నుంచి 14 వరకు ఏపీలో దసరా సెలవులు ప్రకటించగా.. అక్టోబర్ 2 నుంచి 14 వరకు ఏకంగా 13 రోజుల పాటు తెలంగాణ సర్కార్ దసరా సెలవులు ప్రకటించింది. తెలంగాణలో బతుకమ్మ సంబరాలు కూడా దసరా పండుగ ముందు ప్రారంభం కానున్నాయి. ఈ సంబరాలు మొత్తం 9 రోజులు ఉంటాయి. ఎంగిలి బతుకమ్మ పండుగ అక్టోబర్ 2న ఉండనుంది. ఆరోజు ఎలాగో గాంధీ జయంతి కాబట్టి.. పాఠశాలలకు అఫీషియల్ హాలిడే. అక్టోబర్ 31న దీపావళి పండుగ సందర్భంగా.. స్కూల్స్, కాలేజీలకు సెలవు ఉంటుంది. అక్టోబర్ 20, 27 తేదీల్లో ఆదివారాలు కూడా కలిపి ఏకంగా ఈ నెల దాదాపుగా 16 రోజులు విద్యార్థులకు సెలవులు ఉంటాయి. అంటే.. అక్టోబర్‌లో స్కూల్స్ పని చేసేది కేవలం 14 రోజులు మాత్రమే.

### తప్పుడు వాగ్దానాలతో

# తప్పుదోవ పట్టిస్తున్న కాంగ్రెస్

చండీగఢ్ :



హస్తం పార్టీ అన్ని తప్పుడు వాగ్దానాలే చేస్తుంటుందని కాంగ్రెస్ పార్టీ పై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. హరియాణా అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పాల్వాల్‌లో నిర్వహించిన ప్రచారంలో పాల్గొన్న ప్రధాని ప్రతిపక్షంపై నిప్పులు చెరిగారు. దేశం కోసం ఎన్డీఏ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలన్నింటినీ కాంగ్రెస్ వ్యతిరేకించింది. అయోధ్య నిర్మాణంలోనూ అడ్డు చెప్పింది. జమ్మూకశ్మీర్‌లో పూర్తి స్థాయిలో రాజ్యాంగాన్ని అమలు చేయడాన్ని వ్యతిరేకించింది. పార్లమెంట్, విధాన సభల్లో మహిళలకు రిజర్వేషన్లను నిరాకరించింది. కాంగ్రెస్.. దేశంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో విఫలమైంది. కానీ, తమ కుటుంబాన్ని మరింత బలోపేతం చేయడానికి శ్రమించిందని కాంగ్రెస్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రజల్లోని దేశభక్తిని నాశనం చేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. ప్రజల్లో యూనిటీ ఎంత బలంగా ఉంటే.. కాంగ్రెస్ గెలుపు కూడా అంతే అసాధ్యం అని భావిస్తోంది. హరియాణాలోనూ తన వ్యూహాన్ని అమలు చేయాలని చూస్తోంది. వారి కుట్రను మనమంతా భగ్నం చేయాలని మోదీ పేర్కొన్నారు. కేంద్రం రద్దు చేసిన ఆర్టికల్ 370ని తిరిగి తీసుకువస్తామని కాంగ్రెస్ చెబుతోంది. కానీ, పాక్ ఆక్రమిత ప్రాంతాన్ని (పీవోకే) వెనక్కి తీసుకొస్తామని ఎన్నడైనా చెప్పిందా..?పాకిస్థాన్‌కు మద్దతుగా ఉండే ఆ పార్టీ.. హరియాణా ప్రజల అభివృద్ధి కోసం ఆలోచించగలదా..? అని ప్రశ్నించారు. కాగా.. హరియాణాలో అక్టోబరు 5న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. 8న ఫలితాలు వెలువడనున్నాయి. ఎన్నికల్లో విజయం సాధించేందుకు ఆయా పార్టీలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. ఎన్నికలకు కొద్ది సమయమే ఉండడంతో ప్రచారాన్ని ముమ్మరం చేశాయి.

# మిమ్మల్ని వదిలే ప్రసక్తే లేదు

**కర్నూలు, నినాదం:**

గత వైసీపీ ప్రభుత్వంపై ఏపీ సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం కర్నూలు జిల్లా పుచ్చకాయలమడలో ఏర్పాటు చేసిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా గత వైసీపీ ప్రభుత్వ తీరును ఎండగట్టారు. వైఎస్ జగన్ పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్లను రూ. 4 వేలకు పెంచాం. అధికారులు ప్రతి నెలా ఒకటో తేదీన మీ ఇంటికి వచ్చి పెన్షన్ అందించేలా చర్యలు తీసుకుంటున్నాం. ఇదే విధంగా భవిష్యత్ లో కూడా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం కొనసాగుతుంది. గత వైసీపీ పాలనలో ఉద్యోగులకు కూడా జీతాలు సరిగ్గా ఇవ్వలేదు. కానీ, కూటమి పాలనలో అలాంటి సమస్యే లేదు. వారికి ప్రతి నెలా జీతాలు, పెన్షన్లను చెల్లిస్తున్నాం. రాయలసీమను అభివృద్ధి చేసి తీరుతాం. ఈ ప్రాంతాన్ని గ్రీన్ ఎనర్జీ హబ్ గా తీర్చిదిద్దుతాం. వర్క్ ఫ్రమ్ హోమ్ కు శ్రీకారం చుట్టాలనుకుంటున్నాం. గ్రామాల్లో వర్క్ స్టేషన్లను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తాం. సోలార్, విండ్ పవర్ ఉత్పత్తి చేయడంతో రాయలసీమ ప్రాంతంలో 7.5 లక్షల మందికి ఉద్యోగాలు లభిస్తాయి. అదేవిధంగా సొంతూరులోనే ఉండి ఉద్యోగం చేసే అవకాశం మీకు కలుగుతుంది' అంటూ చంద్రబాబు పేర్కొన్నారు. 'మళ్లీ రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొస్తున్నాం. ఇచ్చిన మాట ప్రకారం ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ ను రద్దు చేశాం. వైసీపీ చేసిన పాపాలు ప్రజలకు శాపంగా మారాయి. వైసీపీ దౌర్జన్యాలకు పెట్టుబడిదారులు పారిపోయారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపులో లేకుండా చేశారు. వైసీపీ చేసిన తప్పిదాలు ఇంకా వెంటాడుతున్నాయి. పాసు పుస్తకాల మీద కూడా వాళ్ల బొమ్మలు వేసుకున్నారు. మళ్లీ మన ప్రభుత్వం వచ్చాక పట్టా పాసు పుస్తకాల మీద రాజముద్ర తీసుకొచ్చాం. అన్న క్యాంటీన్లను మూసివేశారు. గత పాలకులు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు. చేయరాని నేరాలు చేశారు.. రాష్ట్రాన్ని దోచుకున్నారు. రాష్ట్ర ఖజానాను పూర్తిగా దోచుకెళ్లారు' అంటూ చంద్రబాబు వ్యాఖ్యానించారు.'గత ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు చుక్కలు చూపించింది. గతంలో సీఎం మీటింగ్ ఉందంటే చాలు ప్రజలకు నరకం కనిపించేది. ఆయన కోసం అధికారులు పరదాలు కట్టేవారు.. చెట్లను నరికేసేవారు. మొత్తం పరిస్థితి దారుణంగా ఉండేది. గత వైసీపీ ప్రభుత్వం చేసిన విధ్వంసం అంతా ఇంతా కాదు. వారి ఐదేళ్ల పాలనలో ఒక్క ఎకరానికి సాగు నీరందించలేదు. ప్రభుత్వానికి ఇప్పటివరకు వచ్చిన ఫిర్యాదుల్లో సగం భూ సమస్యలకు సంబంధించినవే ఉన్నాయి. రీ సర్వే పేరుతో ప్రజల భూముల సరిహద్దులను పూర్తిగా చెరిపివేశారు. వైసీపీ నేతలు ఇష్టానుసారంగా పేదల భూములను ఆక్రమించుకున్నారు. అందుకే ల్యాండ్ టైట్లింగ్ యాక్టును రద్దు చేశాం' అని ఏపీ సీఎం అన్నారు.

# అమెరికాలో చదువుకున్నావ్ నీకు కామన్ సెన్స్ ఉందా?

**హైదరాబాద్, నినాదం:**

అమెరికాలో చదువుకున్నావు.. అసలు నీకు కామన్ సెన్స్ ఉందా అంటూ మాజీ మంత్రి కేటీఆర్ పై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శివాలెత్తారు. అంతటితో ఆగక.. మూసీ మీద చర్చకు నీ అయ్యను రమ్మను కేటీఆర్ అంటూ సవాల్ విసిరారు మంత్రి. దీనితో మూసీ ప్రక్షాళన వేదికగా.. కాంగ్రెస్ వర్సెస్ బీఆర్‌ఎస్ మధ్య రాజకీయ విమర్శలు జోరందుకున్నాయి. మూసీ పరివాహక ప్రాంతంలో గల ఆక్రమణదారులు మాత్రం నిరసనలు తెలుపుతున్న నేపథ్యంలో.. ప్రభుత్వం వారికి డబుల్ బెడ్ రూమ్ గృహాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చింది. అయితే మూసీ ప్రక్షాళన పేరుతో ప్రభుత్వం చేస్తున్న చర్యల పట్ల బీఆర్‌ఎస్ ముందు నుండి విమర్శలు గుప్పిస్తోంది. అయితే కాంగ్రెస్ కూడా అదే స్థాయిలో ఎదురుదాడికి దిగింది. తాజాగా ఈ వ్యవహారానికి సంబంధించి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కొంచెం ఘాటుగానే బీఆర్‌ఎస్ పై విమర్శలు చేశారు. అంతేగాక డైరెక్ట్ గా మాజీ సీఎం కేసీఆర్ లక్ష్యంగా సైతం విమర్శలు ఎక్కుపెట్టారు. మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ.. గతంలో తాను మూసీ ప్రక్షాళన కోసం 11 రోజులు దీక్ష చేసినట్లు, మానవత్వం ఉన్న ప్రతి మనిషి మూసీ ప్రక్షాళనకు మద్దతు ఇస్తారన్నారు. ఇక్కడి ఆక్రమణలు తొలగించేందుకు ప్రజలను ఒప్పిస్తామని, అలాగే ప్రభుత్వం తగిన రీతిలో సాయం చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. ప్రతి బాధితుడికి న్యాయం చేస్తామన్నారు. ఇక బీఆర్‌ఎస్ పార్టీకి మానవత్వం లేదని, అందులో కేసీఆర్, కేటీఆర్ లకు అస్సలు లేదన్నారు. అమెరికాలో చదవుకున్నావ్.. కేటీఆర్ అసలు నీకు కామన్ సెన్స్ ఉందా అంటూ ఘాటుగా ప్రశ్నించారు. త్వం ప్రజా సంక్షేమ పాలన సాగిస్తుంటే.. మరో వైపు ఓర్వలేని బీఆర్‌ఎస్ ప్రజలను పలు విధాలుగా రెచ్చగొడుతుందన్నారు. అయితే ప్రజలు వారి మాటలు నమ్మే పరిస్థితిలో లేదని, ఇప్పటికైనా బుద్ధి మార్చుకోవాలని సూచించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు తాము పాటుపడుతుంటే.. అభివృద్ధిని అడ్డుకొనేందుకు బీఆర్‌ఎస్ శతవిధాలా ప్రయత్నిస్తుందన్నారు.



సంపాదకీయం

# మహాత్మ మమ్ముల్ని క్షమించు !

ఏటా గాంధీ జయంతి సందర్భంగా నివాళి అర్పించి మొక్కులు తీర్చుకుంటున్న నేతలు దేశ,రాష్ట్ర అభివృద్ధిలో మాత్రం గాంధీమార్గం అనుసరించడం లేదు. గాంధీ పేరు చెప్పి చేయాల్సిన దగుల్బాజీ పనులన్నీ చేస్తున్నారు. రౌడీలు రాజ్యమేలుతున్నారు. గాంధీ పాటించిన విలువల్లో ఇసుమంతయినా గ్రహించడం లేదు. అందుకే దేశం ఇన్నేళ్లయినా ముందుకు కదలడం లేదు. అధిక ధరలు, అక్రమాలు, అన్యాయాలు, అత్యాచారాలు పెరగిగి పోతున్నాయి. ఈ దశలో మన గడ్డమీద పుట్టిన మన మహాత్ముడిని, ఆయన ఆశయాలను విస్మరించడం సరికాదు. పాలకులు తమ దృష్టిలో ఒకింత గాంధీమార్గంపై దృష్టి సారిస్తే పల్లెలు, పట్టణాలు, రాష్ట్రం, దేశం బాగుపడగలదు. చిత్తశుద్ధి ఉంటే ఎంతటి కఠిన పరీక్షలయినా ఎదుర్కోవచ్చని గాంధీజీ నిరూపించారు. కొందరు అక్కడక్కడా తమ పాలనలో కొంత చిత్తశుద్ధిని ప్రదర్శించినా..దేశం మొత్తంగా ఈ ఆలోచన రావాలి. స్వాంత్ర్యం వచ్చి 77 ఏళ్లు దాటినా ఇంకా దరిద్ర నారాయణులగానే అనేకులు మిగిలారు. రాజకీయం అంటే అధికారం అనుభవించడం తప్ప దేశాన్ని గురించి ఆలోచన చేయని నేతలు ఇవాళ రాజ్యమేలుతున్నారు. అప్పనంగా సంపాదించడం, అధికారం వెలగబెట్టడం అలవాటుగా చేసుకున్నారు. కనీసం గాంధీ మార్గంలో గ్రామాలను అభివృద్ధి చేయాలన్న సంకల్పం రావాలి. అహింసతో ప్రజలను ముందుకు తీసుకుని వెళ్లాలి. ప్రజలే తమ అధికారానికి కారకులు కనుక వారికి మేలు చేయాలన్న సంకల్పంతో ముందుకు సాగాలి. నేటికీ గ్రామాల స్వయం సమృద్ధి సాధ్యం కాకపోవడానికి పాలకుల విధానాలే కారణం. గ్రామాలను సర్వతోముఖాభివృద్ధికి పాటుపడి ,గ్రామీణ ఆర్థిక వ్యవస్థను గాడినపెట్టడంలో లేదా బలోపేతం చేయడం ఇంకా నినాదాలతోనే సరిపుచ్చుతున్నారు. అభివృద్ధి అన్నది నినాదంగా మిగిలిపోరాదు. గ్రామలను అభివృద్ధి చేస్తూ మౌలిక సదుపాయాల కల్పనలో ఖచ్చింతంగా ఓ విధాన నిర్ణయంగా సాగాలి. అప్పుడే గాంధీ మార్గంలో నడుస్తున్నామని చెప్పుకోవచ్చు. ఆయనకు నిజమైన నివాళి అర్పిస్తున్నామని చెప్పుకుంటున్న వారు ఇందుకు తగిన విధంగా అడుగులు వేస్తున్నామా అన్నది ఆలోచించాలి. కేవలం గాంధీని స్మరించడంతో ఆశయాలు నెరవేరవు. మహాత్ముడి ఆశయాలు నెరవేరాలంటే ఆయన ప్రవచించిన సిద్ధాంతాలను కొంతయినా నెరవేర్చేలా యత్నించాలి. అధికారం ఉన్నా..నిధులు సమకూరుతున్నా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను ఎందుకు మార్చలేకపోతున్నామో అన్నది నేటి పాలకులు ఆలోచించాలి. గాంధీజీ చెప్పిన చాలా విషయాలు నేటి ఉద్యమాలకు, ప్రభుత్వాల కు, దేశాలకు ఎజెండాలవుతున్నాయి. ప్రపంచానికి మహాత్మా గాంధీ శాంతి మార్గాన్ని చూపడమే కాకుండా గొప్ప ఆధ్యాత్మిక సంపదను వారసత్వంగా అందించారు. గాంధీజీ తన బోధనలు, నడవడి ద్వారా ప్రపంచానికి గొప్ప ఆధ్యాత్మిక వారసత్వ సంపదను అందించారు. గాంధీ భారత స్వాతంత్ర్య ఉద్యమాన్ని అహింసా మార్గంలో నడిపించిన తీరుతోనే ఆయనపై నేటికీ పరిశోధనలు కొనసాగుతున్నాయి. అనేక దేశాలు ఆయన చూపిన మార్గంలో పయనించే ప్రయత్నాలు చేస్తున్నాయి. సామాజిక కార్యకర్త అన్నా హజారే కూడా గాంధీ చూపిన అహింసామార్గంలోనే ముందుకు సాగి దేశంలో కదలిక తీసుకుని వచ్చారు. గాంధీ తర్వాత అవినీతి గురించి, రాజకీయాల్లో మార్పు వంటి అంశాలు జాతీయ అజెండా అయ్యాయి. అవినీతికి వ్యతిరేకంగా రాలేగాంవ్ సిద్దీలో ఉండే హజారే యావత్ దేశాన్ని కదలించాడు. ముఖ్యంగా ఈ తరం అంతా జాతీయ జెండాలతో ఆయన వెనుకే నిలబడి రది. లాఠీ దెబ్బలు లేకుండా, హింసాపద్ధతలకు తావీయకుండా ఆయన జాతీయ జెండా చేత పట్టారు. గాంధీ టోపీ పెట్టారు. 'గాంధీనే నా మార్గం' అన్నారు. యావత్ దేశాన్ని తన వెంట నడిపించుకున్నారు. ఈ తరం నెత్తుల మీద గాంధీ టోపీలు పెట్టుకోవడానికి నాటి గాంధీ ఆలోచన, ఆచరణ తప్ప మరోటి కాదు. అంటే ఉద్యమాలు చేసే వారికి తరతమ బేధాలు లేకుండా ఉద్యమంలోకి వచ్చే స్ఫూర్తికి గాంధీనే పునాది అని గుర్తించాలి. నేటి రాజకీయ నాయకులు బాపూను తలచి దండలు వేయడం తప్ప ఆయన ఆశయాలను తుంగలో తొక్కారు. ఈ దేశం ఎంతో ప్రగతి సాధించడానికి అవకాశం ఉన్నా స్వార్థ రాజకీయాల కారణంగా ముందుకు సాగలేకపోయాం. ఆ సంకల్పంతో ఆయనకు నివాళి అర్పిస్తే బాపూ కూడా ఆనందిస్తాడు. తాను నమ్మిన అహింసా సిద్దదాంతం కావచ్చు లేదా... ఉద్యమపంథా కావచ్చు...ఆచరించి బ్రిటిషు వారికి వ్యతిరేకంగా గాంధీ దేశం కోసం పోరాటం చేశారు. బ్రిటిషు వారిచేతనే భేష్ అన్పించుకోవడమే గాకుండా వారిని గడగడలాడిరచారు. గాంధీ ప్రత్యేకత అంటే అదే. ఆయన తను చెప్పిన సిద్ధాంతాన్ని ఆచరించారు గనుకనే అశేషమైన ప్రజల మద్దతు సాధించగలిగారు. దేశ ప్రజల ఆలోచన స్థితిని, వారి చైతన్యాన్ని గుర్తించి వారిని ఉద్యమంలోకి రప్పించాలో గ్రహించిన గాంధీ స్వాతంత్ర్యాన్ని సాధించగలిగారు. అందుకే ఆయన నాటి భారత సమాజాన్ని కదలించేందుకు చాలా చిన్నచిన్న విషయాలనే ఎంచుకున్నారు. అంతే కాదు ప్రజల నిత్య జీవితంపై ప్రభావం చూపించే ఉప్పును ఉద్యమానికి ఆయుధం చేసుకున్న ధీశాలి. నిత్యావసరాలను, అత్యంత ప్రభావం చూపే అంశాలే ఆయన ఉద్యమ ఇతి వృత్తాలు. అందుకే దండి ఉప్పు సత్యాగ్రహం యావత్ దేశాన్ని కదలించింది. అందుకే అంతకు ముందు ఎంతో మంది స్వతంత్ర ఉద్యమాన్ని నడిపినా గాంధీకి ముందు గాంధీ తర్వాత అనే విభజన రేఖ వచ్చింది. అంతలా ఉద్యమాలను, ప్రజలను, పాలకుల ను గాంధీ ప్రభావితం చేశారు. ఒక్క మాటలో చెప్పాలంటే తెల్లవారిని తరిమి కొట్టేందుకు ఎలాంటి ఆయుధాలు అక్కర్లేకుండా ముందుకు సాగిన ఉక్కు సంకల్పం గాంధీ సొంతం. నాడు బ్రిటిషు ప్రభుత్వం పై యుద్ధం చేయడానికి ఆయన అహింసను ఆయుధంగా చేసుకున్నాడు కనుకనే బలవంతులైన వారిని ఎదిరించ గలిగారు. ప్రజలు కూడా ఎక్కడిక్కడా అహింసతో అడ్డుకున్నారు. గోచీ పెట్టుకున్న ఈ పెద్దాయన తో తమకు పేచీ లేదని బ్రిటిషు పాలకులు భావించేలా చేశారు గాంధీ. కానీ ఆయనే తన శాంతియుత పద్దతులతో బ్రిటిషర్లను గడగడలాడిరచాడు. ఆనాటి ఉద్యమాన్ని ప్రత్యక్షంగా చూసిన వారు గాంధీ పట్ల ఆరాధ్య భావం పెంచుకున్నారు. ఆయన ఉద్యమానికి ముగ్ధులయ్యారు. ఇంతటి అసాధారణ ప్రతిభ కలిగిన ఓ వ్యక్తి రక్త మమాంసాలతో ఈ భూమ్మీద జీవించాడంటే నమ్మలేకపోతున్నా మంటూ ప్రఖ్యాత శాస్త్రవేత్త ఐన్‌స్టీన్ గాంధీ గురించి చేసిన వ్యాఖ్యలు మహాత్ముడి గొప్పతనానికి నిదర్శనాలు. తాను చెప్పిన సిద్ధాంతాన్ని ఆచరించి చూపిన మహనీయుడు బాపు. ప్రజలను తమ సమస్యల పట్ల ముందుకు తీసుకుని వెళ్లాలన్న విషయాలను సూటిగా, భక్తి మార్గంలో, నైతిక మార్గంలో బోధించారు. ఆవే ఆయనను మహాత్ముడిగా నిలబెట్టాయి. చెప్పిన సిద్ధాంతాలను ఆచరించడం వల్లనే ప్రపంచ చరిత్రలో ఆయన చిరస్మరణీయమైన వ్యక్తిగా నిలబడ్డాడు. ఆయన మనగడ్డమీద పుట్టడం మన అదృష్టం. ఆయనకు నివాళిగా దేశ పాలకలుఉ సత్ సంకల్పంతో పనిచేస్తారని ఆశిద్దాం.

# నమ్మిన సిద్ధాంతం కోసం కట్టుబడ్డ గాంధీ



**ఆహార్యంతో పాటు..అనుసరణలో ప్రత్యేకత**
**గాంధీ రాకతో మారిన ఉద్యమ స్వరూపం**

న్యూఢిల్లీ :

గాంధీ చూపిన అహింసా మార్గంపై ప్రపంచ దేశాల్లో అనేక పరిశోధనలు సాగుతున్నాయి. ఆయన మార్గంలో పయనించేందుకు అనేకమంది ప్రయత్నిస్తున్నారు. అహింసా యుతంగగా ఆయన చేసిన పోరాటం నేటికీ అనుసరణీయంగా మారింది. గాంధీ వచ్చిన తరవాతనే స్వతంత్ర ఉద్యమం 1920ల తర్వాతనే బలంగా ప్రారంభం అయింది. చాలా ప్రభావవంతంగా గాంధీజీ దూసుకొచ్చారు. ఏయే అంశాలను తీసుకుంటే ప్రజలు కదులుతారు. ప్రజలను ఎట్లా ఉద్యమంలోకి రప్పించాలి. దక్షిణాఫ్రికా నుంచి వెనక్కు వచ్చిన గాంధీ, ఆ వెంటనే భారత జాతీయోద్యమంలో ప్రవేశించారు. తాను అభిమానించే గోఖలే స్థానాన్ని భర్తీ చేయాలనుకున్నారు. కొల్లాయి కట్టిన గాంధీని చూస్తే ఇవాళ నిర్లిప్తంగా అనిపించవచ్చును కానీ, అది ఆయన తన రాజకీయ లక్ష్యసాధనకు ఎంచుకుని ధరించిన ఆహార్యం. ఆయన తనను తాను ప్రజల ముందు నిలబెట్టుకోవడానికి తనకంటూ ప్రత్యేకతను సాధించారు. బలహీనుడిలాగా, బాధితుడిలాగా, ఒక గ్రామీణ భారతీయుడి రూపురేఖలకు దగ్గరగా ఉండాలనుకున్నాడు. ఇలా చెప్పిన సిద్ధాంతాలను ఆచరిస్తూ అందరినీ కలుపుకుని ముందుకు తీసుకుని పోవడం ద్వారా బలమైన బ్రిటిషర్ల నుంచి దేశ దాస్య శృంఖలాలను తెంచగలిగారు. ఆయన ఏదైతే చెప్పారో..దానినే అనుసరించారు. తిలక్, చంపారన్, రౌలట్ చట్టం, సహాయనిరాకరణ, ఖిలాఫత్ ఉద్యమం ఈ వరుస సందర్భాలతో తనను తాను నిలబెట్టుకున్నాడు. అహింసను ఊతకర్రగా చేసుకుని విదేశీ వస్తు బహిష్కరణ, స్వదేశీ వస్తు వినియోగం, అస్పృశ్యతా నివారణ వంటి కార్యక్రమాలను ప్రతిపాదించి, దేశవ్యాప్తంగా జాతీయోద్యమానికి విస్తృతమైన పునాదిని నిర్మించారు. జాతీయోద్యమాన్ని ఏకోన్ముఖంగా తీసుకుని పోవడానికి ఆయన అనుస రించిన అనేక పద్ధతుల్లో తన ఆహార్యం కూడా ఒకటి. అలాంటి వారినే తన వెంట ఉంచుకున్నారు. వారిని మాత్రమే ప్రోత్సహించారు. అందుకే భగత్‌సింగ్, సుభాష్ చంద్రబోస్ లాంటి విప్లవభావాలున్న వారు ఆయనను అనుసరించలేక పోయారు. బ్రిటిషర్ల దాష్టీకాన్ని ఎండగడుతూ వారికి వ్యతిరేకంగా భారత జాతీయోద్యమం 1857లో ఉవ్వెత్తున ఎగిసినా దానికి ఓ ఉద్యమ పంథా లేదనే చెప్పాలి. అక్కడక్కడా వచ్చిన నిరసనలు బ్రిటిషర్లపై ఉద్యమించడానికి ఊతమయ్యాయి. అయితే గాంధీ ప్రవేశం తరవాతనే ఉద్యమం ఓ పద్ధతిలో ముందుకు సాగిందనే చెప్పాలి. ఆనాటి ప్రథమ స్వాతంత్ర్య పోరాటం లేదా తిరుగుబాటు దీర్ఘకాలం పాటు, బహుముఖంగా సాగింది. ఏ ఒక్కరి నాయకత్వంలో ఆది సాగలేదు. అనేకమంది తిరుగుబాటుదారులు తమకుతాముగా ముందు నిలబడి బ్రిటిషర్లను ఎదుర్కొనే ప్రయత్నం చేశారు. అందుకే ఆనాటి పోరాటం లేదా జాతీయో ద్యమం పతాకస్థాయికి చేరలేదు. భగత్‌సింగ్ వంటి యోధుల ఉరిశిక్షల విషయంలో కానీ, దండి సత్యాగ్రహం



సందర్భంగా చౌరాచౌరీలో ప్రజాగ్రహం విషయంలో కానీ గాంధీ తన మూల సిద్ధాంతాన్ని వదులుకోలేదు. ఉద్యమంలో హింస చెలరేగితే అనేక ఇతర సందర్భాలలో జనం ఆవేశాలను చల్లార్చిన తరవాతనే ముందుకు కదిలారు. తాను హిందువునే కానీ భారత సమాజం మత సమాజంగా ఉండకూడ దంటారు. సంపన్నులైన వారు సమాజ సంపదకు ధర్మకర్తలుగా వ్యవహరించి, ఇతరులను ఆదుకోవాలం టారు. మొత్తం మీద ఉద్యమానికి నైతికతను జోడిరచడం ద్వారా, కొత్త రాజకీయ వ్యూహరచన చేశారు గాంధీ.నాటి అతివాద హైందవ శక్తులు, కమ్యూనిస్టులు కూడా ఎవరి కారణాలకు వారు ఉద్యమాన్ని ఉధృతం చేయడానికి విముఖంగా ఉన్న కాలంలో, గాంధీ క్విట్ ఇండియా నినాదానికి సిద్ధపడ్డారు. దేశవిభజన మాత్రం గాంధీ చరిత్రలో ఓ మచ్చగా మిగిలింది. దక్షిణాఫ్రికా నుంచి వెనక్కు వచ్చిన గాంధీ, ఆ వెంటనే భారత జాతీయోద్యమంలో ప్రవేశించారు. తాను అక్కడ అవమానానికి గురైన తరవాత ఈ తెల్లవారి అహంకారాన్ని అణచివేసేందుకు భారత జాతీయ ఉద్యమంలో కీలకభూమిక కావాలన్న సంకల్పంతోనే రంగంలోకి దిగారు. తనకంటూ ప్రత్యేకతను రూపొందించుకుని బలవంతుడైన శతృవును బలహీనమైన వ్యక్తిగా కనిపిస్తూనే ఎదరించే సాహసం చేసాడు. దక్షిణాఫ్రికాలో రైలు బండిలో ఆయనకు ఎదురైన చేదు అనుభవం నుంచి, బ్రిటిష్ పాలనలో మనిషిగా, భారతీయుడిగా తనకు హక్కులు లేవని గుర్తించాడు. అంతే కాదు, భారతీయుడు కావడం వల్లనే తనకు మానవహక్కులు లేవని తెలుసుకున్నాడు. ఈ తెలివిడిని భారతదేశంలోని కులవ్యవస్థకు అన్వయించి చూడాలని ఆయన అనుకోలేదు. దర్బన్ నగరంలో ఫీనిక్స్ ఇంట్లో ఉన్నప్పుడు, అతిథి ఉపయోగించిన మరుగుదొడ్డి శుభ్రం చేయనందుకు భార్య కస్తూర్బాను చలి రాత్రిలో తెల్లవార్లూ ఇంటివెలుపల ఉంచి శిక్షించాడు గాంధీ. ఆమె ఆ శిక్షను ఎంతో నిష్ఠగా అనుభవించడం చూసి, ఆయనకు సహనం, అహింసల గొప్పతనం తెలిశాయని అంటాడు. భారతదేశంలో అప్పటికే ఉన్న విప్లవ ధోరణులను మినహాయించడానికే అహింసను ఒక ప్రధాన ప్రాతిపదికగా ఆయన తీసుకున్నారని అనుకోవాలి. అందుకే భగత్‌సింగ్, సుభాష్ చంద్రబోస్ వంటి వారి చర్యలను అంగీకరించ లేదు. వారితో తనకు పొగదని ఖరాఖండిగా తేల్చి చెప్పారు.

**పుణ్యభూమి భారత్‌కు పరాయి పాలన నుంచి విముక్తి లభించడం మాత్రమే కాకుండా స్వేచ్ఛా భారతం నిండా పరిశుభ్రతతో, సమ్మిళిత సమగ్రాభివృద్ధి చెందిన దేశంగా కూడా మార్చాలని మహాత్మాగాంధీ కలలు కన్నారు. "స్వాతంత్ర్యం కన్న పారిశుద్ధ్యమే మిన్న" అని గాంధీ ఉద్బోధించారు. పరిశుభ్రతే సరైన దైవభక్తి అని గట్టిగా నమ్మారు. పరిశుభ్రతే ఆరోగ్యమని, ఆరోగ్యమే మహాభాగ్యమని మనకు తెలిపారు. స్వాతంత్ర్యం సిద్ధించిందని, మన దేశ పరిశుభ్రత, పచ్చదనం కూడా సత్వరమే సిధించాలని దేశ ప్రజలను కోరారు.**

# స్వచ్ఛత" వైపు యువ భారత అడుగులు !

(02 అక్టోబర్ మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా)

స్వచ్ఛత వైపు మరో అడుగు:

మహాత్ముని కలలను సాకారం చేయడానికి, స్వచ్ఛత వైపు మరో అడుగు వేయడానికి కేంద్ర గ్రామీణ, పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖలు 2014లో 'స్వచ్ఛ భారత్ అభియాన్ లేదా స్వచ్ఛ భారత్ మిషన్ (క్లీన్ ఇండియా మిషన్)' అనబడే ప్రతిష్టాత్మకమైన జాతీయ పథకాన్ని తీసుకువచ్చారు. స్వచ్ఛ భారత్ అభియాన్‌లో భాగంగా 2014-2019 పంచవర్ష కాలంలో 62,009 కోట్ల నిధులతో 4041 పట్టణాల వీధులు, రోడ్ల శుభ్రతతో పాటు పలు మౌళిక వసతులను కల్పించ తలపెట్టారు. 02 అక్టోబర్ 2014న 145వ గాంధీ జయంతి రోజున ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన కార్యక్రమంలో చీపురు పట్టి రోడ్డును ఊడ్చి దేశ స్వచ్ఛతకు శంఖారావం పూరించారు. స్వచ్ఛ భారత్ అభియాన్‌లో పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, కాలుష్యాన్ని కట్టడి చేసే ప్రయత్నాలు చేయడం జరిగింది.

మౌళిక వసతుల కల్పన:

స్వచ్ఛ భారత్ పథకం ద్వారా వ్యక్తిగత, వీధి, సామాజిక టాయిలెట్లు నిర్మించ తలపెట్టారు. బహిరంగ ప్రదేశాల్లో మలమూత్ర విసర్జనతో ప్రజారోగ్యం ప్రభావితం కావడం ద్వారా రోగాలు, చివరకు పిల్లల మరణాలు కూడా కలుగవచ్చు. ల్యాట్రిన్‌ల నిర్మాణమే కాకుండా వాటి పర్యవేక్షణ కూడా తీసుకోవడం జరిగింది. 2014 నుంచి 2019 వరకు 5 ఏండ్లలో భారత్‌ను బహిరంగ మలమూత్ర విసర్జన రహిత (ఓపెన్ డిఫెకేషన్-ఫ్రీ, ఓడియఫ్) దేశంగా మార్చాలని భావించి 2019లో సఫలీకృతం అయ్యారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పట్ల దేశవాసులకు పూర్తి అవగాహన కల్పించడానికి పథక రచన చేశారు. ప్రతి ఒక్కరు ఏడాదికి 100 గంటలు స్వచ్ఛ భారత సిద్ధికి సమయం వెచ్చించాలని కోరారు. గ్రామాల్లో ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణను నియంత్రించుటతో గ్రామీణ భారతం స్వచ్ఛంగా, పరిశుభ్రంగా ఉంటుందని అంచనా వేశారు. 2019 వరకు అన్ని గ్రామీణ కుటుంబాలకు సురక్షిత నీరు, టాయిలెట్స్ వసతులు, అన్ని పాఠశాలలు/అంగన్‌వాడీలకు టాయిలెట్స్ వసతులు కల్పించనా పథక రచన చేశారు. పట్టణ స్వచ్ఛ భారత్ మిషన్ పథకంలో భాగంగా 1.04 లక్ష గృహాలు, 2.5 లక్షల కమ్యూనిటీలకు టాయిలెట్లు, 2.6 లక్షల పబ్లిక్ టాయిలెట్లు, ఘన వ్యర్థాల నిర్వహణలు సిటీల్లో చేపట్టారు. బహిరంగ మలమూత్ర విలర్జనను నివారించడం, సాధారణ లాయిలెట్లను ఫ్లష్ టాయిలెట్లుగా మార్చడం, అమానవీయ స్కావెంజర్ వ్యవస్థను రద్దు చేయడం లాంటి లక్ష్యాలను చేరేందుకు కృషి చేస్తున్నారు.

స్వచ్ఛ భారత్ సాఫల్యతలు:

2014-19 మధ్య అమలు చేయబడిన స్వచ్ఛ భారత్ ఫలితంగా పిల్లల డయేరియా సమస్యలు తగ్గాయి. స్వచ్ఛ భారత్ అమలైన 4,372 పట్టణాల్లో 4,340 నగరాలు (99 శాతం) ఓడియఫ్‌గా ప్రకటించబడ్డాయి. ఈ పథకం ద్వారా 66.72 లక్షల పబ్లిక్/కమ్యూనిటీ టాయిలెట్లు నిర్మించబడ్డాయి. స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వే ద్వారా దేశంలో అత్యుత్తమ క్లీన్ సిటీలను ఎంపిక చేశారు. స్వచ్ఛ భారత్ అమలుతో 10 కోట్ల కుటుంబాలకు టాయిలెట్స్ నిర్మాణం, 6 లక్షల గ్రామాలను ఓడియఫ్‌గా మార్చారు. 02 అక్టోబర్ 2014న 38.7 శాతం గృహాలకు టాయిలెట్స్ ఉండగా, 02 అక్టోబర్ 2019 నాటికి 100 శాతం టాయిలెట్ వసతులు కల్పించారు. స్వచ్ఛ భారత్ అభియాన్ ఫేజ్-1 పథకాన్ని 2014 నుంచి 2019 వరకు నిర్వహించారు. 2020-21 నుంచి 2024-25 వరకు ఫేజ్-2 తీసుకున్నారు.

స్వచ్ఛ భారతమే సురక్ష భారతి, ఆయురారోగ్య ప్రదాయిని అని ప్రస్తుతించాల్సిందే. సువిశాల భారతంలో నెలకొన్న జనాభా విస్ఫోటనం, నిరుద్యోగ పర్వం, నిరక్షరాస్యత నెలవులుగా మారడంతో స్వచ్ఛ భారత సాధన కష్టమే అని తెలుస్తున్నది. పారిశుద్ధ్యం, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత శుద్ధత లాంటివి ప్రజా అవగాహనతోనే పరిపూర్ణం అవుతాయని తెలుసుకుందాం. మన ఆరోగ్యం కోసం మనమే నడుం బిగిద్దాం, పరిశుభ్ర ఆరోగ్య భారత స్వప్నాలను సాకారం చేసుకుందాం.



**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

# ఆడి పాడే అతివల పండగ

**నేటి నుంచి బతుకమ్మ వేడుకలు**
**పూలను పూజించడం ప్రత్యేకత**
**నిధుల కొరత నేపథ్యంలో**
**పంచాయతీల్లో ఏర్పాట్లు జరిగేనా**

పెద్దపల్లి ప్రతినిధి ( నినాదం)

తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాల్లో బతుకమ్మ పండక్కి ప్రత్యేక స్థానం ఉంది. ఈ పండుగ వచ్చిందంటే ఆడ పడుచుల ఆనందం అంతా ఇంతా కాదు. అశ్వయుజ శుద్ధ పాడ్యమికి ముందు వచ్చే అమవాస్యను పెత్రమవాస్యగా పిలుస్తారు. తొలి రోజు ఎంగిలి పూల బతుకమ్మ తో మొదలయ్యే ఉత్సవాలు 9 రోజుల పాటు కొనసాగుతాయి. చివరి రోజు సద్దుల బతుకమ్మ తో వేడుక జరుపుకుంటారు.

నేటి నుంచి బతుకమ్మ సందడి

రాష్ట్రవ్యాప్తంగా నేటి( బుధవారం) నుంచి మొదలు కానున్నాయి. తొమ్మిది రోజులపాటు జరిగే వేడుకలకు ఆడపడుచులు సిద్ధమయ్యారు. తీరొక్క



పూలతో బతుకమ్మలను అందంగా ప్రధాన కూడళ్ళు, ఆలయాల ఆవరణలో ఆడపడుచులంతా ఒకచోట చేరి బతుకమ్మ ఆడనున్నారు. ఊరు,వాడ తొమ్మిది రోజులపాటు సందడిగా మారనుంది.

మారిన ట్రెండ్

బతుకమ్మ వేడుకల్లో ట్రెండ్ మారింది. ఒకప్పుడు తంగేడు, గూనుగు, కట్ల, గోరింట, బీర, రుద్రాక్ష, పూలతో బతుకమ్మను అందంగా పేర్చేవారు. ఇప్పుడు బంతి, చామంతి, గులాబి, టేకు తో పాటు అందుబాటులో ఏ పూలు ఉంటే వాటిని వినియోగిస్తున్నారు.

అలాగే మహిళలు రాగయుక్తంగా పాటలు ఆలపించేవారు.జానపద, పౌరాణిక గాథలు, అనుబంధాలు, ఆడపడుచుల కష్టాలను ప్రతిబింబించే పాటలు ఉండేవి. బతుకమ్మ పాటలు పాడడంలో కొందరు మహిళలకు ప్రత్యేక గుర్తింపు ఉండేది. ఇప్పుడు డీజే పాటలు లేకుండా మహిళలు బతుకమ్మ ఆడడం అనేది అరదుగా ఉంటుంది. గతంలో అధిక సమయం బతుకమ్మ ఆడేందుకే ప్రాధాన్యం ఇచ్చేవారు. ఇప్పుడు అంతా ఓపిక లేదన్నట్లుగా పరిస్థితి నెలకొంది. ఒకప్పుడు తొమ్మిది రోజులు ఎంతో శ్రద్ధగా బతకమను ఆడేవారు. అలుపన్నది లేనట్లుగా మహిళలు ఆటలో లీనమయ్యేవారు. పొద్దంతా పనికెళ్ళినా బతుకమ్మ ఆడేందుకు ఆసక్తి చూపుతూ అర్ధరాత్రి వరకు మహిళలంతా సందడి చేసేవారు. బిజీ లైఫ్ లో ఇప్పుడు అధిక శాతం మంది మహిళలు తొలి , చివరి రోజు మాత్రమే ప్రాధాన్యమిస్తున్నారు.

**నిధుల కొరతతో ఏర్పాట్లు జరిగేనా**

గ్రామాల్లో వీధి దీపాల నిర్వహణ బాధ్యత పంచాయతీలది. ఎప్పుడు ఎలా ఉన్నా బతుకమ్మ, దసరా



పండుగ సమయంలో మాత్రం వీధి దీపాలు ఏర్పాటు చేయడం తప్పదన్నట్లుగా చేస్తున్నారు. అయితే పంచాయతీల్లో నిధుల కొరత వేధిస్తోంది. బతుకమ్మ ఆడే ప్రధాన కూడళ్లు నిమజ్జనం జరిగే చెరువుల వద్ద చదును చేయాల్సి ఉంది. గ్రామాలతోపాటు, నిమజ్జనానికి వెళ్లే చెరువుల దారిలో అవసరమైన వీధిపాలు ఏర్పాటు తప్పనిసరి. గ్రామాల స్థాయిని బట్టి రూ.పది నుంచి రూ.50 వేల దాకా ఖర్చయ్యే అవకాశం ఉందని కార్యదర్శులంటున్నారు. పండుగ సమయంలో సొంత డబ్బులతోనైనా పనులు చేయక తప్పని పరిస్థితి నెలకొందని కొందరు కార్యదర్శులు తెలిపారు.


(ఆధ్యాత్మిక చింతన)

# అరసవిల్లిలో మూలవిరాట్‌ను తాకిన సూర్య కిరణాలు

దృశ్యం చూసి పులకించిన భక్తులు

శ్రీకాకుళం:

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అరసవల్లి దేవాలయంలో శ్రీ సూర్యనారాయణ స్వామి మూలవిరాట్‌ను సూర్యకిరణాలు తాకాయి. లేలేత కిరణాలు పంచద్వారాలను దాటి గాలిగోపురం మధ్య నుంచి ఆదిత్యుని తాకిన దృశ్యాలను చూసి భక్తులు పులకించిపోయారు. ఉదయం 6.05 గంటలకు కొన్ని నిమిషాలపాటు ఆవిష్కృతమైన ఈ అద్భుతాన్ని వీక్షించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారురు. బుధవారం కూడా స్వామివారి మూలవిరాట్‌ను సూర్యకిరణాలు తాకే అవకాశం ఉందని పండితులు తెలిపారు. ఏటా రెండు సార్లు ఇలాంటి అద్భుతం ఆవిష్కృతమవుతుంది. ప్రతిఏటా మార్చి 9, 10 తేదీల్లో.. అలాగే అక్టోబర్ నెల 1, 2 తేదీల్లో భక్తులకు కనువిందు చేస్తుంది. ఆదిత్యుని విగ్రహంపై పడిన లేలేత కిరణాలు దర్శనమివ్వడంతో జన్మధన్యమైందంటూ భక్తులు సూర్యభగవానుడికి ప్రత్యేక పూజలు చేశారు. సూర్యకిరణాలు తాకే సమయానికి సూర్యనారాయణమూర్తిని దర్శించుకుంటే అంతా మంచి జరుగుతుందని భక్తుల నమ్మకం. ఎప్పటినుంచో ఈ అద్భుతాన్ని చూడాలనుకున్నామని.. ఇప్పుడు ఆ భాగ్యం తమకు దక్కడం సంతోషంగా ఉన్నదని పలువురు భక్తులు చెప్తున్నారు.



# విద్యార్థులు లక్ష్యసాధనకు నిరంతరం కృషి చేయాలి

- ఘనంగా క్యాపిటల్ విద్యా సంస్థలు ఫ్రెషర్స్ డే వేడుకల్లో బాలానగర్ డీసీపీ హనుమంతరావు






**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 1 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ హెచ్ఏఎల్ కాలని న్యూ సిటీ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ క్యాపిటల్ విద్యా సంస్థలకు చెందిన నూతనంగా చేరిన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ నిర్వహించిన 'ఫ్రెషర్స్ డే' వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు బాలానగర్ డివిజన్ 'అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ (డిసిపి) జి. హనుమంత రావు, ప్రత్యేక అతిధి గా ఇండియన్ ప్లే బ్యాక్ సింగర్ ఎమ్. ఉష, గెస్ట్ ఆఫ్ హానర్ గా ప్రైమ్ 9 న్యూస్ పొలిటికల్ అడ్వైజర్ డి.వి.వి.సత్యనారాయణ, కళాశాలల ఛైర్మన్ డాక్టర్ దాయక సత్యనారాయన, విద్యా సంస్థల డైరెక్టర్ టి. హేమలత తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరైనారు. మొదటగా చదువుల తల్లి సరస్వతి దేవి వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ వేడుకలలో షాపూర్ నగర్, కొంపల్లి క్యాపిటల్ విద్యాసంస్థల కు చెందిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలానగర్ డిసిపి హనుమంతరావు మాట్లాడుతూ యువత తమ లక్ష్య సాధన కోసం నిరంతరం కృషిచేసి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని సూచించారు. విద్యార్థులందరూ క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్చుకోవడంతోపాటు, నైపుణ్యాభివృద్ధి సాధించుటకు శోధించాలని, మానసిక అభివృద్ధి ప్రశాంతత సాధించుటకు క్రీడలు యోగ ఎంతో అవసరమన్నారు. శారీరక దారుఢ్యం పెంపొందిచుకొని మంచి ఉద్యోగాలు సంపాదించి దేశాభివృద్ధికి పాటుపడాలని యువతకు వివరించారు. అనంతరం గాయని ఊష తన పాటలతో విద్యార్థులందరిలో నూతనోత్ తేజం జోష్ తీసుకువచ్చారు. ఆమె పాటలకు విద్యార్థులందరూ లయబద్ధంగా నృత్యాలు చేశారు. డి.వి.వి సత్యనారాయణ మాట్లాడుతూ దేశాభి వృద్ధిలో విద్యార్థుల ప్రాముఖ్యతను వివరించారు. క్యాపిటల్ విద్యాసంస్థల డైరెక్టర్ హేమలత మాట్లాడుతూ డిగ్రీ, పీజీ కళాశాలలతో పాటు ఇంటర్ విద్యలో తమ విద్యార్థులు మరింత రానించుటకు తగిన ప్రోత్సాహం, విజ్ఞానాభివృద్ధి అందిస్తామని తెలిపారు.చివరిగా విద్యాసంస్థల ఛైర్మన్ డాఎం సత్యనారాయణ మాట్లాడుతూ క్యాపిటల్ విద్యాసంస్థలలో చదివే విద్యార్థులకు మంచి ఉత్తీర్ణతతో పాటు ఉద్యోగ కల్పన తమ ప్రధాన్యతగా వివరించారు. క్యాపిటల్ విద్యాసంస్థలలో చేరి ఉన్నత ప్రతిభను కనబరిచి అత్యుత్తమ ఫలితాలు సాధించడంతోపాటు ఉన్నతమైన ఉద్యోగాలు సాధించుటకు తమ విద్యాసంస్థలు పూర్తిస్థాయిలో విద్యార్థులకు తోడ్పాటును అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థుల ఆటపాటలు అలరించాయి. చివరిగా బతుకమ్మ సంబరాలు నిర్వహించి, దసరా వేడుకలు జరుపుకొనుటకు స్వాగతం పలికారు. కార్యక్రమం ఆద్యంసం ఆహుతులను, తల్లిదండ్రులను ఎంతగానో అలరించాయి.

## ఆకుపై మహాత్ముడి చిత్రం



**కొడంగల్ నినాదం :** అక్టోబర్2 గాంధీ జయంతి సందర్భంగా దౌల్తాబాద్ మండల పరిధిలోని యాంకి గ్రామానికి చెందిన సూక్ష్మ చిత్ర కళాకారుడుడా"సు న్నపు అశోక్ పత్రం పై గాంధీ మహాత్ముడి చిత్రం గీసి జాతిపిత కు నివాళిగా చాటుకున్నడు. ఇది వరకు అనేక రకాల చిత్రాలు గీసి భళా అనిపించుకున్న అశోక్ మరోసారి తన కళను చాటుకున్నడు.

## కేటీఆర్ పై దాడిని ఖండించిన భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్

- ఇందిరమ్మ రాజ్యం అంటూనే గూండాగిరి..!



**శేరిలింగంపల్లి అక్టోబర్ 1 (నినాదం) ప్రతినిధి :** శేరిలింగంపల్లి భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మూసి నిర్వాసితులను కలిసేందుకు వెళు న్న కాన్వాయ్ పై కాంగ్రెస్ శ్రేణులు దాడికి పాల్పడటంపై బీఆర్ఎస్ సీనియర్ నేత రవీందర్ యాదవ్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పేదలకు జరుగుతున్న అన్యాయంపై నిలదీస్తే కాంగ్రెస్ కార్యకర్తలను ఉసి గొల్పుతున్నారన్నారు. పేద ప్రజలకు అన్యాయం జరిగితే ప్రభుత్వం అంతు చూస్తామని హెచ్చరించారు. మూసి నిర్వాసితుల పక్షాన భారాస నిరంతరం పోరాటం చేస్తుందని వెల్లడించారు. తాటాకు చప్పుళ్లకు భారాస భయపడదని అన్నారు. పేద ప్రజలకు అన్యాయం జరగకుండా ప్రభుత్వం మెడలు వంచుతామన్నారు. హైడ్రా పేరుతో కాంగ్రెస్ సర్కార్ డ్రామాలు ఆడుతుందని మండిపడ్డారు. పేదలకు సాయం చేసేందుకు ప్రభుత్వాలు ఉంటాయని, కానీ రేవంత్ రెడ్డి పేదల పొట్టగొడుతున్నారన్నారు. కూడే కాదు గూడు కూడా లేకుండా చేసే కుట్రలు రేవంత్ రెడ్డి చేస్తున్నారని ఆరోపించారు. మూసీ సుందరీకరణ పేరుతో కోట్ల రూపాయలను ఢిల్లీకి కప్పం కట్టేందుకు ప్లాన్ చేస్తున్నారని స్పష్టం చేశారు. తెలంగాణ సొమ్మును ఢిల్లీకి ధారాదత్తం చేసేందుకు పేదలను రోడ్డు పాలు చేసేలా నియంత పోకడను అవలంభిస్తున్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇళ్లను కూల్చే కుట్రలను మానుకోకపోతే అంతు చూస్తామని హెచ్చరించారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో హైదరాబాద్ ప్రజలు ఓటు వేయలేదన్న అక్కసుతో వారిపై బుల్డోజర్లను దించుతున్నారని ఆరోపించారు. హైదరాబాద్ ప్రజలు అంటే రేవంత్ రెడ్డికి కోపం ఎందుకని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ శ్రేణులను కేటీఆర్ కాన్వాయ్ పై ఉసి గొల్పి దాడులు చేయిస్తున్నారని, అది మంచి పద్ధతి కాదన్నారు. కేటీఆర్ ఎప్పుడూ పేదల పక్షమేనని స్పష్టం చేశారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో పేద ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూశారన్నారు. భారాస పేద ప్రజలకు అండగా నిలుస్తుందని రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



**కొడంగల్ నినాదం :** కొడంగల్ పట్టణ సమీపంలోని ఎన్కేపల్లి గ్రామానికి చెందిన సంగెం అంజిలయ్య(34)అనే వ్యక్తి కరెంట్ షాక్ తో మృతిచెందారు. మంగళవారం ఉదయం పొలం పనులకు వెళ్ళిన అంజిలయ్య, అంతకు ముందే తనపొలంలో తెగిపోయి పడి ఉన్న కరెంటు తీగను గుర్తించకపో వడంతో తన కాలికి కరెంట్ షాక్ కొట్టి అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుని భార్య సంగెం లక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు బొంరాస్ పేట్ ఎస్సై రవూఫ్ తెలిపారు.

# దసరా ఉత్సవాలకు అత్యవసర కౌన్సిల్ సమావేశం

- ఎజెండాను ఏకగ్రీవంగా ఆమోదించిన కౌన్సిల్ సభ్యులు



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 1 నినాదం న్యూస్:** రాబోయే దసరా పండుగను పురస్కరించుకొని మంగళవారం నాడు వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశం ప్రారంభంలో వికారాబాద్ పట్టణ అభివృద్ధికి విశేష సేవలు అందించి, వికారాబాద్ పట్టణ ప్రజలందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచి ఇటీవల స్వర్గస్తులైన చీకటి మర్ల విశ్వనాథం ఆత్మకు శాంతి చేకూరాలని కౌన్సిల్ సభ్యులు 2 నిమిషాల పాటు మౌనం పాటించారు, అనంతరం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డులలో దసరా ఉత్సవాల ఏర్పాట్లలో చేపట్టే పనులకు సంబంధించిన ఎజెండాను చైర్ పర్సన్ కౌన్సిల్ సమావేశంలో ప్రవేశ పెట్టడం జరిగింది. ఇందులో భాగంగా ఆలంపల్లిలో రావణ దహనం, గంగారం, కొత్తగడి, అనంతగిరిపల్లి, మద్గుల్ చిట్టెంపల్లి, గుడుపల్లి, దన్నారం, వెంకటాపూర్ తాండ, ఎన్నేపల్లి, రాజీవ్ గృహకల్ప, శివరాం నగర్ మొదలైన కాలనీలలో దసరా ఉత్సవాల ఏర్పాట్లకు కావాల్సిన విధుల ఎజెండాను మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు అందరూ ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగిందని చైర్ పర్సన్ వెల్లడించారు. కౌన్సిల్ సమావేశం ప్రశాంతంగా జరగడానికి సహకరించి, ఎజెండాను ఏకగ్రీవంగా ఆమోదించిన కౌన్సిల్ సభ్యులకు చైర్ పర్సన్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో కమిషనర్ జాకీర్ అహ్మద్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం వికారాబాద్ మున్సిపల్ లో డిఈ గా విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన డిఈ ప్రశాంత్ ను శాలువా, పూలమాలతో సన్మానించిన చైర్ పర్సన్ అభినందన వీడ్కోలు తెలిపారు. అలాగే కొత్తగా వచ్చిన డిఈ రాకేష్ రెడ్డికి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జాకీర్ అహ్మద్, వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, కౌన్సిలర్లు సురేష్, రామస్వామి, కిరణ్ పటేల్, జైదుపల్లి మురళి, కొండేటి కృష్ణ, వేణుగోపాల్ రెడ్డి, రాములు, మహిళా కౌన్సిలర్లు శ్రీదేవి, మొముల స్వాతి, సునీత గౌడ్, ప్రభావతి, దేవి, ఫైమీద బేగం, నస్రీన్, రాజ్యలక్ష్మి, ప్రవళిక, నాయకులు మాలే లక్ష్మణ్ గుప్తా, షరీఫ్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాల పటిష్ఠ పర్యవేక్షణకు

# టాస్క్ ఫోర్స్ కమిటీల ఏర్పాటు

- మద్దతు ధర కల్పించడానికి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు : కలెక్టర్
- రైతులు దళారులు నమ్మి మోసపోవద్దు
- వరి ధాన్యం కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలి
- ఖరీఫ్ జిల్లా వ్యాప్తంగా 387 కొనుగోలు కేంద్రాలు
- క్వింటాలకు గ్రేడ్ ఏ రకానికి రూ.2320లి
- క్వింటాలకు సాధారణ రకానికి రూ.2300
- కొనుగోలు కేంద్రాల సమస్యలను పరిష్కరించడానికి టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు 9281103685



**మెదక్ ప్రతినిధి అక్టోబర్1( నినాదం న్యూస్) :** జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఖరీఫ్ సీజన్ (2024-25) ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో భాగంగా జిల్లాలోని జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ డీపీఎంలు, ఏపీఎంలు, సీసీలు , వివో లు, టీఎస్ సీఎస్ చైర్మన్లు, సి ఈ ఓ లు, రైస్ మిల్లర్స్ మండల అధ్యక్షులు, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్స్, వ్యవసాయ శాఖ ఏడిఏలు, మండల వ్యవసాయ అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వ ఆదేశాల అనుసరిస్తూ జిల్లా వ్యాప్తంగా ఫ్యాక్స్, ఐకెపి, మార్కెటింగ్, శాఖల ద్వారా 387 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు ఐకెపి ద్వారా (101 ) కొనుగోలు కేంద్రాలు, ఫ్యాక్స్ ద్వారా (267) , డిఎం సివిల్ సప్లై (07) (12) కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో సన్న రకం 44,534 హెక్టార్లలో సాగు చేసినట్లు,57,432 హెక్టార్లలో దొడ్డు రకం సాగు చేసినట్లు చెప్పారు. జిల్లాలో 04 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలుకు వచ్చే అవకాశం ఉందని చెప్పారు.అక్టోబర్ మూడో వారం నుంచి కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు వివరించారు.01 లక్ష గన్ని బ్యాగ్స్ అవసరం ఉంటాయని వివరించారు. 109 రైస్ మిల్లులకు గాను 66 మిల్లులను బ్లాక్లిస్టులో పెట్టడం జరిగిందని జిల్లాలో 43 మిల్లులకు మాత్రమే 01 లక్ష 40 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లులకు వస్తుందని అంచనా వేశామన్నారు. ఇతర జిల్లాలకు 02 లక్షల 54 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం తరలించడం జరుగుతుందన్నారు. రవాణా సంబంధించిన విషయంలో సరిపడ వాహనాలను అందుబాటులో పెట్టుకోవాలన్నారు.

రైతులు కాయకష్టం చేసి అహర్నిశలు కష్టపడి వరి పంటను పండిస్తారని, రైతుకు భరోసా కల్పిస్తూ మద్దతు ధర కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా దాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని, అన్నారు.ధాన్యం తూకంలో పారదర్శకంగా ఉండాలని, నిర్దేశించిన విధంగా కొనుగోళ్లు చేయాలని సూచించారు. నిర్దేశించిన బరువుకంటే ఎక్కువ ఎట్టి పరిస్థితుల్లోనూ చేయవద్దని ఆయన స్పష్టం చేశారు. రైతులు తమ ధాన్యాన్ని తాలు, తప్ప లేకుండా, తేమ శాతం 17 ఉండేలా చూసుకుని,నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూకేంద్రాలకు తరలించాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా శాఖల అధికారులు కొనుగోళ్లు నిత్యం పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రభుత్వం గ్రేడ్ ఏ రకం ధాన్యానికి క్వింటాలుకు రూ.2320 సాదారణ రకానికి రూ.2300 నిర్ణయించినందని వెల్లడించారు.కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా టెంట్లు, తాగు నీరు, విద్యుత్ వసతి కల్పించాలని, టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు, తూకం వేసే యంత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, డి ఎం సివిల్ సప్లై హరికృష్ణ, జిల్లా పౌరసరఫరాల అధికారి సురేష్ రెడ్డి, లీగల్ మెట్రాలజీ అధికారి సుధాకర్, డిసిఒ కరుణ, మార్కెటింగ్, రవాణా, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సాయిలత మోడల్ హైస్కూల్లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

- బుడిబుడి నడకల యూకేజీ ఫస్ట్ క్లాస్, సెకండ్ క్లాస్ చిన్నారులతో బతుకమ్మ ఆటల సందడి
- చిన్నారులను అభినందించిన ప్రిన్సిపల్ దయాకర్, కరస్పాండెంట్ అర్చన





**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 1 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం సర్కిల్ సూరారం డివిజన్ సంజయ్ గాంధీ నగర్ లోని సాయిలత మోడల్ హైస్కూల్లో యూకేజీ నుండి రెండవ తరగతి చదివే చిన్నారులచే ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ దయాకర్ కరెస్పాండెంట్ అర్చన ల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపుతూ చిన్నారులకు సాంప్రదాయబద్ధమైన వస్త్రాలు ధరింపజేసి రంగురంగుల పూలతో పదుల సంఖ్యలో తయారుచేసిన బతుకమ్మలను ఒక్కచోట చేర్చి బతుకమ్మ పాటలు లయబద్ధంగా పాడగా చిన్నారులు పాటలకు అనుగుణంగా చప్పట్లు కొడుతూ బతుకమ్మ ఆటలు పాటలు ఆడి సంబరాలు జరుపుకున్నారు. ఈ వేడుకల్లో చిన్నారులతోపాటు హైస్కూల్ చదివే విద్యార్థినిలు పాల్గొని అంబరాన్ని అంటే బతుకమ్మ సంబరాలను సాయిలత మోడల్స్ హైస్కూల్లో నిర్వహించారు. అనంతరం బతుకమ్మలను గంగమ్మ ఒడికి చేర్చి పాఠశాల అధ్యాపక బృందం, సిబ్బంది సమక్షంలో విద్యార్థులు మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ప్రాథమిక స్థాయి చిన్నారులు అధిక సంఖ్యలో బతుకమ్మ సంబరాల్లో పాల్గొనడంతో వారి తల్లిదండ్రులు పొందిన ఆనందానికి అవధులు లేవు. తమ చిన్నారులను పిన్నవయసు నుండి సంప్రదాయ బద్ధమైన ఆటపాటలు,క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్న సాయి లత మోడల్ హై స్కూల్ యాజమాన్యంను, అధ్యాపక బృందాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

# మానవ మనుగడకు నీరే ప్రాణదారం

- మంచినీటి సహాయకుల శిక్షణ సర్టిఫికెట్లను ప్రధానం చేసిన చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య




**చేవెళ్ల అక్టోబర్ 01( నినాదం న్యూస్):** మానవ మునగడకు నీరే ప్రాణాధారమని నీరు మానవునికి ఎంతో అవసరమని శాసనసభ్యులు కాలలే యాదయ్య అన్నారు. మంగళవారం చేవెళ్ల నియోజకవర్గం శంకర్‌పల్లి పట్టణ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మిషన్ భగీరథ మంచినీటి సహాయకుల సిబ్బంది శిక్షణ ముగింపు సందర్భంగా ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కాలే యాదయ్య పల్గిన్నారు. అనంతరం మిషన్ భగీరథ మంచినీటి సిబ్బంది శిక్షణ పొందిన ప్రశంస పత్రం సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మనిషి మనుగడకు నీరు జీవన ఆధారమని నీరు లేనిదే మనిషి జీవితం సాగదని, నిత్యం మానవునికి మీరు ఎంతో అవసరమని అన్నారు. ప్రతి ఒక్కరూ వీటిని జాగ్రత్తగా వాడుకోవాలని సూచించారు. మిషన్ భగీరథ మంచినీటి సహాయకులు సిబ్బంది, ప్రస్తుత టెక్నాలజీని ఉపయోగించుకోవాలన్నారు. పట్టణాలలో గ్రామాలలో నీటిని విడుదల చేసే సిబ్బంది పాత్ర కీలకమని ప్రశంసించారు. అనంతరం శిక్షణ పొందిన వారికీ ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకయ్య గౌడ్, డిఈ హారిక, ఏఈ వెంకటేశ్వరరావు, జేఈ మిషన్ భగీరథ సహాయక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య భద్రతనిచ్చేది సీఎం సహాయనిధి పథకం

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 1 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాల యంలో 125 గాజుల రామారం డివిజన్ కైసర్ నగర్, హెచ్ఏఎల్ కాలనీ లకు చెందిన బుట్టి, సంపూర్ణల ఆరోగ్య పరిస్థితి బాగాలేదని స్థానిక నాయకుల ద్వారా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ సమాచారం తెలుసుకున్నారు. విషయంపై స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి బుట్టి తండ్రి జోషెడ్ (రూ.50,000/-), సంపూర్ణ భర్త పి. వెంకటేశ్వర రెడ్డి (1,10,000/-) లకు మంజూరు చేయించి మంగళవారం లబ్ధిదారులకు చెక్కుల ను అందజేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపదలో ఉండి ఆర్థిక సహాయం కోసం ఎదురుచూసే వారికి సీఎం సహాయనిధి పథకం ఎంతో భరోసానిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అజయ్ ప్రసాద్ గుప్తా, మద్దెల సాయిబాబా స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దిమాస్టర్ మైండ్స్ స్కూల్లో బతుకమ్మ సంబురాలు



**శేరిలింగంపల్లి అక్టోబర్ 1 (నినాదం) ప్రతినిధి :** శేరిలింగంపల్లి డివిజన్ ఎంఎంటీఎస్ రైల్వే స్టేషన్ రామయ్య కాలనీలో దిమాస్టర్ మైండ్ స్కూల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు.. ప్రిన్స్ పాల్ సుమలత మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో 2018లో దిమాస్టర్ మైండ్స్ స్టార్టప్అయింది. అప్పటినుండి.. ఇప్పటివరకు తెలంగాణలో 400వందల బ్రాంచెస్ఉన్నాయి, అన్నిబ్రాంచీలలో బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తున్నాము బతుకమ్మ పండుగను మహిళలు చిన్నపిల్లలు సంతోషంగా నిర్వహించారు. బతుకమ్మ పండుగ ఎంతో విశిష్టమైనదని తెలంగాణ ప్రజలు నవరాత్రుల్లో భాగంగా అమ్మవారిని తొమ్మిది రోజులు వివిధ రూపాలలో అలంకరణ చేసి పూజలు చేస్తారు. ఈకార్యక్రమంలో చైర్మన్ సంగాని రాజు డైరెక్టర్ డాక్టర్ నాగరాజు ఉపాధ్యాయులు స్టూడెంట్స్ వారి తల్లిదండ్రులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనకు సహకరించాలని జోనల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేత



**గచ్చిబౌలి న్యూస్ (నినాదం) ప్రతినిధి :** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు కొరకు ఈ రోజు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి జోనల్ కమిషనర్ శ్రీ ఉపేందర్ రెడ్డి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించారు.అనంతరం జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి తో సమావేశమై గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నేతాజీ నగర్,రాయదుర్గం,నల్లగండ్ల హుడా కాలనీ,నానక్ రామ్ గుడా లలో సీసీ రోడ్లు దెబ్బ తినడం వల్ల చిన్న పాటి వర్షానికి గుంతలలో నీరు నిలిచి స్థానిక ప్రజలు రాకపోకలకు ఇబ్బంది ఎదుర్కొంటున్నారని తక్షణమే నూతన రోడ్లు వేయించాలని అలాగే గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని జనాభా దృశ్య రోడ్డు వెడల్పు కూడా చేయవలసిన అవసరం ఉందని కార్పొరేటర్ గారు జోనల్ కమిషనర్ నీ కోరడం జరిగింది.గచ్చిబౌలి డివిజన్ విస్తారమైన ప్రాంతం కాబట్టి, ఇక్కడ అన్ని రాష్ట్రాల ప్రజలు నివసిస్తారని, స్థానికుల మౌలిక వసతుల కోసం తగిన నిధులు మంజూరు చేయవలసిందిగా కార్పొరేటర్ గారు జోనల్ కమిషనర్ ని కోరడం జరిగింది. దీనికి జోనల్ కమిషనర్ శ్రీ ఉపేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించడం జరిగింది.అనంతరం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దుర్గాప్రసాద్ సమావేశమై గచ్చిబౌలి డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలపై,చేపట్టవలసిన అభివృద్ధి పనులపై,కొనసాగుతున్న అభివృద్ధి పనులపై ప్రత్యేకంగా చర్చించారు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి.పెండింగులో ఉన్న పనులను వెంటనే ప్రారంభించి త్వరిత గతిన పూర్తయ్యేలా చూడాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దుర్గాప్రసాద్ ని కార్పొరేటర్ కోరారు.ఈ కార్యక్రమంలో ఈఈ దుర్గాప్రసాద్,డిఈ విసాలాక్షి,డీఈ ఆనంద్, ఏఈ రషీద్, వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రాంచందర్ యాదవ్,ఉపాధ్యక్షులు రాయుడు,సీనియర్ నాయకులు సుమన్ తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ ఆదర్శ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో

# ముందస్తు బతుకమ్మ వేడుకలు



**కోహెడ, అక్టోబర్ 01 (నినాదం న్యూస్):** కోహెడ మండలంలోని శ్రీ ఆదర్శ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం విద్యార్థినీ విద్యార్థులు తీరొక్క పువ్వులు తీసుకువచ్చి బతుకమ్మలు పేర్చారు. ఉపాధ్యాయ బృందంతో కలిసి బతుకమ్మ సంబరాలలో పాల్గొన్నారు. బతుకమ్మ ఆటపాటలతో విద్యార్థులు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నారు. కోలాటం నృత్యాలు చేస్తూ పలువురిని ఆకట్టుకున్నారు. పాఠశాల యాజమాన్యం తల్లిదండ్రులకు విద్యార్థిని విద్యార్థులకు బతుకమ్మ శు భాకాంక్షలు తెలియజేశారు. సంతోషంగా బతుకమ్మ సంబరాలు చేసుకోవాలని కోరారు. కరస్పాండెంట్ అంజయ్య, ప్రిన్సిపల్ శైలజ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# సద్దుల బతుకమ్మకు విస్తృత ఏర్పాట్లు

## రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ



**వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 01 (నినాదం న్యూస్)**
బతుకమ్మ, దసరా పండుగ ఉత్సవాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా విస్తృత ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖా మంత్రి కొండ సురేఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం కరిమాబాద్ దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధ్యక్షతన జిల్లా యంత్రాంగం, జిడబ్ల్యూఎంసీ సంయుక్త ఆధ్వర్యంలో రంగలీల మైదానం (ఉర్సు గుట్ట) కరీమాబాద్ ప్రాంతంలో సద్దుల బతుకమ్మ, దసరా పర్వదినం సందర్భంగా నిర్వహించిన సమావేశానికి మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిలుగా హాజరైన నగర మేయర్ గుండు సుధారాణి, నగర పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడేలతో కలసి సమీక్షించి సమర్ధ నిర్వహణకు సంబంధిత శాఖల అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తి శ్రద్ధలతో తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా బతుకమ్మ జరుపుకుంటామని, వారి సౌకర్యార్థం అవసరమగు ఏర్పాట్లు చేయాలన్నారు. బతుకమ్మ జరుపుకునే అన్ని ప్రాంతాల వద్ద మైదానం చదును, రహదారిపై గుంతలు పూడ్చాలని, డస్టింగ్, లైటింగ్, మంచినీటి సౌకర్యం తదితర మౌలిక సదుపాయాలతో పాటు చెరువులలో గుర్రెపు డెక్క తొలగించాలని, ఆయా పనులు వేగవంతంగా చేపట్టి బుధవారం నాటికి పూర్తి చేయాలన్నారు. బతుకమ్మ ఆట స్థలాల వద్ద ప్రతి రోజు శుభ్రం చేయాలని మునిసిపల్ అధికారులను సూచించారు. దసరా పర్వదినం సందర్భంగా రంగలిలా మైదానంలో అంగరంగ వైభవంగా జరుపుకొనే వేడుకలకు దసరా కమిటీ కోరిన విధంగా అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. తగినంత లైటింగ్ పారిశుద్ధ్యం మంచినీటి సౌకర్యం, సీటింగ్ ట్రాఫిక్ నియంత్రణ, మహిళ, పురుషుల పోలీసులతో పటిష్ట పోలీసు బందోబస్తు, సిసి కెమెరాల ఏర్పాటు, నిరంతరాయ విద్యుత్ సరఫరా, నగరం నలుమూలల నుండి ప్రజలు వచ్చేలా టిఎస్ఆర్టిసి ద్వారా బస్సుల ఏర్పాటు, పార్కింగ్, వైద్య, ఆరోగ్యశాఖ ద్వారా వైద్య అంబులెన్స్లు, అగ్నిమాపక యంత్రం ఏర్పాటు, ఆయా చెరువుల వద్ద గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలన్నారు. తెలంగాణ సాంప్రదాయం, సాంస్కృతి ప్రతిబింబించే విధంగా సాంస్కృతిక కార్యక్రమలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రధాన అంతర్గత రహాదారులలో గుంతలను పూడ్చాలన్నారు. ఏలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో అంకిత భావంతో ఏర్పాట్లు చేయాలని మంత్రి కోరారు. అనుభవజ్ఞులైన అన్ని విభాగాల అధికారుల సహకారంతో పండుగల ఏర్పాట్లను విజయ వంతం చేయాలని బల్దియా కమిషనర్ ఆయా విభాగాలతో ఇప్పటికే సమావేశాలు ఏర్పాటు చేసి విజయవంతం చేయడానికి తగు సూచనలు చేయడం జరిగిందని లైటింగ్ డస్టింగ్ బల్దియా వ్యాప్తంగా ఉన్న అన్ని చెరువుల్లో గుర్రపు డెక్క తొలగింపు గతంలో మాదిరిగా ఆలయాలకు లైటింగ్ ఏర్పాట్లు ఏర్పాట్లు చేయడంతో పాటు సద్దుల బతుకమ్మ పండుగ వరకు గుర్రపు డెక్క సకాలంలో తొలగింపుతో పాటు ప్రణాళిక ప్రకారం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయుటకు జీడబ్ల్యూఎంసి ముందుకు వెళుతున్నదని,మంత్రి సూచన మేరకు బల్దియా తరపున చేపట్టవలసిన కార్యక్రమాలను సమీక్షించుకొని ఏమైనా అసంపూర్తి గా మిగిలియున్న పనులు ఉంటే కమిషనర్ పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటారని బల్దియా తరఫున అదనపు ఏర్పాట్లు చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని నగర పరిధిలోని చెరువుల వద్ద చేయాల్సిన ఏర్పాట్ల గురించి కమిషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించి వేగవంతంగా పూర్తి చేయుటకు అధికారులకు సూచనలు చేశారని ఈ సందర్భంగా మేయర్ తెలిపారు. నగర పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుటకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు భారీ వాహనాలు ప్రధాన రహదారిపై రాకుండా మళ్లించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు మరుపల్ల రవి, పల్లం పద్మ రవి, డిసిపి సలీమా, అదనపు కలెక్టర్ సంధ్యా రాణి, అదనపు కమిషనర్ రాజేందర్ రెడ్డి, పోలీస్, ఇరిగేషన్ ఎన్పీడీసీఎల్, ఫైర్, మెడికల్ అండ్ హెల్త్, తదితర శాఖల అధికారులు, దసరా ఉత్సవ కమిటీ సభ్యులు సంజయ్, గుండు పూర్ణచందర్, మధుసూదన్, రాంమూర్తి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## యువత నచ్చిన రంగాన్ని ఎంచుకోవాలి

### జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 1 (నినాదం న్యూస్)**
యువత తమకు నచ్చిన ఎంచుకొని కష్టపడి జీవితంలో ఎదగాలని జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత అన్నారు. సోమవారం సూర్యాపేట పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కాలేజీ ఆడిటోరియంలో జిల్లా యువజన మరియు క్రీడా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి యువజనోత్సవాలకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి,జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మాట్లాడుతూ యువతకి ఆదర్శంగా ఉండే స్వామి వివేకానందని, భగత్ సింగ్ లను స్మరించుకుంటూ వారి ఆలోచనలను యువత అనుసరించాలని అన్నారు. దేశంలో నిరక్షరాస్యత,మూఢ నమ్మకాలు నిర్మూలించాల్సిన బాధ్యత యువతపై ఉందని తెలిపారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడా అధికారి జి రాంచందర్ రావు, శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ వెంకటెషులు, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## పోకల శ్రీను మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు

### - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామ నర్సయ్య



**ఆళ్లపల్లి అక్టోబర్ 1 నినాదం న్యూస్**
పోకల శ్రీను అకాల మరణం కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామ నర్సయ్య అన్నారు. మంగళవారం నాడు మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోకల శ్రీనివాస్ గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలుసుకుని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఆయన భౌతిక ఖాయానికి పుష్పాంజలి ఘటించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత అరవై సంవత్సరాలుగా పోకల శ్రీనివాస్ కుటుంబం కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ. కష్టకాలంలో సైతం కాంగ్రెస్ పార్టీని విడవకుండా పార్టీకి వెన్నుదన్నుగా చివరి క్షణం వరకకూ యువతకు ఎప్పటికప్పుడు మార్గ నిర్దేశకుడిగా, ఎనలేని సేవలు అందించారని వారు భౌతికంగా మనకు దూరమైనప్పటికీ,వారి సేవలను కాంగ్రెస్ పార్టీ మరచిపోదని, ఎన్నటికీ వారి కుటుంబానికి తోడుగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు డి అతహర్,తులం ముత్తోలింగం, గుంతోజు సదానంద చారి,వాసం శ్రీకాంత్, పడిగ సమ్మయ్య,కరకపల్లి సుధాకర్, నులకతాటి శ్రీను, బుర్ర వెంకన్న, నరేడ్ల వెంకన్న, వెంకన్న, భాస్కర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పినపాక తహసిల్దార్‌గా అద్దంకి నరేష్ బాధ్యతల స్వీకరణ

**పినపాక (అక్టోబర్ 1) నినాదం న్యూస్**



పినపాక నూతన తాసిల్దార్‌గా అద్దంకి నరేష్ మంగళవారం నూతన బాధ్యతలు చేపట్టారు. నరేష్ భద్రాచలం ఐటిడిఏ ఏపీవోగా విధులు నిర్వహిస్తూ పినపాక తహసిల్దారుగా డిటి సమ్మయ్య నుండి పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన తోట సూర్యనారాయణ సస్పెండ్‌కు గురైనారు. మండలంలో స్థానిక స్థితిగతులపై కార్యాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

## డిజిటల్ క్రాప్ సర్వేపై వ్యవసాయ అధికారుల నిరసన



**పినపాక (అక్టోబర్ 1) నినాదం న్యూస్**
49 రకాల విధులు నిర్వహిస్తూ అష్టకష్టాలు పడుతుండగా.. తాజా గా క్రాప్ సర్వే భారాన్ని మోపడం ఏమిటని ఏవో వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం పినపాక రైతు వేదిక వద్ద డిజిటల్ క్రాప్ సర్వేపై వ్యవసాయ విస్తరణాధి కారులు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు మాట్లాడుతూ తాము పనిభారంతో సతమతం అవుతున్నామని, తమ క్లస్టర్ల పరిధిలో ఉండే భూముల వద్దకు వెళ్లి సర్వే చేసేందుకు సమయం సరిపోదని, చాలా రిస్కుతో కూడుకున్న పని అని వాపోయారు. ఆయా క్లస్టర్ల పరిధిలోని పంటలను సర్వే చేయడం ఒక ఏఈవోతో సాధ్యమయ్యే పని కాదన్నారు. ఈ కార్యక్రమంలో పినపాక మండల ఏఈవోలు పాల్గొన్నారు.

## వయోవృద్ధులను ఆదరించడం మన ధర్మం

**వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 01 (నినాదం న్యూస్)**
వయో వృద్ధులను ఆదరించడం మన ధర్మం అని కోడిమాల శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం నాడు ప్రపంచ వయో వృద్ధుల దినోత్సవ సందర్భంగా కోడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు ప్రస్తుతం వయో వృద్ధులు ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కోడి మాల శ్రీనివాసరావు మాట్లాడుతూ వయోవృద్ధులు మన కుటుంబ వ్యవస్థ, సంస్కృతి సాంప్రదాయాలకు, ఆర్థిక వ్యవస్థలలో వారి పాత్ర ఎంతో గొప్పదన్నారు. కానీ ఇప్పుడు చిన్న చిన్న కుటుంబ వ్యవస్థలో వృద్ధులపై చిన్న చూపు, నిరాదరణ, మానసిక వేధింపులకు గురవుతున్నారన్నారు. సంస్కృతి సాంప్రదాయాలకు వయోవృద్ధులు ప్రతిబింబాలని, వారికి సేవ చేయాలని అన్నారు. ఈ సందర్భంగా వయోవృద్ధులకు వాలంటీర్లు పండ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు ఫయాజ్, శివరాజ్,సాత్విక్, దేవిశ్రీప్రసాద్, మనివిహార్,ఉదయశ్రీ, స్వాతి, రాజనందిని,మిన్ను తదితరులు పాల్గొన్నారు.




## కార్పొరేట్ శక్తులకు కేంద్రం ఊడిగం

### - సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి



**కోదాడ(అనంతగిరి), అక్టోబర్1 (నినాదం న్యూస్):**
కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ పేదలను విస్మరిస్తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి విమర్శించారు. మంగళవారం అనంతగిరి మండలం అమీనాబాద్ గ్రామంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సాదే కోటేశ్వరరావు అధ్యక్షతన సిపిఎం మండల మూడవ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలు పెద్దలకు అనుకూలమైన నిర్ణయాలు చేస్తూ పేదలను విస్మరిస్తున్నారని విమర్శించారు. దేశంలోని మతోన్మాద శక్తులు బిజెపి దాని అనుబంధ సంఘాలు అధికారంలో ఉండటం వల్ల మైనార్టీ మతాలపై రోజురోజుకు తీవ్రమైన దాడులు పెరుగుతున్నాయని అన్నారు. పెట్టుబడిదారులకు అనుకూలమైన ఆర్థిక విధానాలను అమలు చేస్తూ దేశాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని వారు విమర్శించారు. రాష్ట్రంలో అధికారులకు వచ్చిన కాంగ్రెస్ ఏ ఒక్క హామీని కూడా అమలు చేయడంలో అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నాయని అన్నారు. అత్యంత నిరుపేదలైన వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12, 000 రూపాయల ఇస్తామని, అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని, విద్యా, ఉద్యోగ నియమకాలను పూర్తి చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నప్పటికీ ఏ ఒక్క హామీని కూడా సక్రమంగా అమలు చేయలేదని వారు మండిపడ్డారు. ఈ మహాసభ ప్రారంభ సూచికంగా సిపిఎం పతాకాన్ని సిపిఎం సీనియర్ నాయకురాలు వెంపటి ఉప్పమ్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అనంతగిరి మండలంలో మూడు సంవత్సరాల కాలంలో సిపిఎం పార్టీ నిర్వహించిన ప్రజా పోరాటాల నివేదికను సిపిఎం మండల కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ ప్రవేశపెట్టారు. ఈ మహాసభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, మట్టిపల్లి సైదులు, కోటగోపి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, మిట్ట గనుపుల ముత్యాలు, సిపిఎం మండల కార్యదర్శిరాపోలు సూర్యనారాయణ, సిఐటియు జిల్లా నాయకులు కె. వి.నారాయణ, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాసానికిషోర్, సిపిఎం మండల కమిటీ సభ్యులు ఎందుకంటే జూటుకొండ వీరయ్య, గోపతి బిక్షమయ్య, గోపతి గోపయ్య, కొండమడుగుల చిన్న వెంకటేశ్వర్లు, షేక్ కబీర్ సాహెబ్, బట్టలింగయ్య, సురభి లక్ష్మి, మన్యంపల్లి లక్ష్మణరావు, జుట్టుకొండ భవాని, వెంపటి శ్రీను పాల్గొన్నారు.

## స్వచ్ఛ గ్రామ పంచాయతీలే లక్ష్యం

### - రాష్ట్ర పంచాయతీ అడిషనల్ కమిషనర్ కృష్ణన్



**పినపాక (అక్టోబర్ 1) నినాదం న్యూస్**
స్వచ్ఛ గ్రామపంచాయతీలే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యమని, లక్ష్యాలను నిర్దేశించినప్పుడే మంచి లక్ష్యాలు సాధించవచ్చు అని రాష్ట్ర పంచాయతీ అడిషనల్ కమిషనర్ కృష్ణన్ అన్నారు. మంగళవారం జిల్లాలోని ఏకైక జాతీయ ఉత్తమ గ్రామపంచాయతీగా ఎంపికైన భూపాల పట్నంను ఆయన సందర్శించి పరిశీలించారు. డిఎల్పిఓ సుధీర్ కుమార్, ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీఓ వెంకటేశ్వరరావు, సెక్రెటరీ చంద్ర కుమార్‌తో కలిసి గ్రామపంచాయతీలో పచ్చదనం పరిశుభ్రత శానిటేషన్‌ను పరిశీలించారు. ముందుగా భూపాలపట్నం గ్రామ ప్రారంభం నుండి గిరిజనులు డప్పు వాయిద్యాలతో వచ్చిన అధికారులకు స్వాగతం పలికారు. అనంతరం అధికారులు గ్రామపంచాయతీలో చేపట్టిన అభివృద్ధి పనులను పరిగణనలోకి తీసుకొని ఈ అవార్డుకు ఎంపిక చేశారో ఆ ప్రాంతాలను పూర్తిస్థాయిలో పరిశీలించారు. అవార్డుకు ఎంపిక కావడం పట్లమాజీ సర్పంచ్ కృష్ణంరాజు,మాజీ ఉపసర్పంచ్ నిట్ట వెంకటేశ్వర్లు సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం మాజీ సర్పంచ్ కృష్ణంరాజు మాట్లాడుతూ గ్రామస్తులందరి ప్రోత్సాహంతోనే రాష్ట్ర స్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయతీ ఎంపిక కావడం సంతోషంగా ఉందని, గ్రామాభివృద్ధికి గ్రామస్థుల సహకారం ముందుండి నడిపించిందని తెలిపారు. అనంతరం రాష్ట్ర పంచాయతీ అడిషనల్ కమిషనర్ కృష్ణన్ మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన ప్రమాణాల ఆధారంగా ప్రతి దశలోనూ ప్రత్యేక బృందాలచే తనిఖీలు నిర్వహించి, సమగ్ర పరిశీలన జరిపి అవార్డులకు ఎంపికచేస్తామని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలు, వీధి దీపాలు, చెత్త సేకరణ, పారిశుద్ధ్యం, సీసీ రహదారులు, డ్రైనేజీ నిర్మాణాలు, ఇంకుడుగుంతలు, మరుగుదొడ్ల నిర్మాణాలు, పల్లెప్రకృతి వనం, వైకుంఠ ధామాల ఏర్పాటు, రహదారుల వెంట మొక్కల పెంపకం, పాఠశాలల అభివృద్ధి తదితర అంశాలు పరిశీలించినట్లుగా తెలిపారు. కార్యక్రమంలో ఏపీవో వీరభద్ర స్వామి, సెక్రటరీలు రహీం, ఉమామహేశ్వరరావు,నాగిని, జ్యోతి, పద్మ, తరుణ్, సంపత్, సాంబ శివరావు, ఆది నారాయన, వెంకటేష్, ఉపేందర్, రవి, రాము, సంధ్య, అరుణ, జయపాల్ రెడ్డి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతిని పూజించే పూల పండుగ బతుకమ్మ

### కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్ లక్ష్మీ





**చౌటుప్పల్,అక్టోబరు 01(నినాదంన్యూస్):**
మహిళలంతా ఐక్యతతో ప్రకృతిని పూజించే పూల పండుగ బతుకమ్మ అని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సతీమణి, కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్ లక్ష్మీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని మార్కెట్ యార్డ్‌లో త్రినిటీ విద్యాసంస్థలు ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో ఆమె ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఏర్పాటు చేసిన 24 అడుగుల బతుకమ్మ వద్ద విద్యార్థిని విద్యార్థులతో ఆనందంగా ఆహ్లాదంగా బతుకమ్మ పాటలకు అనుగుణంగా కోలాటం ఆడారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచంలో ప్రతి దేవుడిని పూలతో పూజిస్తాము కానీ ఆ పూలనే పూజించే సంప్రదాయం తెలంగాణ ఆడపడుచులకే దక్కిందన్నారు. గౌరీదేవి అనుగ్రహంతో తెలంగాణ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని గ్రామస్తులంతా కలిసి ఐక్యంగా ప్రకృతిని ప్రేమించే అరుదైన పండగ బతుకమ్మ అని అన్నారు. 3000 మంది త్రినిటీ బాలబాలికలతో ఈ కార్యక్ర మాన్ని పంచుకోవడం ఎన్నటికీ మరువలేని అనుభూతిని కలిగించిందని అన్నారు. భారీ బతుకమ్మను ఏర్పాటు చేసి తనను ఆహ్వానిం చిన త్రినిటీ విద్యాసంస్థలను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానన్నారు. త్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కేవిబి కృష్ణారావు, విద్యాసంస్థల డైరెక్టర్ అండ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జని మంజుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్ర మంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డిరాజు, రాజగోపాల్ రెడ్డి కోడలు తరుణ్యా సంకీర్త రెడ్డి, జిల్లా నాయకులు పబ్బు రాజు గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనా రెడ్డి, మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, టౌన్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, ఉబ్బు వెంకటయ్య, బాలు మహేందర్, కౌన్సిలర్స్ కొరగొని లింగస్వామి, బండమీది మల్లేష్, అంతటి విజయలక్ష్మి బాలరాజు, కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి, బొడిగె అరుణ బాలకృష్ణ, సంధగల్ల విజయ సతీష్, ఉబ్బు వరమ్మ, కామిశెట్టి శైలజ భాస్కర్, సంధ్య రెడ్డి, మోగుదాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు

### మర్కోడు పాఠశాలలో ఎంగిలిపూల బతుకమ్మ



**ఆళ్లపల్లి అక్టోబర్ 1 నినాదం న్యూస్**
ముందస్తుగా దసరా పండుగను పురస్కరించుకొని మండల పరిధిలోని మర్కోడు ఎంపీపీఎస్ పాఠశాల ప్రాంగణంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యా యులు బాబులాల్, ఎంపీపీఎస్ ఎఫ్ఎల్ హెచ్ఎం రామకృష్ణ ఆధ్వర్యంలో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు చిన్నేశ్వరావు, హరినాథ్, చందరావు, బన్సీలాల్, సురేష్, వేణుగోపాల్, రమేష్, శారదమణి, సిఆర్పి సునీత తదితరులు పాల్గొన్నారు.

### మైలారం పాఠశాలలో సద్దుల బతకమ్మ వేడుకలు

మండల పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక మైలారం పాఠశాలలో సద్దుల బతుకమ్మ సంబురాలు ఘనంగా జరుపుకున్నారు. బతుకమ్మ సంబరాలలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, జోగ రాంబాబు ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయులు, జి కుమార్ రాజా, విద్యార్థిని విద్యార్థులు, అంగన్వాడి టీచర్ బాయమ్మ, ఆయా సావిత్రి, విద్యార్థులు రంగు రంగుల పూలతో బతకమ్మను పేర్చి ఆట పాటలతో నృత్యాలు వేశారు. అనంతరం తెలంగాణ బతకమ్మ సంస్కృతి సాంప్రదాయాల గురించి విద్యార్థులకు తెలంగాణ బకతుమ్మ వైభవం గురించి అమూల్యమైన సందేశం ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో అంతట జరిగే పండుగలలో అతి పెద్ద పండుగ బతుకమ్మని అన్నారు. గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

### కెఆర్ఆర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు

**కోదాడ,అక్టోబర్ 1 (నినాదం న్యూస్):**
కోదాడ పట్టణంలోని కె.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుల బతుకమ్మ పేరుతో బతుకమ్మ సంబరాలు కళాశాల ప్రిన్సిపాల్ డా.చందా అప్పారావు అధ్యక్షతన మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల, మున్సిపల్ కమిషనర్ రమాదేవి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి సంవత్సరం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించుకుంటు న్నామన్నారు .మన చదువులతో పాటు మనం మన సంస్కృతి, సంప్రదాయాలు ఆచార వ్యవహారాలను తెలుసుకొని ప్రతి ఒక్కరం గౌరవించాలని పేర్కొన్నారు. పువ్వులను పూజించే సంస్కృతి మన తెలంగాణ సంస్కృతి అని కొనియాడారు ఆడబిడ్డలు అందరూ ఎంతో సంతోషంగా ఈ పది రోజులు బతుకమ్మను గౌరవంగా పూజిస్తూ సాగనంపుతారని అన్నారు. మహిళా అధ్యాపకులు, సిబ్బంది, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.




## ఎంఇఓను కలిసిన ఆదివాసీ సంఘం నేతలు



**పినపాక (అక్టోబర్ 1) నినాదం న్యూస్**
ఏజెన్సీ ప్రాంతంలో నెలకొన్న పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించాలని, సమస్యలను పరిష్కరించాలని జాతీయ ఆదివాసీ గిరిజన అభ్యుదయ సంఘం భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి గొగ్గల ఆర్కే దొర, ఆదివాసి ఐక్యవేదిక పినపాక మండల అధ్యక్షులు తోలెం శ్రీను ఎంఈఓ కొమరం నాగయ్యను కోరారు. మంగళవారం పినపాక మండల నూతన విద్యాశాఖ అధికారి కొమరం నాగయ్యను మర్యాద పూర్వకంగా కలిసి మండలంలో పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను వివరించారు. అనంతరం ఎంఈఓను ఆదివాసి జేఏసీ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. కన్వీనర్ సోలం అశోక్, ఆదివాసీ స్టూడెంట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కలివేటి పవన్, ఉపాధ్యాయులు కేశవరావు, రవికుమార్, దుబ్బ ముకేశ్, సాంబ, కొమరం అరుణ్ బాబు, మూర్తి దొర (అడ్వకేట్), సనప భరత్, మడి సాయి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో యువకుడు మృతి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 01 నినాదం న్యూస్**



విద్యుదాఘాతంతో యువకుడు మృతి చెందిన ఘటన భూపాల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో చోటు చేసుకుంది. 12వ వార్డు చల్లూరి పల్లెలో చల్లూరి రంజిత్ (29) మంగళవారం ఉదయం నీటి ట్యాంకులో వున్న మోటర్ నడవట్లేదని మోటార్‌ని చెక్ చేస్తున్న సమయంలో విద్యుత్ ఘాతానికి గురయ్యాడు. కుటుంబ సభ్యులు కుటుంబ సభ్యులు వెంటనే జిల్లా ప్రధాన ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో హన్మకొండలోని ఎంజీఎం తరలిస్తున్న క్రమంలో మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడు లారీ డ్రైవర్‌గా పని చేస్తూ జీవనం కొనసాగిస్తాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, ఒక్క పాప ఉన్నారు.

## త్వరలో చిరుధాన్యాల ప్రాసెసింగ్ యూనిట్ ప్రారంభం

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 01 నినాదం న్యూస్**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం చిలుకూరు శివారులో మహిళా గ్రామ సమాఖ్య సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్‌ను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సందర్శించారు. ఈ సందర్భంగా మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్ వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. యూనిట్‌లోని యంత్రాలను పరిశీలించి, చిరు ధాన్యాలతో చేసిన ఆహారాలను రుచి చూశారు. చాలా బావుందని మహిళా సమాఖ్య సబ్యులను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చెల్పూరులో ఏర్పాటు చేసిన మహిళా మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్‌ను పున: ప్రారంభించాలని తెలిపారు. 65 లక్షల రూపాయల వ్యయంతో యూనిట్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్‌కు మంచి పేరు ప్రఖ్యాతులు రావాలని తెలిపారు. ప్రస్తుత మార్కెట్‌లో మిల్లెట్‌లకు మంచి డిమాండ్ ఉందని అన్నారు. మిల్లెట్ల ద్వారా చేసిన తిను బండారాలను మార్కెట్‌లో విక్రయించొచ్చని తెలిపారు. ప్రభుత్వం తరపున మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్ నిర్వహణకు సహకారం అందిస్తామని తెలిపారు. మిల్లెట్ యూనిట్ ద్వారా తయారు చేయబడిన ఆహార వస్తువులు జిల్లాలోని ప్రభుత్వ వసతి గృహాలకు, మహిళా శక్తి కాంటీన్లుకు సరఫరా చేసే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. మార్కెటింగ్ సౌకర్యం కల్పనకు చర్యలు చేపట్టాలని డిఆర్డీఓకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ నారాయణ రావు, డిఆర్డిఓ అవినాష్, డిపిఎం రవి, ఎస్బిఎం కోఆర్డినేటర్లు వెంకటేష్ ,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## 'ఆరోగ్య మహిళ' మెరుగైన సేవలు అందించాలి

- జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**



మహిళల ఆరోగ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్య మహిళ కార్యక్రమంలో మెరుగైన సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య సూచించారు. మంగళవారం ములుగు జిల్లాలో జరుగుతున్న ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ములుగు వెంకటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రిషిత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళ కార్యక్రమానికి వచ్చిన రోగుల సేవలను అడిగి తెలుసుకున్నారు. ఇందులో భాగంగా అటెండెన్స్, ఓపి స్టాక్ రిజిస్టర్ లను మెడిసిన్ స్టోర్ రూంను ఆయన పరిశీలించినారు. చికిత్స పొందుతున్న రోగుల ఆరోగ్య స్థితిగతులను తెలుసుకొని తగిన మందులు ఇవ్వాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ చందన, ఫార్మసిస్ట్ రాజమణి, స్టాఫ్ నర్స్ మున్నమ్మ పాల్గొన్నారు.

## వర్ధన్నపేట ఎమ్మెల్యే బహిరంగ క్షమాపణ చెప్పాలి : ఎమ్మార్పీఎస్



**వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 01 నినాదం న్యూస్)**

మాదిగలపైన అనుచిత వ్యాఖ్యలు చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్ మాదిగలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ డిమాండ్ చేశారు. మంగళవారం హనుమకొండ నయిమ్ నగర్‌లో ఎంఆర్‌పిఎస్ హనుమకొండ మండల అధ్యక్షులు ఎర్ర రాము మాదిగ అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో ముఖ్యఅతిథిగా గద్దల సుకుమార్ మాదిగ హాజరై మాట్లాడారు. కేవలం మాలల ఓట్లతోనే గెలిచానని చెప్పిన ఎమ్మెల్యే కెఆర్ నాగరాజ్ తక్షణమే రాజీనామా చేసి మళ్లీ ఎన్నికల్లో బరిలో నిలిచి గెలవాలని సవాల్ విసిరారు. రాజ్యాంగబద్ధమైన ఎమ్మెల్యే పదవిలో ఉండి రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన నాగరాజు మాల మహానాడు అధ్యక్షుడిగా మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అవహేళన గా మాట్లాడిన కేఆర్ నాగరాజ్ పైన రేవంత్ రెడ్డి చర్యలు తీసుకొని కాంగ్రెస్ పార్టీ నుండి కేఆర్ నాగరాజును సస్పెండ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. కేఆర్ నాగరాజ్‌ను అదుపులో పెట్టకపోతే కాంగ్రెస్ పార్టీకి మాదిగలు దూరం అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి మంద స్వరాజ్ మాదిగ, సుంచు రాజీనికుమార్ మాదిగ, మండల అధ్యక్షులు ఎర్ర రాము మాదిగ, బొక్క రాజేష్ మాదిగ, శిలువేరు భిక్షపతి మాదిగ, అలువాల ఏళ్శేశ్ మాదిగ, మునిగాల సుధాకర్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## జన విజ్ఞాన వేదికలో భాగస్వాములుగా చేరండి

**డోర్నకల్ అక్టోబర్ 01 (నినాదం న్యూస్)**

మహబూబాబాద్ మండల కేంద్రంలో జన విజ్ఞాన వేదిక సభ్యత్వ నమోదు ఉత్సాహంగా పెన్షనర్స్ భవన్లో చేపట్టడం జరిగిందని జిల్లా అధ్యక్షులు కే సాహితీ శ్రీనివాస్ తెలిపారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం జన విజ్ఞాన వేదిక సీనియర్ నాయకులు మైస నాగయ్య, ప్రతాపని మంగపతి రావు ఆధ్వర్యంలో నిర్వహించినట్లు ప్రజల కోసం సైన్స్, ప్రగతి కోసం సైన్స్, స్వావలంబన కోసం సైన్స్, పర్యావరణం కోసం సైన్స్ ,దేశం కోసం సైన్స్ అను నినాదంతో పని చేస్తున్న జన విజ్ఞాన వేదికలో అధిక సంఖ్యలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంస్కృతిక కన్వీనర్ లింగంపల్లి దయానంద్ తదితరులు పాల్గొన్నారు.












# ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు

### గ్లోబల్ కేరళ మోడల్ స్కూల్లో సంబరాలు

**డోర్నకల్ /మరిపెడ అక్టోబర్ 01 (నినాదం న్యూస్ )**

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా మహబూబాబాద్ జిల్లా మరిపెడ పట్టణ కేంద్రంలోని గ్లోబల్ కేరళ మోడల్ స్కూల్‌లో కుల మతాలకు అతీతంగా పాఠశాల విద్యార్థులు బతుకమ్మ సంబ రాలను ఘనంగా జరుపుకున్నారు. సాంప్రదాయ వస్త్రాలు ధరించి ముందుగా తీరొక్క పూలతో బతుక మ్మలను అందంగా పేర్చి, పూజలు చేశారు. ఆట పాటలతో గౌరమ్మను కొలిచారు. విద్యార్థినులతో ఏమాత్రం తీసిపోకుండా టీచర్లు కూడా బతుకమ్మను కొలుచుకొని డీజే చప్పులతో ఆటపాటలతో విద్యార్థు లతో కలిసి నృత్యాలు చేశారు. గ్లోబల్ కేరళ మోడల్ స్కూల్లో ముందస్తుగా బతకమ్మ వేడుకలు సందడిగా సాగాయి. అమ్మాయిల ఆటపాటలతో విద్యాసంస్థలు కోలాహలంగా మారాయి. స్కూల్ కరస్పాండెంట్, డైరెక్టర్, ప్రిన్సిపాల్ బతుకమ్మ సంబరాల్లో ఆనందం గా పాల్గొన్నారు. గ్లోబల్ కేరళ మోడల్ స్కూల్ కరస్పా ండెంట్ కాలు నాయక్ మాట్లాడుతూ పూలను పూజిం చే సంస్కృతి తెలంగాణ రాష్ట్రానికి దక్కుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ కాలు నాయక్, డైరెక్టర్ అఫ్జల్, ప్రిన్సిపాల్ బెన్ని థామస్, ప్రధానో పాధ్యాయురాలు అనిలా, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ బిజు, టీచర్స్ సురేష్,షణ్ముఖ, మోమిన్, మూర్తి, ఉమా, స్వప్న,రమ్య, ఉపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు విద్యార్థినిలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### భారతి విద్యా మందిర్ స్కూల్లో బతుకమ్మ సంబరాలు



ప్రకృతిని ఆరాధించే గొప్ప సంస్కృతి మనది అని పూలను పూజించడంలో ప్రపంచంలో మరెక్కడ లేదని భారతి విద్యా మందిర్ స్కూల్ కరస్పాండెంట్ శ్రీధర్ రెడ్డి అన్నారు. మహబూబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని అనేపురం స్టేజ్ భారతి విద్యా మందిర్ స్కూల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా సాంప్రదాయ వస్త్రాలను విద్యార్థినీలు ధరించి తీరొక్క పూలను పేర్చి... పూజలు చేసి గౌరమ్మను పూజించారు. విద్యార్థిను లతో పాటుగా టీచర్లు సైతం బతుకమ్మ ను పూజించుకొని కలిసి ఆడి పాడారు. ఆటపాటలతో విద్యాసంస్థ కోలాహలంగా మారింది. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ టీచర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

### బతుకమ్మ పండుగ విశిష్టత దేశవ్యాప్తమైంది

- ఏకశిల విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ తిరుపతిరెడ్డి



**ఐనవోలు, అక్టోబర్ 1(నినాదం న్యూస్)**

ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తర్వాత బతుకమ్మ పండుగ విశిష్టత దేశవ్యాప్తమైందని ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ తిరుపతిరెడ్డి అన్నారు. సోమవారం ఐన వోలు మండలం, ఖమ్మం హైవేలోని ఏకశిల సిబి ఎస్ఇ అండ్ స్టేట్ స్కూల్స్‌లో సుమారు రెండు వేల మందితో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలం గాణ రాష్ట్రం అవతరించాక బతుకమ్మ పండుగ విశిష్ట త దేశ వ్యాప్తమైందని, బతుకమ్మ పండుగ ప్రత్యేకత విధి విధానాలను విద్యార్థులకు వివరించడం జరుగు తోందన్నారు. అనంతరం జరిగిన వేడుకలలో ఏకశిల ఉపాధ్యాయినిలు, విద్యార్థినులు రంగు రంగుల సాంప్రదాయక నూతన దుస్తులతో, ప్రకృతి నుండి తెచ్చిన తీరొక్క రంగు పువ్వులతో పేర్చిన అందమైన బతుకమ్మలు చేతబూని, ఆట పాటలతో బతుకమ్మ వేడుకల్ని అంగ రంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం ముఖ్య అతిథి డా. తిరుపతి రెడ్డి చేతుల మీదుగా సాంప్రదాయబద్దంగా పెద్దగా అలంకరించిన బతుకమ్మలకు పాటలు పాడి ఆడిన ఉత్తమ సమూ హాలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎం. డి. బాబా, వైస్ ప్రిన్సిపాల్ కూనూరు రవి కిరణ్, స్టాఫ్ ఇన్ చార్జీలు, సెలెబ్రేషన్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయు లు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### ఆదర్శలో అలరించిన బతుకమ్మ సంబరాలు



**కాటారం అక్టోబర్ 01 నినాదం న్యూస్**

కాటారం మండల కేంద్రంలోని ఆదర్శ హైస్కూల్‌లో నిర్వహించిన ముందస్తు బతుకమ్మ సంబరాలు అలరించాయి. విద్యార్థినిలు రంగురంగుల పూలతో బతుకమ్మలు పేర్చి సంప్రదాయ దుస్తులలో తరలివచ్చి సంబరాల్లో పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను చాటి చెప్పే విధంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకలు ఆకట్టుకున్నాయి. అనంతరం ఉత్తమ బతుకమ్మలకు, సాంస్కృతిక కార్యక్రమాల విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆదర్శ హైస్కూల్ కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, కృషిత మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ పల్లె ప్రజల జీవన సౌందర్యంతో ముడిపడి ఉందన్నారు. ముందస్తు తెలుగింటి ఆడబిడ్డలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. బతుకమ్మ గొప్పతనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు ప్రిన్సిపాల్ జనగామ కృషిత, విద్యా ర్థులతల్లిదండ్రులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### ఎస్‌వి కళాశాలలో బతుకమ్మ వేడుకలు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 1 (నినాదం న్యూస్)**

సూర్యాపేట పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. విద్యార్థులు తీరొక్క పూలతో ప్రతి గ్రూపు నుండి బతుకమ్మను పేర్చి కోలాటాలతో ఆటపాటలతో సంబురాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డా.వి. వెంకటేషులు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ పండుగ జరుపుకుంటామని అన్నారు. ప్రకృతిలో దొరికే ప్రతి పువ్వును దేవతగా కొలిచే అపురూపమైన పండుగ బతుకమ్మ అని పేర్కొ న్నారు. అనంతరం బతుకమ్మలను చెరువులో నిమజ్జనం చేశారు. కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు కర్నాటి కిషన్, అధ్యాపకులు శాస్త్రి ,వడ్డానం శ్రీనివాస్, చక్రవర్తి, లింగయ్య, మధుసూదన్, మధు, సతీష్, నరేష్, కవిత ,రజిత, నళిని, మాధవి, విద్యార్థుల విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి జూడో పోటీలకు కివి పబ్లిక్ పాఠశాల విద్యార్థి ఎన్నిక



**వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 01 (నినాదం న్యూస్ )**

వరంగల్‌లోని కెమిస్ట్ భవన్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి జూడో పోటీల్లో కరీమాబాద్ ప్రాంతంలో గల కివి పబ్లిక్ స్కూల్ విద్యార్థి నాన చంద్రహాస్ బంగారు పథకం సాధించి జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. ఈనెల రెండవ తేదీ నుండి గుజరాత్ రాష్ట్రంలో నందియాల్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటారని పాఠశాల ప్రిన్సిపల్ దాసి సతీష్ మూర్తి తెలిపారు. జాతీయ స్థాయిలో కూడా రాణించి పాఠశాల పేరు నిలబెట్టాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ దాసి సతీష్ మూర్తి, వైస్ ప్రెసిడెంట్ అన్నదేవర ప్రవీణ్ కుమార్, పాఠశాల డైరెక్టర్ దాసి రజిని, కోచ్ ఠాకూర్ రోహన్ సింగ్, అధ్యాపకు బృందం, తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధులు సమాజానికి అమూల్యమైన సంపద

- జిల్లా అదనపు కలెక్టర్ సంపత్ రావు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**



వయోవృద్ధులు సమాజానికి అమూల్యమైన సంపద అని, వారి ద్వారా అనేక విషయాలు తెలుసుకోవచ్చని జిల్లా అదనపు కలెక్టర్ సంపత్ రావు అన్నారు. మహిళ, శిశు, దివ్యాంగులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సంక్షేమ అధికారి శిరీష అధ్యక్షతన జిల్లా కలెక్టరేట్ ఆవరణలోని ఆడిటోరియంలో అంత ర్జాతీ య వయోవృద్ధుల దినోత్సవాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వయో వృద్ధుల హక్కులను గౌరవించడం మన భాధ్యత అని అన్నారు. వయోవృద్ధుల పట్ల సమాజంలో ఉన్న నిర్లక్ష్యపూరితమైన భావ జాలాన్ని నిర్మూలించేం దుకు ప్రభుత్వం వయోవృద్ధులు సంరక్షణ చట్టాన్ని 2007లో తీసుకువచ్చిందని, కాలాను గుణంగా వచ్చే మార్పుల ఆధారంగా 2011, 2022 లలో ఈ చట్టాన్ని మరింత కఠినంగా సవరించడం జరిగిందని అన్నారు. ప్రతీ బిడ్డ తమ తల్లి, తండ్రుల ఆస్తులకు మాత్రమే వారసులు కాదని, వారి ఆలనా పాలనా చూడటంలో కూడా వార సత్వపు హక్కును కలిగి ఉంటారని తెలి పారు. తల్లితండ్రుల నుండి ఆస్తి ని లాక్కొని వారిని పట్టించుకోని వారిపట్ల కఠినంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ ఇటీవలే ఆదేశించినట్లుగా తెలిపారు. వయో వృద్ధుల సంక్షేమ సంఘం ద్వారా అందించిన సలహాలు, సూచనలు అన్నీ తప్పకుండా పాటిస్తామని, కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళి వారు కోరిన సౌకర్యాలు కూడా తప్పకుం డా కల్పించడం జరుగుతుందని అన్నారు. జిల్లా వైద్య అధికారి అల్లెం అప్పయ్య, జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఓంకార్, సీడీపీఓలు జి. మల్లీశ్వరి, ఈపీ ప్రేమలత, ముత్తమ్మ, సీని యర్ అసిస్టెంట్లు మీర్జా బేగ్, పీ.శంకర్, కే.శంకర్, వయోవృద్ధుల సంఘం నాయకులు జగన్నాథం, కస్తూర్బా గాంధీ వృద్ధాశ్రమం నిర్వాహకురాలు సామ్రా జ్యం, విశ్రాంత ఉపాధ్యాయిని లక్ష్మీ కాంతమ్మ ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతో మానసిక ఆరోగ్యం

- న్యాయ అవగాహన ర్యాలీలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి నారాయణ బాబు

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 01 నినాదం న్యూస్**



పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే మానసిక ఆరోగ్యం బాగుంటుందని, మానసిక ఆరోగ్యం బాగుంటే నేరం చేయాలనే ఆలోచన రాదని జిల్లా ప్రధాన న్యాయమూర్తి న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పి. నారాయణ బాబు అన్నారు. స్వచ్ఛత హై సేవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని మంగళవారం జిల్లా కోర్టు ప్రాంగణం వద్ద ప్రారంభం అయిన న్యాయ అవగాహన ర్యాలీ అంబెడ్కర్ సెంటర్ నుండి తిరిగి జిల్లా ప్రధాన న్యాయస్థానం వరకు సాగింది. న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, విద్యార్థులను ఉద్దేశించి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రసంగించారు. జడ్జి మాట్లాడుతూ హైకోర్ట్ వారి ఆదేశాల మేరకు కోర్టు ప్రాంగణాల్లో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. పారిశుద్ధ కార్మికులను గౌరవించాలని జడ్జి సూచించారు. పారిశుద్ధ కార్మికులను జిల్లా ప్రధాన న్యాయమూర్తి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే. జయరాం రెడ్డి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. రామచంద్రా రావు, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శ్రీ కూనూరి సురేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి శ్రీ బల్ల మహేందర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏదులాపురం శ్రీనివాస్, కోర్టు సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యా ప్రవర్తకుడు వెంకటయ్య : ఎంఈఓ

**మంగపేట, అక్టోబర్ 01 (నినాదం న్యూస్) :**



విద్యార్థులను క్రమశిక్షణలో పెడుతూ విద్యా పరమైన సలహాలు సూచనలు ఇస్తూ జిల్లా స్థాయిలో వారు మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి చేసిన ప్రిన్సిపాల్ గూళ్ల వెంకటయ్య విద్యారంగ ప్రవర్తకుడని మంగపేట ఇంచార్జి ఎంఈఓ పొదెం మేనక అన్నారు. మంగళవారం ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రంలోని ఎక్కటి సరోజని శేషారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ నాయిని వీరేందర్ అధ్యక్షతన గూళ్ల వెంకటయ్య బదిలీ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక బృందం, గ్రామ ప్రముఖులు, ప్రజాసేవ చారిటబుల్ సంస్థ సభ్యులు ప్రిన్సిపాల్ వెంకటయ్యను పూల మాలలు, శాలువా, మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మేనక మాట్లాడుతూ గడిచిన ఏడు సంవత్సరాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆంగ్ల మాధ్యమం డిజిటల్ విద్యను, ప్రవేశ పెట్టడమేగాక కళాశాలకు ప్రహరీ గోడ నిర్మించడంలో, కళాశాల వరకు సీసీ రోడ్డు వేయడంలో వెంకటయ్య అపారమైన కృషి చేశారని తెలిపారు. గత మూడు సంవత్సరాలుగా కళాశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకులను సాధించడంలో అధ్యాపకులను విద్యార్థులను ప్రోత్సహించిన తీరు అభినందనీయమన్నారు. పేరు ఆశించకుండా వెంకటయ్య చేసిన శ్రమను బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ గుర్తించి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రిన్సిపాల్‌గా గుర్తించి బంగారు పతకంతో సత్కరించిందని తెలిపారు. తన శ్రమ, పట్టుదలతో ఉత్తమ ఫలితాలు సాధించి మండల వ్యాప్తంగా ఉన్న ప్రజల అభిమానాన్ని చూరగొన్న వెంకటయ్య ధన్యజీవని ఆమె కొనియాడారు. అనంతరం బదిలీపై వెళ్లిన ప్రిన్సిపాల్ వెంకటయ్య మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు సహజమని ఎక్కడ పని చేసినా వృత్తి ధర్మాన్ని నెరవేర్చడమే ధ్యేయంగా పని చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు కె రజిత, వై రేణుకాదేవి, ఎం సంతోష్ కుమార్, ఎం లక్ష్మణ, పి. అనిల్ కుమార్, జే రవీంద్ర నాయక్, బి.శ్రీనివాస్. ఎం చిరంజీవి,వందన, వైష్ణవి,అమ్మిన శ్రీనివాసరాజు, జి సతీష్,టి నరేష్ బోధనేతర సిబ్బంది జె. శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

- జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్



**మహాముత్తారం, అక్టోబర్ 1 (నినాదం):**

ఆస్పత్రికి వచ్చే ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ అన్నారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమంలో భాగంగా వైద్య సిబ్బందికి పలు అంశాలపై అవగాహనా కల్పించారు. స్టేట్, నేషనల్ ఆరోగ్య కార్యక్రమాలపై రివ్యూ తీసుకోవడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పని చేస్తున్న సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి అవసరమైన వైద్య సేవలు అందించాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రభలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సందీప్, డీపీఓ చిరంజీవి, డీడీఎం మధుబాబు, సీహెచ్ఓ విద్యాసాగర్, సూపర్ వైజర్ హేమలత , రమాదేవి ,సిబ్బంది పాల్గొన్నారు.

## మహాలక్ష్మి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు

**మంథని అక్టోబర్ 1( నినాదం న్యూస్):**
దసరా పండుగను పురస్కరించుకొని స్థానిక శ్రీమహాలక్ష్మి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను అక్టోబర్ 3 తేదీ నుంచి 10వ తేదీ వరకు నిర్వహించినట్లు ఎండోమెంట్ ఈవో రాజ్ కుమార్ మంగళవారం తెలిపారు. తొమ్మిది రోజులపాటు అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, అలంకరణలు కొనసాగుతాయన్నారు. ఈనెల 9న చక్రి భజన,10వ తేదీ గోపాల కల్వలు, రాత్రి దుర్గా జననం కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. 9 రోజులపాటు నిరంతరాయంగా భజన కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని వారు కోరారు.

## డీఎస్సీ ఫలితాలో జిల్లా మొదటి ర్యాంకు సాధించిన ఎగ్లాస్ పూర్ వాసి

**మంథని అక్టోబర్ 1( నినాదం న్యూస్):**



రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన డీఎస్సీ ఫలితాల్లో టీచర్ ఉద్యోగానికి పెద్దపల్లి జిల్లా ఫిజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్ విభాగంలో జిల్లా మొదటి ర్యాంకును మంథని మండలం ఎక్లాస్ పూర్ గ్రామానికి చెందిన శీలం లింగారెడ్డి-అశ్వతమ్మ దంపతుల కుమారుడు శీలం దేవేందర్ రెడ్డి సాధించాడు. అతడు 2006 సంవత్సరంలో బీఈడీ పూర్తి చేసి, ప్రస్తుతం హైదరాబాదులోని కాంపిటేటివ్ పరీక్షల ఫ్యాకల్టీగా జీవనోపాధి పొందుతున్నాడు. ఈ నేపథ్యంలో జిల్లాలోని జనరల్ విభాగంలో ఒకె పోస్టుకు 5వేల మంది పరీక్షకు హాజరు కాగా, దేవేందర్ రెడ్డి టీచర్ ఉద్యోగానికి అర్హత సాధించడంతో తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

## అత్యాచారయత్నం కేసులో.. నిందితునికి రెండున్నరేళ్ల జైలు

**పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ 01 ( నినాదం న్యూస్) :**
అత్యాచార యత్నం కేసులో నిందితునికి రెండున్నరేళ్ల జైలు శిక్ష, రూ.వేయి జరిమానా విధిస్తూ జిల్లా అదనపు సెషన్ కోర్టు న్యాయమూర్తి టి. శ్రీనివాస్ తీర్పు వెల్లడించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. 2020 ఫిబ్రవరి 2న గోదావరిఖనితిరుమల్ నగర్ కు చెందిన వివాహిత తనపై వరంగల్ కొత్తవాడకు చెందిన బొద్దుల కిరణ్ అనే వ్యక్తి అత్యాచార యత్నం చేశాడని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. అతని నుండి తప్పించుకునే ప్రయత్నంలో బ్రొటనవేలు కొరికాడని, ఎడమ చెవికి గాయమైనట్లు పేర్కొంది. అప్పటి ఇన్స్పెక్టర్ ఎ. మహేందర్ కేసు నమోదు చేయగా, ఇన్స్పెక్టర్ పర్స రమేష్ దర్యాప్తు చేసి దర్యాప్తు నివేదిక కోర్టుకు సమర్పించారు. సాక్షులను విచారించి నేరం రుజువు కావడంతో అడిషనల్ జిల్లా సెషన్ కోర్టు న్యాయమూర్తి శ్రీనివాస్ తీర్పు వెల్లడించారు. నిందితునికి శిక్ష పడడంలో కృషిచేసిన గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, కోర్టు డ్యూటీ ఆఫీసర్ శంకర్ ను రామగుండం పోలీస్ కమిషనర్ శ శ్రీనివాస్, పెద్దపల్లి డిసిపి చేతన, గోదావరిఖని ఎ.సి.పి రమేష్ అభినందించారు.

## తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ

**-ప్రిన్సిపాల్ గోల్డీ బల్బీర్ కౌర్**



**సుల్తానాబాద్, అక్టోబర్ 1 (నినాదం న్యూస్):**
తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని గర్రెపల్లి ఆదర్శ పాఠశా ల ప్రిన్సిపాల్ గోల్డీ బల్బీర్ కౌర్అన్నారు.మంగ ళవారం సుల్తానాబాద్ మండలంగర్రెపల్లి తెలం గాణ ఆదర్శ పాఠశాల లో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సి పాల్ గోల్డీ బల్బీర్ కౌర్ అమ్మ ఆదర్శ పాఠశాల క మిటీ ఛైర్పర్సన్ అరుణ కలిసి గౌరమ్మ పూజ ని ర్వహించి వేడుకలు ప్రారంభించారు.అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మన తెలంగాణ సాం ప్రదాయాన్ని గౌరవిస్తూ తెలంగాణ ఆడపడుచు ల వేడుక మరియు ప్రకృతిని పూజించే పండుగ అయిన బతుకమ్మ వేడుకలు తెలంగాణలో అ నాదిగానిర్వహిస్తున్నారని తెలిపారు.ఈ కార్య క్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థినీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దళిత సంఘాల ఐక్యవేదిక అధ్యక్షునిగా చిలుక రాజనర్సు ఎన్నిక

**బెల్లంపల్లి అక్టోబర్ 1 (నినాదం న్యూస్):**



బెల్లంపల్లి పట్టణంలోని ఎస్సి కమ్యూనిటీ హాల్ అంబేద్కర్ భవన్ లో దళిత సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు గోమాస రాజం అధ్యక్షతన మంగళవారం అత్యవసర సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో గత 3నెలల క్రితం దళిత సంఘాల ఐక్యవేదిక అధ్యక్ష పదవికి తన వ్యక్తిగత కారణాల చేత రాజీనామా చేసిన దళిత సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు చిలక రాజనర్సు ను దళిత సంఘాల ఐక్యవేదిక సంఘం ఐక్యత కోసం,ఎస్సీ కమిటీ భవన నిర్మాణం,అభివృద్ధి కోసం కలిసి పని చేయవలసిందిగా కోరడంతో ఆయన సానుకూలంగా స్పందించి ప్రస్తుతం అధ్యక్షుడుగా కొనసాగుతున్న గోమాస రాజం తప్పుకోవడంతో అందరి కోరిక మేరకు తిరిగి అధ్యక్షుడిగా కొనసాగడానికి అంగీకరించినట్లు ఆ సంఘం నాయకులు తెలిపారు.ఎస్సీ కమిటీ హాల్ అభివృద్ధి,అదేవిధంగా దళిత సామాజిక వర్గాల హక్కులు,దళితుల ఆత్మ గౌరవం కోసం దళిత సంఘాల ఐక్యవేదికను మరింత బలోపేతం చేసుకొని ఉద్యమిస్తామని తెలియజేశారు.నాయకులు గోమాస రాజం,కాసర్ల యాదగిరి,కలాలి నరసయ్య,భత్తుల రాజలింగు,మాసం మురళి,గంగారపు రమేష్,కారంగుల మల్లేష్,దాసరి బానయ్య,కాసర్ల రాజనర్సు,సబ్బని రాజనర్సు,ఆరెపల్లి రమేష్,ఆకునూరి రాజ్ కుమార్,కళ్లెపెల్లి నవీన్,ఎనగందుల శివాజీ,బెడ్డల మహేందర్,కుష్నపల్లి నారాయణ,పాముల రాజలింగు,ప%శీ%గ రామచందర్,కాంపెల్లిరాజం, బెజ్జాల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో సెంట్రోల్ డ్రగ్ స్టోర్ పనులను వేగవంతం చేయాలి

**మంచిర్యాల టౌన్ అక్టోబర్ 01(నినాదం న్యూస్ )**
జిల్లాలో ప్రజల సౌకర్యార్థం సెంట్రల్ డ్రగ్ స్టోర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐ.టి.ఐ. కళాశాల సమీపంలో చేపట్టిన మందుల నిల్వ కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మందుల నిల్వ కేంద్రంలో హైదరాబాద్ నుండి వచ్చిన మందులను నిల్వ చేయడం జరుగుతుందని తెలిపారు. మందుల నిల్వ కేంద్రం నుండి మంచిర్యాల, బెల్లంపల్లి, లక్షెట్టిపేట, చెన్నూర్ లలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇంతకు ముందు ఆదిలాబాద్ జిల్లా నుండి మందులు సరఫరా జరిగేదని, ప్రజల సౌకర్యార్థం స్థానికంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# రక్తదానం చేయండి... ప్రాణదాతలుగా నిలవండి

- కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు కుమార్ దీపక్







**మంచిర్యాల టౌన్ అక్టోబర్ 01 (నినాదం న్యూస్ ):**
రక్తదానం చేయడం ద్వారా అత్యవసర సమయాలలో రక్తం అవసరం ఉన్న వారికి అందించి ప్రాణాలు కాపాడవచ్చని జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎం- కన్వెన్షన్ హాల్లో జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరానికి ప్రోగ్రామ్ అధికారి డాఎం అనిత, లయన్స్ క్లబ్, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులతో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అత్యవసర సమయాలు, గర్భిణీ స్త్రీలకు ప్రసవ సమయంలో అవసరమైన రక్తాన్ని అందించి ప్రాణాలు కాపాడవచ్చని తెలిపారు. రక్తదానం చేయడం ద్వారా శరీరంలో నూతన రక్తం పెంపొంది మరింత ఆరోగ్యంగా ఉంటారని, రక్తదానంతో ప్రాణాలు కాపాడవచ్చని అన్నారు. లయన్స్ క్లబ్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ-మంచిర్యాల శాఖ ఆధ్వర్యంలో మరిన్ని రక్తదాన శిబిరాలు నిర్వహించి మరింత మంది ప్రాణాలు కాపాడుతూ ప్రజా సంక్షేమంలో ముందుండాలని అన్నారు. రక్తదాన శిబిరంలో స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేయడం మరింత మందికి స్ఫూర్తిదాయకమని అన్నారు. మెగా రక్తదాన శిబిరంలో స్వచ్ఛందంగా పాల్గొని 75 యూనిట్లు అందించడం అభినందనీయమని, ప్రజా సంక్షేమంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా ముందుండాలని అన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానంతో పాటు అవయవ దానం చేసి ఆదర్శంగా నిలవాలని అన్నారు. అనంతరం రక్తదానం చేసిన వారికి ధృవపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్.సి.డి. ప్రోగ్రామ్ అధికారి డా? ప్రసాద్, బెల్లంపల్లి ఉప వైద్యాధికారి డాఎం సుధాకర్ నాయక్ , లయన్స్ క్లబ్ ప్రతినిధులు మధుసూదన్ రెడ్డి , వాలేటి శ్రీనివాస్ రావు , గోనె శ్యాంసుందర్ రావు , రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి , జిల్లా కార్యదర్శి చందూరి మహేందర్, ఎడ్ల కిషన్, శంకర్ వర్మ , మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బతుకమ్మ, దసరా పండుగలకు ఏర్పాట్లు పూర్తి

**-మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు**




**సుల్తానాబాద్, అక్టోబర్ 01 (నినాదం న్యూస్):**
బతుకమ్మ దసరా పండుగలకు మున్సిపల్ పరి ధిలో అన్ని వసతులు కల్పిస్తున్నట్లు చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు తెలిపారు. మంగళవా రం స్థానిక మున్సిపల్ సమావేశ మందిరంలో ఏ ర్పాటు చేసిన అత్యవసర సమావేశంలో మాట్లా డుతూ మున్సిపల్ పరిధిలోని అన్ని కాలనీలలో బతుకమ్మలు ఆడే ప్రదేశాలలో స్థలాలను శుభ్ర పరుస్తూ లైటింగ్ బల్స్ ఏర్పాటు చేస్తున్నామని అలాగే ముఖ్య కూడలిలలో లైటింగ్ తో పాటు కాలనీలలో అన్ని వాడల్లో విద్యుత్ దీపాలు ఏ ర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.మహిళలకు ఇ బ్బందులు లేకుండా రహదారులు శుభ్రపరుస్తూ స్థానిక చెరువు కట్ట సమీపన చెరువు కట్టను శు భ్రపరచడంతో పాటు కట్టకు ఇరువైపులా లైటింగ్ సిస్టమ్ ఏర్పాట్లు చేస్తున్నామని నూతనంగా మ ట్టి పోసి చదును చేపించి మహిళలు బతుకమ్మ లు నిమజ్జనం చేసే విధంగా సకల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు స్థానిక చెరువు కట్ట స మీపాన చివరి రోజు వైద్య సదుపాయంతో పా టు లైటింగ్ సిస్టమ్,పోలీస్ సిబ్బంది,భారీకేడ్లు తోపాటు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్న ట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఆకుల వెంకటేష్, వైస్ చైర్ పర్సన్ బిరుదు సమ త కృష్ణ, కౌన్సిలర్లు పసెడ్ల మమత సంపత్, కూ కట్ల గోపి,చింతల సునీత రాజు,అనుమల అరు ణ బాబురావు,రెవెల్లి తిరుపతి,దున్నపోతుల రా జయ్య, గుర్రాల శ్రీనివాస్, కోఆప్షన్ ఫాతిమా ఖ లీం,మేనేజర్ అలిమొద్దీన్ ఎ ఈ సతీష్,సిబ్బం ది లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## మహిళలకు అత్యంత ఇష్టమైన బతుకమ్మ పండుగ



**సుల్తానాబాద్, అక్టోబర్ 01 (నినాదం న్యూస్):**
తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిలయ మైన మన బతుకమ్మ పండుగ మహిళలకు అ త్యంత ఇష్టమైనదని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అ ధినేత నరేందర్ రెడ్డి అన్నారు.మంగళవారం సు ల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో ముంద స్తు బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అధినేత నరేంద ర్ రెడ్డి మాట్లాడుతూ పండుగల యొక్క విశిష్టత ను విద్యార్థులకు తెలియచెప్పడంలో అల్ఫోర్స్ విద్యాసంస్థలు ఎల్లప్పుడూ ముందుంటాయని అందులో భాగంగానే బతుకమ్మ పండుగ సంద ర్భంగా ముందస్తుగా విద్యార్థులకు బతుకమ్మ వే డుకలను నిర్వహించామని తెలిపారు.తెలంగా ణకు ప్రత్యేకమైన గుర్తింపును తీసుకొచ్చిన ఈ పండుగను ప్రపంచవ్యాప్తంగా నిర్వహించుకోవ డం అభినందనీయమన్నారు.డిజిటల్ యుగం లో పండుగలకు ప్రాధాన్యత తగ్గుతున్నప్పటికీ ఆల్ఫోర్స్ విద్యాసంస్థలు విద్యార్థులను ఎప్పటిక ప్పుడు ప్రోత్సహిస్తున్నామని తెలిపారు .దీంతో వారిలో చైతన్యం ఏర్పడి పండుగలకు పూర్వవై భవం తీసుకురావడంలో ఆల్ఫోర్స్ విద్యాసంస్థ లు ఎల్లప్పుడు కృషి చేస్తామని తెలిపారు.అనం తరం పెద్దపెద్ద బతుకమ్మలను పేర్చిబతుకమ్మల చుట్టూ విద్యార్థినీలతో పాటు మహిళా అధ్యా పకులు ఉత్సాహంగా పాల్గొని పాటలకు అను గుణంగా నృత్యాలు చేశారు.కార్యక్రమంలో ప్రిన్సి పాల్ తో పాటు అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.


## మహిళలు నిర్భయంగా సమస్యలపై సంప్రదించండి

- మహిళలు, చిన్నపిల్లల రక్షణే మా తొలి ప్రాధాన్యం
- ఎస్పీ, డివి శ్రీనివాస్ రావు



**ఆసిఫాబాద్ అక్టోబర్ 01(నినాదం న్యూస్ ):**
కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా షీ టీం, భరోసా సెంటర్ ద్వారా 38 హాట్ స్పాట్లలో 10 అవేర్నెస్ ప్రోగ్రాములు 4 కేసులలో కౌన్సిలింగ్ నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస్ రావు మంగళవారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని మహిళలు, యువతులు ఎవరైనా హింసకు గురి అయినట్లయితే నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చని జిల్లా ఎస్పీ శ్రీ డివి శ్రీనివాసరావు తెలిపారు. మహిళలు, చిన్నపిల్లల రక్షణ కోసం షీటీం, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీం, భరోసా సెంటర్లు పనిచేస్తున్నాయని తెలిపారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యం గా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల, పాఠశాలల విద్యార్థులకు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, ఫోక్సో, షీటీం, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ పై షీ టీం , భరోసా టీం మరియు సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారుల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. వీరితోపాటు ఉపాధి హామీ పనికి వెళ్లే మహిళలకు కూడా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. అదేవిధంగా మహిళలు పనిచేసే ప్రదేశాల్లో ఏదైనా హింసకు గురి అయినట్లయితే షీ టీం ని సంప్రదించాలని తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా సెప్టెంబర్ నెలలో షీటీం ద్వారా 38 హాట్స్పాట్ ప్రదేశాలను గుర్తించినట్టు, 10 అవేర్నెస్ ప్రోగ్రామ్స్ ద్వారా విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించామని మరియు నాలుగు కేసులలో కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. చిన్న పిల్లలు, మహిళల రక్షణ విష యంలో పోలీసు శాఖ పటిష్ట చర్యలు చేపడుతుందన్నారు. మహి ళలు సామాజిక మాధ్యమాలైన ఫేస్ బుక్, వాట్సాప్, ఇన్స్టాగ్రామ్ వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, ఫొటోలు, వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల భద్రత చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎవరైనా మహిళలు ,పిల్లలు హరాష్మెంట్ గురి అయినట్లు గమనిస్తే, పోలీసులను నేరుగా సంప్రదించలేని వారు షీ టీం ని సంప్రదించాలని తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా రెండు షి టీమ్ లు పనిచేస్తున్నాయని, అసిఫాబాద్ డివిజన్ షీ టీం నెంబర్ 8712670564,కాగజ్నగర్ డివిజన్ షీ టీం నెంబర్ 8712670565 లేదా డయల్ 100కు సమాచారం అందించాలని, సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. బాధితులు ఎవరైనా షి టీం మరియు భరోసా సెంటర్ ను సంప్రదించినట్లయితే షీ టీం మరియు భరోసా సెంటర్ సభ్యులు మీ ఇంటికి వచ్చి మీకు తగు న్యాయ, వైద్య మరియు ఇతర సేవా సహకారాలు అందించడం జరుగుతుందని తెలియజేశారు.

## 2నుంచి జిల్లాలో ప్రత్యేక శిబిరం 4.0 : కలెక్టర్



**మంచిర్యాల టౌన్ అక్టోబర్ 01 (నినాదం న్యూస్ ):**
ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 2వ తేదీ నుండి 31వ తేదీ వరకు జిల్లాలో ప్రత్యేక శిబిరం 4.0 నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, జిల్లా సంక్షేమశాఖ అధికారి స్వరూపారాణి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, సఖి కేంద్రం సి.ఎ. శ్రీలత, సిబ్బందితో కలిసి శిబిరం సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక శిబిరం కార్యక్రమాన్ని జిల్లాలో పకడ్బంధీగా నిర్వహించాలని తెలిపారు. స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా ప్రజల భాగస్వామ్యంతో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రతి రోజు ఉదయం 10 గం?లకు కనీసం గంట సమయానికి తగ్గకుండా చేపట్టాలని తెలిపారు. నోడల్ అధికారులు సంబంధిత విభాగాల సమన్వయంతో ప్రణాళికబద్ధంగా కార్యక్రమాలు అమలు చేయాలని తెలిపారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టే ప్రాంతాలను గుర్తించి కార్యచరణ ప్రకారంగా పనులు చేపట్టాలని, శుభ్రతలో భాగంగా చెత్తను డంపింగ్ యార్డులకు తరలించాలని తెలిపారు. సఖి కేంద్రం ద్వారా అందించే సేవలను మహిళలకు, ప్రజలకు తెలియజేయాలని, బాధితులకు ఆశ్రయం కల్పించి తగు న్యాయం అందించేందుకు కృషి చేయాలని తెలిపారు. సఖి కేంద్రంలో బాధిత మహిళలు, యువతులు, బాలికలకు కౌన్సిలింగ్, న్యాయ, పోలీస్ సహాయం, వైద్య సేవలు, తాత్కాలిక వసతి కల్పించడం జరుగుతుందని, మహిళల సంక్షేమం సఖి కేంద్రం సేవలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయని తెలియజేయాలని తెలిపారు.

## ఆకెనపల్లి ప్రభుత్వ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు



**బెల్లంపల్లి అక్టోబర్ 1 (నినాదం న్యూస్):**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలోని ఆకేనపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు,విద్యార్థినీలు అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు,పిల్లల మాతృమూర్తులను పసుపు కుంకుమ గంధంతో వారిని ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థినిలు తీరొక్క పువ్వులను సేకరించి రంగురంగుల బతుకమ్మలను పేర్చారు.తెలంగాణలో సాంప్రదాయకంగా తరతరాల నుండి వస్తున్న బతుకమ్మ ఆటలను ప్రైవేటు డీజే పాటలను అనుసరించకుండా నాటి విలువైన అర్థాలతో కూడిన పాటలను పాడుతు,చప్పట్లతో తెలంగాణ బతుకమ్మ పండుగను పిల్లలు పెద్దలు అందరు కలిసి ప్రభుత్వ పాఠశాలలో అంగరంగ వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జేరిపోతుల రాజేశ్వరి,ఉపాధ్యాయురాలు కె జ్యోతి,వివో తోకల వనిత,అంగన్వాడి టీచర్ సాన పద్మ,విద్యార్థుల తల్లులు సిద్ధం సత్యమ్మ,ఎగ్గే రవీణ,యాదనవేణి స్వప్న,కాలువ సత్యావతి,గుమ్ముల కమలమ్మ,రవళి,తోటపల్లి సుజాత తదితరులు పాల్గొన్నారు.

## 8వ ర్యాంకు సాధించిన బెల్లంపల్లి వాసి

**బెల్లంపల్లి అక్టోబర్ 1 (నినాదం న్యూస్):**



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం బెల్లంపల్లి బస్తికి చెందిన దేవునూరి అర్జున్ సోమవారం ప్రభుత్వం వెలువరించిన డీఎస్సీ ఫలితాల్లో 8వ ర్యాంకు సాధించి బెల్లంపల్లి పట్టణానికి గర్వకారణం అయ్యాడు.తల్లిదండ్రులు కీర్తి శేషులు మల్లయ్య,ఓడెమ్మ లకు1980లో జన్మించిన ఆయన ఎం కాం బిఈడి, యూజీసీ సెట్ లో అర్హత సాధించాడు. ఆయనకు భార్య శ్రీజ,ఒక పాప బాబు ఉన్నారు. 2019లో పంచాయతీ సెక్రెటరీ ఉద్యోగాన్ని సాధించినప్పటికీ ఉపా ధ్యాయ వృత్తి మీద మక్కువతో ఎంతో శ్రమించి 2023సంవత్సరంలో గురుకుల టీజీటీ,పీజీటీ,జూనియర్ లెక్చరర్ పోటీ పరీక్షలకు హాజరై మొదటగా పిజిటి సోషల్ విభాగంలో రాష్ట్రవ్యాప్తంగా14వ ర్యాంకు సాధించి,2024 ఫిబ్రవరి15న పిజిటి సోషల్ విభాగంలో ఎల్ బి స్టేడియంలో నేటి ముఖ్యమంత్రి సభలో నియామక పత్రం తీసుకున్నారు.టీజీటీ సోషల్ విభాగంలో 185 మార్కులతో ఉన్నత స్థానంలో నిలిచారు.అదేవిధంగా గురుకుల జూనియర్ కామర్స్ లెక్చరర్ ఫలితాలలోను ప్రతిభ కనబరిచి ఎంపిక అయ్యారు.రాష్ట్ర ప్రభుత్వం వెలువరించిన ఫలితాలలో జిల్లాలో 8వ ర్యాంకు సాధించిన ఆయనను19వ వార్డు కౌన్సిలర్ కొమ్ముల సురేష్ శాలువాతో ఘనంగా సన్మానించి ప్రత్యేకంగా అభినందించారు.

## అవకాశాలు సద్వినియోగపరచుకొని ఉన్నత స్థాయికి ఎదగాలి!

**-డి ఆర్ డి ఏ, పి. డి దత్తరావు**



**ఆసిఫాబాద్ అక్టోబర్ 1(నినాదం న్యూస్):**
జీవితంలో వచ్చిన ప్రతి అవకాశాలను సద్వినియోగపరచుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా పేదరిక నిర్మూలన అధికారి దత్తరావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో టాస్క్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాకు డిపిఎం అన్నాజీ, ఎపిడి రామకృష్ణ, టాస్క్ రిజినల్ సెంటర్ మేనేజర్ సాయి కుమార్ లతో కలిసి జిల్లా పేదరిక నిర్మూలన సంస్థ అధికారి దత్త రావ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిరుద్యోగ యువత ఖాళీగా ఉండకుండా ఉద్యోగాలు చేస్తూ తల్లిదండ్రులకు భరోసాగా నిలవాలని అన్నారు. ఉద్యోగం చిన్నదైన, పెద్దదైన అనుభవం వస్తుందని అనుభవంతో పెద్ద పెద్ద ఉద్యోగాలు సాధించడానికి వీలవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకింగ్ హెచ్ఆర్ టీం సభ్యులు కుమార్, వినయ్, సేర్ప్ జేఆర్ పి ఆనంద్ పాల్గొన్నారు

# నాయి బ్రాహ్మణ యువగళం ఫౌండేషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**కరీంనగర్, అక్టోబర్ 1(నినాదం న్యూస్ ) :** నగరంలోని కిసాన్ నగర్ లో గల ఒక కమ్యూనిటీ హాల్లో నేడు నాయి బ్రాహ్మణ యువ గలం ఫౌండేషన్ కార్యక్రమం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ హాజరై నగర మేయర్ సునీల్ రావు తో కలిసి నాయి బ్రాహ్మణ యువ గళం ఫౌండేషన్ ను ప్రారంభించారు. మొదటగా హాల్ సమీపంలో ఉన్న కాళీమాత ఆలయాన్ని సందర్శించి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే గంగులకు వేద పండితులు తీర్థ ప్రసాదాలను అందించి ఆశీర్వదించారు. అనంతరం. ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్,బీసీల కొరకు బీసీ బంధు దళితుల కొరకు దళిత బంధు వంటి గొప్ప కార్యక్రమాలను చేపట్టారని ఈ కార్యక్రమాల ద్వారా వెనుకబడిన తరగతులకు చెందిన వారు ఎంతో అభివృద్ధి చెందారని ముఖ్యంగా నాయి బ్రాహ్మణులు ఎన్నో ఏళ్లుగా క్షవర వృత్తి మీదనే ఆధారపడి షాపులలో పనిచేసుకునే వారని అయితే బీసీ బంధు పథకం ద్వారా నాయి బ్రాహ్మణులు సొంతంగా క్షవర శాలలను ఏర్పాటు చేసుకునేందుకు లక్ష రూపాయలను కెసిఆర్ ఉచితంగా అందజేసినట్టు తెలిపారు. నా చేతుల మీదుగా ఎంతో మందికి లక్షల రూపాయల చెక్కులను అందచేసినట్టు వారు గుర్తు చేసారు. అయితే ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పథకాలన్నింటినీ రద్దు చేసిందని, వెనకబడిన తరగతుల ప్రజలు అభివృద్ధి చెందాలంటే మళ్లీ ఈ పథకాలను కొనసాగించాల్సిందిగా వారు డిమాండ్ చేశారు. బీసీలకు సంఖ్యాపరంగా రాజ్యాధికారం వస్తేనే బీసీల అభివృద్ధి సాధ్యమ వుతుందని తెలిపారు. అదేవిధంగా నాయి బ్రాహ్మణులు యువగలం ఫౌండేషన్ పేరుతో నిర్వహించే కార్యక్రమాలు నాయి బ్రాహ్మణులకు ఎంతో మేలు చేసే విధంగా ఉన్నదని మానవ సంబంధాలు పెంపొందించు కునేందుకు , ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతగానో కృషి చేస్తాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో మేయర్ సునీల్ రావు, కార్పొరేటర్స్ ఎడ్ల అశోక్, కుర్రు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి విద్యార్థులకు దసరా సెలవులు

- ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం
- సెలవుల్లో ప్రైవేటు విద్యాసంస్థలు నడిపితే కఠిన చర్యలు



**జమ్మికుంట, అక్టోబర్ 1 (నినాదం న్యూస్) :** తెలంగాణలోని అన్ని ప్రభుత్వ ప్రైవేట్ విద్యాసంస్థలకు నేటి నుండి ప్రభుత్వం దసరా సెలవులను ప్రకటించింది. నేటి నుండి అక్టోబర్ 14 వరకు దసరా సెలవులను ప్రభుత్వం ప్రకటించడంతో విద్యార్థులు సంతోషంతో తమ బంధువుల ఇళ్లకు వెళ్లడానికి ఉత్సాహం చూపిస్తున్నారు. 13 రోజులపాటు దసరా సెలవులు రావడం తో పిల్లలు సంతోషంతో హాస్టల్ నుండి ఇండ్లకు చేరుకుంటున్నారు. దసరా సెలవుల్లో ఎవరైనా ప్రైవేట్ విద్యాసంస్థలలో క్లాసులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. తిరిగి అక్టోబర్ 14 న పాఠశాలలో పున ప్రారంభమవుతాయని విద్యాశాఖ అధికారులు తెలిపారు. సెలవుల్లో విద్యార్థులు గ్రామీణ ప్రాంతాలకు వెళ్ళినప్పుడు సరదాగా చెరువుగట్టుకు మానేరు పరివాహక ప్రాంతాలకు వెళుతుంటారని పిల్లలను జాగ్రత్తగా కనిపెడుతూ వారు ఏం చేస్తున్నారు చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులు బంధువులు చూసుకోవాలని అధికారులు తెలిపారు.

## మండల విద్యాధికారికి ఘన సన్మానం

- విద్యార్థుల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ చూపండి
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇంగిలే రామారావు



**జమ్మికుంట, అక్టోబర్ 1 (నినాదం న్యూస్) :** ఇల్లంతకుంట మండల కేంద్రానికి ఇటీవల బదిలీపై వచ్చిన మండల విద్యాధికారి రాములు నాయక్ ను తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇంగిలే రామారావు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ మండల కేంద్రానికి ఇటీవల బదిలీపై వచ్చిన మండల విద్యాధికారి ని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో సన్మానించడం జరిగింది తెలిపారు. మండలంలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందే విధంగా చర్యలు తీసుకోవాలని పాఠశాలల్లో మౌలిక సదుపాయాలపై ఎప్పటికప్పుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని విద్యార్థులకు ఉపాధ్యాయులకు అందుబాటులో ఉండాలని వారిని కోరినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొడిశాల పరమేష్ గంగారపు మహేష్ సింగిరెడ్డి గోపాల్ రెడ్డి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కొండా సురేఖ పై సోషల్ మీడియాలో ట్రోల్స్ హేయమైన చర్య

- నిందితులు ఎవరైనా కఠినంగా శిక్షించాలి
- డీజీపీని కోరిన జేడీఎస్ నేత వాసు వడ్లూరి



**జమ్మికుంట, అక్టోబర్ 1 (నినాదం న్యూస్) :** రాష్ట్ర మహిళా మంత్రి కొండా సురేఖ పై సోషల్ మీడియాలో వస్తున్న ట్రోల్స్ ను తీవ్రంగా ఖండిస్తున్నామని జనతాదళ్ ( సెక్యులర్ ) పార్టీ జేడీఎస్ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి అన్నారు. హుజురాబాద్ లో ఆయన మంగళవారం రోజున మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి పై సోషల్ మీడియాలో కావాలనే ట్రోల్స్ చేస్తున్న వారిని, వారికి మద్దతుగా నిలిచి ట్రోల్స్ చేపిస్తున్న వారిపై పోలీస్ కేసులు నమోదు చేయాలని రాష్ట్ర డిజిపిని వాసు వడ్లూరి కోరారు. మహిళలను గౌరవించని పౌరులు రాజకీయ పార్టీల నేతలు సంఘవిద్రోహశక్తులతో సమానమని వాసు వ్యాఖ్యానించారు. ఇలాంటి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోకపోతే సోషల్ మీడియా వేదికగా ఎంతో మందిని వేధిస్తారని వీరిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వాసు వడ్లూరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఒక మహిళా మంత్రిపై ఇలాంటి ట్రోల్స్ చేస్తుంటే భవిష్యత్తులో సాధారణ మహిళల పరిస్థితి ఏంటని ఆయన ప్రశ్నించారు. తప్పు ఎవరు చేసిన తప్పే అని అలాంటి వారిని కఠినంగా శిక్షించాల్సి న అవసరం ఎంతైనా ఉందని ఆయన రాష్ట్ర డిజిపి ని కోరారు.

## మంత్రుల పర్యటనతో మండలానికి ఏమి ప్రయోజనం లేదు

- మంత్రుల పర్యటనలో స్థానిక ఎమ్మెల్యే ఒక్క వినతిపత్రం ఇవ్వని దుస్థితి
- జీవీ రామకృష్ణ రావు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు



**కరీంనగర్, అక్టోబర్ 1(నినాదం న్యూస్ ) :** నిన్నటి రోజున మంత్రి సీతక్క, పొన్నం ప్రభాకర్ పర్యటనలో ప్రజలకు ఉపయోగపడేది ఏం లేదని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణ రావు మంగళవారం రోజున ఆయన నివాసం మానకొండూర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మానకొండూర్ పర్యటన మొత్తం హైడ్రా మీద మూసి మీదనే నడిచిందని పేద కుటుంబాల ఇండ్ల కూల్చివేతల విషయంలో వారికి పేదలకు మినహించి కూల్చి వేస్తె బిఆర్ఎస్ పార్టీ సపోర్ట్ ఉంటుందన్నారు. మంత్రి కొండా సురేఖ ను సోషల్ మీడియా లో వచ్చిన ట్రోలింగ్ విషయం లో మంత్రి మొసలి కన్నీరు ఖర్చడం విడ్డురంగా వుంది అదే మంత్రి గతంలో కవిత ను మెట్టలు, తాళి నీకు అవసరమా అన్నపుడు ఆమెకు బాధ కలుగ లేదా, కాని మహిళల విషయం లో అనడం తప్పు ఎవరైనా శిక్షించాలి మంత్రులు వస్తే స్థానిక ఎంఎల్ ఏ మండలం అభివృద్ధి పై ఒక్క వినతి పత్రం ఇవ్వలేదు మా ప్రభుత్వం లోనే డబుల్ రోడ్లు వేశం ఇప్పుడు ఒక్క అభివృద్ధి జరగలేదు కాంగ్రెస్ ఇస్తానాన్న ఆరు గ్యారంటీలు ఇప్పటికి అమలు కాలేదన్నారు ఈ విలేకరుల సమావేశంలో మాజీ జెడ్పిసి తాళ్లపెల్లి శేఖర్ గౌడ్, శతరాజ్ యాదగిరి, గోపాలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

- నేటి నుండి బతుకమ్మ పండుగ ప్రారంభం
- ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి



**జమ్మికుంట, అక్టోబర్ 1 (నినాదం న్యూస్) :** తెలంగాణలో అతిపెద్ద పండుగైన బతుకమ్మ పండుగ నేటి నుండి ప్రారంభం కానుంది. తెలంగాణ సంస్కృతికి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ. తొమ్మిది రోజులపాటు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఆడపడుచులు బతుకమ్మ పండుగను జరుపుకుంటారు. పూలను పూజించే సంస్కృతి తెలంగాణలోనే ఉంది. నేటి నుండి ప్రారంభమయ్యే బతుకమ్మ పండుగ ఏర్పాట్లను జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు పరిశీలించారు. నేడు నిర్వహించే ఎంగిలిపూల బతుకమ్మను పట్టణంలోని శివాలయం వద్ద మహిళలు ఆడుకోవడానికి మున్సిపల్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాటు చేశారు. మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వివిధ శాఖల అధికారుల సమన్వయంతో బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి అధికారులు ఏర్పాటు చేయడంలో నిమగ్నమయ్యారు.

## సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం

- సీనియర్ సిటిజన్స్ డిమాండ్లను పరిష్కరించాలి
- టాస్కా జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్



**జగిత్యాల, అక్టోబర్ 1 (నినాదం న్యూస్):** తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ కార్యాలయంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం వేడుకలను రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన 46 మందిని పట్టు శాలువాలతో, మెమోంటో లు,వయోవృద్ధుల చట్టం పుస్తకాలు అందించి సన్మానించారు. ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ తమ సమస్యలని సత్వరం పరిష్కరించాలని ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. ప్రత్యేక వయోవృద్ధుల శాఖ ఏర్పాటు చేయాలన్నారు. ఏజెన్సీ తో నడుపుతున్న టోల్ ఫ్రీ నెంబర్. 14567 ను రద్దుచేసి ఆ స్థానంలో సత్వరమే స్పందించే 100,104 ల వలె ప్రభుత్వ టోల్ ఫ్రీ ఏర్పాటు చేయాలని,వయోవృద్ధులకు అన్ని ఆసుపత్రుల్లోఉచిత వైద్య సేవలు అందించాలని,హైదరాబాద్లో సీనియర్ సిటిజెన్ల భవన్ కోసం 2 ఎకరాల స్థలం కేటాయించి,నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని,అన్ని మున్సిపాలిటీల్లో వయోవృద్ధులకి డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వెల్మల ప్రకాష్ రావు,పెన్షనర్స్ జిల్లా సహాయ అధ్యక్షుడు పి.సి.హన్మంత్ రెడ్డి,సీనియర్ సిటిజెన్ల ప్రతినిధులు ఎం.డి.యాకూబ్,పబ్బా శివానందం,రాజ్ మోహన్,ఒజ్జల బుచ్చిరెడ్డి,సౌదాల కమలాకర్, సత్యనారాయణ,నారాయణ,ఎం.డి.ఎక్బాల్,సయ్యద్ యూసుఫ్,జంగిలి రామానందం,దేవర శెట్టి జనార్ధన్,ధర్మ చొక్కారావు,రాపర్తి రాజేశం,భూమయ్య,కుందునూరి అనసూయ,గంగం జలజ,కరుణ, జిల్లా,డివిజన్, మండల,గ్రామాల,సీనియర్ సిటిజెన్ల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మనసున్న మారాజు వొడితల ప్రణవ్

- నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన
- మృతి చెందిన కుటుంబాలకు పరామర్శ
- నియోజకవర్గ ప్రజల సంక్షేమమే నాకు ముఖ్యం
- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బాబు





**జమ్మికుంట, అక్టోబర్ 1 (నినాదం న్యూస్) :** అడగందే అమ్మయినా అన్నం పెట్టదు కానీ ఆపద ఉన్నది అని తెలిస్తే పిలవకపైన సరే నా కుటుంబం అనుకొని వారి బాగోగుల కోసం వారి ఇంటికి వెళ్లి వారి సమస్యలను వింటూ వారిని అక్కున చేర్చుకునే మంచి మనసున్న మారాజు వొడితల ప్రణవ్. నియోజకవర్గంలో మంగళవారం విస్తృత పర్యటన చేసిన ప్రణవ్ ఇటీవల వివిధ కారణాల వల్ల మృతి చెందిన కుటుంబ సభ్యులను కలిసి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపి న యువ నాయకుడు ప్రణవ్ బాబు. కష్టం వచ్చిందంటే నేను ఉన్నాను అంటూ ప్రతినిత్యం ప్రజల కోసం ప్రజా సమస్యలపై ఉద్యమిస్తూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న యువ నేతకు నియోజకవర్గ ప్రజలు అక్కున చేర్చు కుంటున్నారు. తను ఏ గ్రామానికి వెళ్ళిన ఏ ఇంటికి వెళ్లిన ఆ ఇంటి పెద్ద కొడుకుల ఆ కుటుంబం ఫీల్ అవుతూ ఆయనను సాదరంగా ఆహ్వానిస్తూ కుటుంబ సభ్యుల పలకరిస్తూ అక్కున చేర్చు కుంటున్నారు. ప్రణవ్ సైతం తనను అభిమానించే ప్రజల కోసం వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ వారికి ఏ ఆపద వచ్చినా నేను ఉన్నాను అంటూ భరోసా కల్పిస్తూ ఈ కార్యక్రమమైనా వారికి అందుబాటులో ఉంటూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నాడు.

## నియోజకవర్గ ప్రజలకు బతుకమ్మ, గాంధీ జయంతి శుభాకాంక్షలు

- తెలంగాణ సంస్కృతి సాంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ
- బతుకమ్మ పండుగకు ప్రభుత్వమే భారీ ఏర్పాటు చేస్తుంది
- మహిళల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం
- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వొడితల ప్రణవ్



**జమ్మికుంట, అక్టోబర్ 1 (నినాదం న్యూస్) :** హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలకు ఆడబిడ్డలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్. నేటి నుండి ప్రారంభం కానున్న బతుకమ్మ పండుగను ప్రజలందరూ ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. నేడు గాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీ ఆశయాలను కొనసాగిస్తూ ముందుకు సాగాలని నేటి యువత మహాత్మా గాంధీని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలలో మహిళలకు పెద్ద పీట వేయడం జరిగిందని ప్రణవ్ తెలిపారు. రాబోయే దసరా పండుగకు మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం మరొక గుడ్ న్యూస్ త్వరలో తెలుపుతుందని ప్రజలందరూ కూడా బతుకమ్మ దసరా పండుగను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదమే తనకు శ్రీరామరక్ష అని మీకు సేవ చేయడమే నాకు సంతృప్తిని ఇస్తుందని మీకు అండగా ఉంటానని ఆయన తెలిపారు.

## కోరుట్లలో శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాలకు ఎమ్మెల్యే సంజయ్‌కి ఆహ్వానం



**కోరుట్ల, అక్టోబర్ 01(నినాదం న్యూస్):** కోరుట్ల పట్టణంలో గణేష్ నవదుర్గ మండలి ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీ దుర్గా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ని ఆహ్వానించిన గణేష్ నవదుర్గ మండలి అధ్యక్షులు కటుకం గణేష్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మాట్లాడుతూ దుర్గాదేవి నవరాత్రులు ఎంతో వైభవంగా జరుపుకోవాలని, భక్తి శ్రద్ధలతో అమ్మవారిని పూజించి, దేవి అనుగ్రహానికి పాత్రులు కాగలరని, ప్రజలందరూ సుఖసంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో తులతూగాలని దేవీ నవరాత్రులు ఘనంగా జరుపుకొని, సంతోషంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దారిశెట్టి రాజేష్, మోహన్ రెడ్డి, పేర్ల సత్యం, పొట్ట సురేందర్, మండలి కోశాధికారి ఆడువాల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్ కుమార్‌కు వెలిచాల రాజేందర్ రావు పరామర్శ



**కరీంనగర్,అక్టోబర్ 1(నినాదం న్యూస్ ) :** తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి, కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తం రెడ్డి ఇటీవల మృతి చెందారు. ఈ నేపథ్యంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు హైదరాబాద్ లోని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇంటికి వెళ్లి పరామర్శించారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తో పాటు వారి కుటుంబ సభ్యులతో రాజేందర్ రావు మాట్లాడారు. పురుషోత్తం రెడ్డి గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. మంత్రి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించాలని వేడుకున్నారు. ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ తో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం



**జమ్మికుంట, అక్టోబర్ 1 (నినాదం న్యూస్) :** అక్టోబర్ 2 గాంధీ జయంతిని పురస్కరించుకొని హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న పారిశుద్ధ సిబ్బందిని ఘనంగా సన్మానించిన హుజురాబాద్ తపాలా కార్యాలయం సిబ్బంది. గాంధీ 155 వ జయంతి సందర్భంగా స్వచ్ భారత్ కార్యక్రమాలను పురస్కరించుకొని హుజురాబాద్ ప్రధాన తపాలా కార్యాలయం లో పోస్ట్ మాస్టర్ సిబ్బంది మున్సిపల్ కార్యాలం లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులను తపాల కార్యాలయానికి ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గాంధీజీ పటానికి పూల మాలతో నివాళులు అర్పించి గాంధీజీ కలలు కన్న పరిశుభ్ర భారతావనిని నిర్మించడం లో పారిశుధ్య కార్మికులు ముందు ఉన్నారని అదే లక్ష్యంతో దేశ పౌరులందరు భాగస్వాములు కావాలని పోస్ట్ మాస్టర్ మహేందర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సన్మానం పొందిన పారిశుధ్య కార్మికురాలు రాచ పెల్లి కాంతమ్మ, రాచపల్లి లూల,మాటూరి పద్మ మరియు పోస్టల్ సిబ్బంది .రాజు,.సందీప్,. తిరుపతి నాయక్ .హరీష్,స్వామి, సతీష్, రాజేష్,శివాజీ, రాము అపూర్వ,శివం, గోరవ్,అనిల్,నూక సదానందం పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల అమలులో చైర్మన్లు కీలక పాత్ర పోషించాలి



**కరీంనగర్, అక్టోబర్ 1(నినాదం న్యూస్ ) :** ఈరోజు హైదరాబాద్ గాంధీ భవన్ లో పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తెలంగాణ కార్పొరేషన్ చైర్మన్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ప్రభుత్వ పథకాల అమలులో చైర్మన్లు కీలక పాత్ర పోషించాలని,పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని, కార్యకర్తలకు అందుబా టులో ఉండాలని,గాంధీ భవన్ కు మంత్రులతో పాటు ఇద్దరు కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొనాలని పిసిసి అధ్యక్షుడు కోరారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి జిల్లాలో జరుగుతున్న పలు విషయా లపై సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశంలో వివిధ కార్పొరేషన్ల ద్వారా ప్రజలకు చేయాల్సిన సేవలు, ముఖ్యమైన కార్యక్రమాలు వంటి అంశాలపై మహేష్ కుమార్ గౌడ్ గారు దిశానిర్దేశం చేశారు. అనంతరం సుడా చైర్మన్ కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి పూరషోత్తం రెడ్డి ఇటీవలే మరణించగా మంత్రి నివాసానికి వెళ్లి పూరషోత్తం రెడ్డి కి, నివాళులు అర్పించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి పరామర్శించిన సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు

- తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ
- ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.రమేష్



**జమ్మికుంట, అక్టోబర్ 1 (నినాదం న్యూస్ ) :** జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ బి. రమేష్ అధ్యక్షతన ఎన్ ఎస్ ఎస్ ఉమెన్ ఎంపవర్మెంట్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలను నిర్వహించడం జరిగింది. కళాశాల విద్యార్థినిలు, అధ్యాపకురాలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చారు. ఆటపాటలతో ఆడారు. సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి రమేష్ మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతికి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండగ అని ఆయన పూలను పూజించే సంస్కృతి ఒక తెలంగాణలో ఉందని తొమ్మిది రోజులపాటు నిర్వహించుకునే బతుకమ్మ పండుగను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించడం సంతోషకరమని ఆయన ముందస్తు బతుకమ్మ వేడుకలను ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని ఈ కార్యక్రమంలో విద్యార్థినీ లు సంతోషంతో పాల్గొన్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఓదేలు కుమార్, అకాడమిక్ కోఆర్డినేటర్ రాజేంద్ర%శీ%, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు, ఎల్ రవీందర్, డాక్టర్ ఈ రవి, ఉమెన్ ఎంపవర్మెంట్ కన్వీనర్ డాక్టర్ శ్యామల, స్టాఫ్ సెక్రెటరీ డాక్టర్ గణేష్, డాక్టర్ మాధవి, ఉమా కిరణ్, రాజ్ కుమార్, కిరణ్ కుమార్,శ్రీనివాస్ రెడ్డి, సుష్మ, మమత, రవి ప్రకాష్, శ్రీనివాస్, అరుణ్ కుమార్, సాయి,విద్యార్థినీ విద్యార్థులు, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు

# గ్లోయింగ్ స్కిన్ పొందడానికి

సహజ గ్లో ఆరోగ్యకరమైన చర్మం యొక్క ముఖ్యమైన సూచిక. అయినప్పటికీ, బిజీ జీవనశైలి, కఠినమైన పని షెడ్యూల్‌లు, తగినంత నిద్ర లేకపోవడం, సరైన ఆహారం, కాలుష్యం మరియు హానికరమైన సూర్యకాంతి వంటి అంశాలు మీ చర్మాన్ని డల్ మరియు డ్రైగా మార్చగలవు. ఇవన్నీ మీ జీవితంలో భాగమే. మీరు వాటిని దాటవేయలేరు. అయితే, అలోవెరా జెల్ మరియు కొబ్బరి నూనె వంటి ఉత్పత్తులను ఉపయోగించడం వల్ల మీ చర్మాన్ని అన్ని సీజన్లలో మరియు వాతావరణంలో మెరుస్తూ ఉంటుంది. కలబంద వివిధ చర్మ సమస్యలకు సహజ నివారణ. అలాగే కొబ్బరి నూనె చర్మ ఆరోగ్యానికి అవసరమైన సంతృప్త కొవ్వుల యొక్క అద్భుతమైన సహజ మూలం. కలిసి ఉపయోగించినప్పుడు, అవి హైడ్రేటింగ్ శక్తి. ఈ రెండు స్కిన్ కేర్ కాంపోనెంట్స్ మెరిసే చర్మాన్ని పొందడానికి మీకు ఎలా సహాయపడతాయో ఈ కథనంలో తెలుసుకోండి. కలబంద అలోవెరా, సాధారణంగా ఇంట్లో పెరిగే మొక్కగా, చర్మ సంరక్షణ మరియు జుట్టు సంరక్షణలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. కలబంద అన్ని చర్మ సమస్యలను ఎండిపోకుండా సహజంగా నయం చేయడమే కాకుండా, మీకు శుభ్రమైన మరియు స్పష్టమైన చర్మాన్ని అందిస్తుంది. అలోవెరా జెల్ అనేది మొక్క ఆకుల లోపల కనిపించే స్పష్టమైన జెల్ లాంటి ద్రవం, ఇందులో విటమిన్లు, ఎంజైమ్‌లు, మినరల్స్, కార్బోహైడ్రేట్లు, లిగ్నిన్, సపోనిన్లు, సాలిసిలిక్ యాసిడ్‌లు మరియు అమైనో ఆమ్లాలు వంటి 75 క్రియాశీల పదార్థాలు ఉంటాయి. కాక్టస్ యొక్క కొన్ని చర్మ ప్రయోజనాలను చూద్దాం. సహజ మాయిశ్చరైజర్ కాక్టస్ ఒక సహజ మాయిశ్చరైజర్. ఇది కాంతి మరియు కొవ్వు రహితంగా ఉంటుంది. దీని స్లిమ్ స్ట్రక్చర్ చర్మ కణాలలోకి చొచ్చుకుపోతుంది మరియు పొడి చర్మాన్ని లోపలి నుండి తేమ చేస్తుంది. ఇది మీ చర్మాన్ని మృదువుగా మరియు తేమగా మారుస్తుంది. అదే సమయంలో పొడి మరియు హార్డ్ పాచెస్ పరిగణిస్తుంది. అలోవెరా చర్మంలో తేమను నిలుపుకోవడమే కాకుండా, జిగురుగా కూడా పనిచేస్తుంది. అందువలన చర్మ కణాల పై పొర కలిసి ఉంటుంది. ఫలితంగా మృదువైన మెరిసే చర్మం లభిస్తుంది. సున్నితమైన మరియు జిడ్డుగల చర్మం ఉన్నవారికి ఇది అద్భుతమైన మాయిశ్చరైజర్‌గా నిరూపించబడింది. మీరు పొడి శీతాకాలపు నెలలు లేదా వేసవిలో తేలికపాటి మాయిశ్చరైజర్ కోసం చూస్తున్నట్లయితే, కలబంద మీకు గొప్ప ఎంపిక. సన్ బర్న్ నుండి ఉపశమనం కలిగిస్తుంది కలబందను "బర్నింగ్ ప్లాంట్" అని కూడా అంటారు. ఎందుకంటే ఇది సూర్యరశ్మిని గ్రహించగలదు. కలబంద దాని శోథ నిరోధక మరియు ప్రశాంతత లక్షణాలకు ప్రసిద్ధి చెందింది. కాక్టస్‌లో పాలీశాకరైడ్‌లు ఉంటాయి. ఇది చర్మ పునరుత్పత్తికి మరియు కొత్త చర్మ కణాల ఏర్పాటులో సహాయపడుతుంది. ఇందులో కార్బాక్సిపెప్టిడేస్ అనే పెయిన్ కిల్లర్ కూడా ఉంటుంది. మనం కాక్టస్‌ను ఉపయోగించినప్పుడు ఇది మనకు ఆహ్లాదకరమైన అనుభూతిని ఇస్తుంది.





# జుట్టు ఒత్తుగా, ఆరోగ్యంగా పెరగాలంటే

అవని

**ఒత్తైన, పట్టులాంటి, పొడవాటి జుట్టు కావాలని ప్రతి ఒక్క అమ్మాయి కోరుకుంటుంది. దీని కోసం రకరకాల నూనెలు, ప్యాక్‌లు, ట్రీట్మెంట్‌లు ట్రై చేస్తూ ఉంటారు. అయితే ఈ రోజుల్లో లైఫ్‌స్టైల్ మార్పులు, ఒత్తిడి, కాలుష్యం వంటి కారణాల వల్ల.. హెయిల్ ఫాల్ సమస్య ఎక్కువైంది. హెయిర్ ఫాల్ కంట్రోల్ చేయడానికి, జుట్టు ఒత్తుగా పెరగడానికి కొన్ని న్యాచురల్ ప్యాక్స్ సహాయపడతాయి. అవేంటో ఈ స్టోరీలో చూద్దాం.**



## కొబ్బరినూనె, కొబ్బరిపాల మాస్క్..



ఒక గిన్నెలో బాగా పండిన అరటిపండు, కొబ్బరినూనె వేసుకొని, మిక్సీ పట్టుకోవాలి. ఈ మిశ్ర మాన్ని విడిగా ఒక గిన్నెలోకి తీసుకొని అందులో కొద్దిగా కొబ్బరిపాలు వేసి బాగా కలపాలి. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని కురులకు బాగా పట్టించి చేతివేళ్లతో కుదుళ్ల వద్ద మర్దన చేయాలి. 20 నుంచి 30 నిమిషాలు ఆరనిచ్చి.. తర్వాత గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేయాలి. ఇలా వారానికి రెండుసార్లు వేస్తే.. జుట్టు ఒత్తుగా, ఆరోగ్యంగా ఎదగడమే కాదు.. పట్టులా మృదువుగా మారుతుంది.



**అవిసె గింజలతో..** రెండు స్పూన్ల అవిసె గింజల్లో ఒకటిన్నర కప్పు నీళ్లు వేసి మరిగించాలి. నీళ్లు సగానికి రాగానే స్టౌ మీద నుంచి దించి చల్లారనివ్వాలి. చల్లారిన ప్పుడు ఆ నీరు జెల్‌లా మారడం గమనించవచ్చు. ఇప్పుడు ఒక పల్చటి శుభ్రమైన క్లాత్ తీసుకొని, జెల్ నుంచి అవిసె గింజలను వడగట్టాలి. ఇలా వడగట్టిన జెల్‌కి ఐదు టీస్పూన్‌ల కొబ్బరి నూనెను చేర్చాలి. హెయిర్ ప్యాక్ వేసుకునే ముందు జుట్టు శుభ్రంగా, పొడిగా ఉండాలి. జుట్టుని సన్నని పాయలుగా విడదీస్తూ, హెయిర్ ప్యాక్ కోసం తయారు చేసుకున్న జెల్‌ని కుదుళ్ల నుంచి వెంట్రుకల చివర్ల వరకు పట్టించాలి. నెమ్మదిగా మునివేళ్లతో ఒక పది నిమిషాల పాటు కుదుళ్లను మసాజ్ చేసి, గంటపాటు ఆరనివ్వాలి. ఆ తర్వాత గాఢత తక్కువగా ఉండే షాంపూతో జుట్టుని శుభ్రం చేసుకోవాలి. అవిసె గింజల్లో కొవ్వులు జుట్టుక పోషణ అందించి.. దృఢంగా మారుస్తాయి.

## కొబ్బరి నూనె గుడ్డు..

కొబ్బరినూనెలో కోడిగుడ్డులోని పచ్చసొన, చెంచా తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమంలో కాస్త ఎసెన్షియల్ ఆయిల్ కూడా వేసుకోవచ్చు. ఈ మాస్క్‌ను హెయిర్‌కు ప్యాక్‌లా వేసి ఆరనివ్వాలి. ఆ తర్వాత తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. జుట్టు ఆరోగ్యంగా ఎదుగుతుంది.

## కలబంద, కొబ్బరినూనె..

కలబంద గుజ్జు, కొబ్బరినూనె చెంచా చొప్పున తీసుకొని బాగా మిక్స్ చేసుకోవాలి. ఈ మిశ్రమం జుట్టుకు పట్టించి అరగంట పాటు ఆరనివ్వాలి. తర్వాత గోరువెచ్చని నీటితో జుట్టు శుభ్రం చేసుకోవాలి.

## మెంతుల ప్యాక్..

మెంతుల జుట్టుకు పోషణ అందిస్తాయి. మెంతులను పెరుగుతో కలిపి నానబెట్టాలి. రెండు గంటల సమయం తరవాత వాటిని పేస్టులా చేసుకొని జుట్టుకు ప్యాక్‌లా వేయాలి. దీన్ని అరగంట పాటు ఆరనిచ్చి.. మైల్డ్ షాంపూతో తలస్నానం చేయండి.




**గమనిక:** ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

నినాదం మార్కెట్

NINADAM MARKET


## అమ్మకాలతో ఒత్తిడి.. ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు




దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం ఫ్లాట్‌గా ముగిశాయి. ఉదయం మార్కెట్లు లాభాల్లో మొదలైనా అమ్మకాలతో ఒడిదొడుకులను ఎదుర్కొన్నాయి. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, రిలయన్స్ షేర్లలో అమ్మకాలతో మార్కెట్లు ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. అయితే, ఇన్ఫోసిస్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు దన్నుగా నిలువడంతో ఫ్లాట్‌గా ముగిశాయి. సెన్సెక్స్ ఉదయం 84,257.17 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో మొదలైంది. కొద్దిసేపటికే నష్టాల్లోకి చేరుకున్నారు. సెన్సెక్స్ పడుతూ.. లేస్తూ చివరకు ఫ్లాట్‌గా ముగిసింది. ఇంట్రాడేలో 84,648.40 పాయింట్ల గరిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. ఒక దశలో 84,098.94 పాయింట్ల కనిష్ఠానికి తగ్గింది. చివరకు 33.49 పాయింట్లు పతనమై.. 84,266.29 వద్ద ముగిసింది. నిఫ్టీ 13.95 పాయింట్ల నష్టంతో 25,796.90 వద్ద స్థిరపడింది. నిఫ్టీలో టెక్ మహీంద్రా, ఎంఅండ్‌ఎం, బ్రిటానియా ఇండస్ట్రీస్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, ఇన్ఫోసిస్ టాప్ గెయినర్స్‌గా నిలిచాయి. ఇండస్‌ఇండ్ బ్యాంక్, ఓఎన్‌జీసీ, ఏషియన్ పెయింట్స్, బజాజ్ ఆటో, టైటాన్ కంపెనీ నష్టపోయాయి. సెక్టార్లలో, మీడియా, ఆటో, ఐటిల్లో కొనుగోళ్లు కనిపించాయి. టెలికాం, పవర్, ఎఫ్‌ఎంసీజీ, ఆయిల్, గ్యాస్, రియల్టీ రంగాల్లో అమ్మకాలు కనిపించాయి. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.3 శాతం, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 0.5 శాతం పెరిగాయి.

## మరింత ఈజీగా పాసివ్ ఫండ్స్..

### రూల్స్ సులభతరం చేసిన సెబి



పాసివ్ మ్యూచువల్ ఫండ్స్‌కు సంబంధించిన రూల్స్‌ను సెబీ క్రమబద్ధీకరించింది. అంతేకాకుండా క్యాపిటల్ మార్కెట్‌లో వృద్ధిని ప్రోత్సహించే లక్ష్యంతో 17 సంస్కరణల శ్రేణిని సెబీ ఆమోదించింది. ఈ చర్యలు మార్కెట్ మధ్యవర్తులు, ప్రాథమిక మరియు ద్వితీయ మార్కెట్లు, మ్యూచువల్ ఫండ్ నిబంధనలు, ప్రత్యామ్నాయ పెట్టుబడులు, రుణాలు, హైబ్రిడ్ సాధనాలు, అలాగే నిఘా మరియు చట్టపరమైన విషయాలను కవర్ చేస్తాయి. అలాగే మ్యూచువల్ ఫండ్స్ లైట్ (ఎంఎఫ్) ఫ్రేమ్‌వర్క్?ను కూడా సెబీ ప్రకటించింది. మ్యూచువల్ ఫండ్స్‌ను ప్రమోట్ చేసే స్పాన్సర్లు ఈ సెగ్మెంట్‌లోకి ఈజీగా ఎంటర్ అవ్వడానికి రూల్స్‌ను సులభం చేసింది. ఎంఎఫ్ ఫ్రేమ్‌వర్క్ కింద మ్యూచువల్ ఫండ్ మార్కెట్‌లోకి ఎంట్రీ ఇచ్చే స్పాన్సర్ల నెట్‌వర్త్, లాభాలు, ట్రాక్ రికార్డ్ అర్హతను తగ్గించింది. అంతేకాకుండా ట్రస్టీల బాధ్యతలను కూడా సులభతరం చేసింది. పాసివ్ స్కీమ్స్‌కు సంబంధించి డిస్‌క్లోజర్, అప్రూవల్ ప్రాసెస్ అబ్లిగేషన్స్‌ను తగ్గించింది. పారదర్శక మార్కెట్ వాతావరణాన్ని పెంపొందించడానికి సెబీ ఈ నిర్ణయాలు తీసుకుంది.

## వినియోగదారులకు షాక్.. పెరిగిన కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర

ధరల మోతతో ఇబ్బంది పడుతున్న గ్యాస్ వినియోగదారులకు దేశీయ చమురు సంస్థలు మరోసారి షాక్ ఇచ్చాయి. వాణిజ్య అవసరాలకు వినియోగించే ఎల్పీజీ సిలిండర్ ధరను పెంచాయి. 19 కేజీల సిలిండర్‌పై ఏకంగా రూ.48.50 మేర పెరిగింది. ఈ మేరకు ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు మంగళవారం ఉదయం ప్రకటించాయి. పెరిగిన ధరలు నేటి నుంచి అంటే అక్టోబర్ 1 నుంచే అమల్లోకి రానున్నట్లు వెల్లడించాయి. ధరల పెంపు తర్వాత దేశ రాజధాని ఢిల్లీలో కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర రూ.1,691 నుంచి రూ.1740కి పెరిగింది. కోల్‌కతాలో రూ.1,802 నుంచి రూ.1,850.50కి, ముంబైలో రూ.1,644 నుంచి రూ.1,692.50కి, చెన్నైలో రూ.1,855 నుంచి రూ.1,903కి పెరిగాయి. స్థానిక పన్నుల ఆధారంగా రాష్ట్రాలను బట్టి ధరల్లో మార్పులు ఉంటాయి. కాగా అంతకుముందు సెప్టెంబర్ 1, ఆగస్టు 1న కూడా కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరలను కంపెనీలు పెంచాయి. ఇక 14.2 కేజీల గృహ వినియోగ సిలిండర్ ధరలో ఎలాంటి మార్పు లేదని, పాత ధరలే యథాతథంగా కొనసాగుతాయని చమురు కంపెనీలు స్పష్టం చేశాయి. ప్రతి నెల 1వ తేదీన ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ధరలను సవరిస్తుంటాయి. అందులో భాగంగా ఇవాళ కూడా సవరించిన ధరలను ప్రకటించాయి.

## ఎనిమిదో తేదీన టెక్నో స్పార్క్ 30సీ 5జీ లాంచింగ్

ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ టెక్నో తన టెక్నో స్పార్క్ 30సీ 5జీ ఫోన్ ను వచ్చే వారం భారత్ మార్కెట్లో ఆవిష్కరించనున్నది. 48మెగా పిక్సెల్ సోనీ కెమెరా విత్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్ డిస్ ప్లే కలిగి ఉంటుంది. ప్రస్తుతం గ్లోబల్ మార్కెట్లలో అందుబాటులో ఉన్న టెక్నో స్పార్క్ 30సీ ఫోన్ 6.67 అంగుళాల ఎల్‌సీడీ స్క్రీన్, 18వాట్ల వైర్డ్ చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తుంది. ఈ నెల ఎనిమిదో తేదీన టెక్నో స్పార్క్ 30సీ 5జీ ఫోన్ ఆవిష్కరిస్తారు. ఏఐ బ్యాక్డ్ కెమెరా యూనిట్‌తో వస్తున్న టెక్నో స్పార్క్ 30సీ 5జీ ఫోన్‌లో 48-మెగా పిక్సెల్ సోనీ సెన్సర్ ఉంటుంది. గ్లోబల్ మార్కెట్లలో టెక్నో స్పార్క్ 30, టెక్నో స్పార్క్ 30 ప్రో ఫోన్లతోపాటు టెక్నో స్పార్క్ 30సీ ఫోన్ కూడా ఆవిష్కరించారు. మ్యాజిక్ స్కిన్ 3.0, ఆర్బిట్ బ్లాక్, ఆర్బిట్ వైట్ కలర్ ఆప్షన్లలో లభిస్తుందీ ఫోన్. 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్ మద్దతుతో 6.67 అంగుళాల హెచ్డీం డిస్ ప్లేతో వస్తోంది. మీడియాటెక్ హెలియో జీ81 ఎస్వోసీ ప్రాసెసర్ తో పని చేస్తుంది. 4జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ, 6 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ, 4 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ, 8 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్లలో లభిస్తుంది. 18వాట్ల చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తోంది టెక్నో స్పార్క్ 30సీ ఫోన్. ఈ ఫోన్ 50-మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 8 -మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా కలిగి ఉంటుంది. బయో మెట్రిక్ అథంటికేషన్ కోసం సైడ్ మౌంటెడ్ ఫింగర్ ప్రింట్ సెన్సర్ కెమెరా ఉంటాయి.



## సెలెక్టెడ్ గ్లోబల్ మార్కెట్లలో మోటో జీ75 5జీ ఆవిష్కరణ..!

లెనోవో అనుబంధ మోటరోలాకు చెందిన మోటో జీ75 5జీ ఫోన్ సెలెక్టెడ్ ఇంటర్నేషనల్ మార్కెట్ల లో ఆవిష్కరించింది. 8 జీబీ ర్యామ్ తోపాటు స్నాప్ డ్రాగన్ 6 జెన్ 3 ప్రాసెసర్‌తో పని చేస్తుంది. 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు కార్నింగ్ గొరిల్లా గ్లాస్ 5 ప్రొటెక్షన్ స్క్రీన్‌తోపాటు 6.78 అంగుళాల డిస్ ప్లే ఉంటుంది. 50-మెగా పిక్సెల్ డ్యుయల్ రేర్ కెమెరా సెటప్‌తో వస్తుంది. వైర్డ్, వైర్ లెస్ చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ ఉంటది. త్వరలో భారత్ మార్కెట్లోకి రానున్నదీ ఫోన్. మోటో జీ75 5జీ ఫోన్ 8 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ సుమారు రూ.27 వేలు (299 యూరోలు) పలకుతుంది. ఆక్వా బ్లూ, చార్ కోల్ గ్రే, సుక్కులెంట్ గ్రీన్ కలర్ ఆప్షన్లలో లభిస్తుంది. లాటిన్ అమెరికా, ఆసియా -ఫసిపిక్ రీజియన్ పరిధిలోని సెలెక్టెడ్ మార్కెట్లలో లభిస్తుందీ ఫోన్. మోటో జీ75 5జీ ఫోన్ ఆండ్రాయిడ్ 14 ఓఎస్ వర్షన్ పై పని చేస్తుంది. 1000 నిట్స్ పీక్ బ్రైట్ నెస్, 240 హెర్ట్జ్ టచ్ శాంప్లింగ్ రేట్ కలిగి ఉండే మోటో జీ75 5జీ ఫోన్ 5ఎన్ఎం ఒక్టాకోర్ స్నాప్ డ్రాగన్ 6 జెన్ 3 ప్రాసెసర్‌తో పని చేస్తుంది. వర్చువల్‌గా ఫోన్ ర్యామ్ 16 జీబీ వరకూ, మైక్రో ఎస్డీ కార్డు సాయంతో ఒక టిగా బైట్ వరకూ స్టోరేజీ కెపా సిటీ పెంచుకోవచ్చు. మోటో జీ75 5జీ ఫోన్‌లో 50-మెగా పిక్సెల్ సోనీ లైట్యా 600 సెన్సర్ విత్ ఓఐఎస్, 8-మెగా పిక్సెల్ అల్ట్రా వైడ్ యాంగిల్ మాక్రో విజన్ సెన్సర్ కెమెరా, సెల్ఫీ లూ వీడియో కాల్స్ కోసం 16 మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటాయి. బ్లూటూత్ 5.4, జీపీఎస్, ఏ-జీపీఎస్,



ఎల్టీఈపీపీ, గ్లోనాస్, గెలిలియో, క్యూజడ్ఎస్ఎస్, ఎన్‌ఎఫ్ సీ, యూఎ స్బీ టైప్ సీ పోర్ట్ కనెక్టివిటీ ఉంటది. బయో మెట్రిక్ అథంటికేషన్ కోసం సైడ్ మౌంటెడ్ ఫింగర్ ప్రింట్ సెన్సర్ విత్ సపోర్ట్ ఫర్ ఫేస్ అన్ లాక్ ఫీచర్ ఉంటుంది. 30వాట్ల వైర్డ్, 15 వాట్ల వైర్ లెస్ చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తుందీ ఫోన్.

# రైతుల మేలు కోరేదే కాంగ్రెస్ పార్టీ : ఎమ్మెల్యే విజయ రమణ

• రైతుల అభ్యున్నతి సింగిల్ విండోల కృషి



**పెద్దపల్లి రూరల్ అక్టోబర్ 01 (నినాదం):**
మండల కేంద్రంలోని అప్పన్నపేట గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 129 వ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం సింగిల్ విండో చైర్మన్ చింతపండు సంపత్ అధ్యక్షతన నిర్వహించచిరు.అనంతరం మంగళవారం రోజున నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై మండలంలోని కనగర్తి గ్రామంలో ఆ ప్రాంత రైతుల అవసరాలకు అనుగుణంగా, నూతనంగా నిర్మించిన గోదాంను, తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ లిమిటెడ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావుతో కలిసి ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా విజయరమణ మాట్లాడుతూ, గత 10 సంరాల పాలనలో బి.ఆర్.ఎస్.ప్రభుత్వం రాష్ట్రాన్ని అధోగతి చేసిందని, పదేళ్ల పాలనలో రైతుల బాధలు పట్టించు కోలేదని అన్నారు. బి.ఆర్.ఎస్.పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేయాలని గుర్తుకు రాలేదా అని ఎమ్మెల్యే విజయరమణ ధ్వజమెత్తారు. చంద్రశేఖర రావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, కనీసం రైతులకు వడ్డీ మాఫీ చేసిన దాఖలాలు లేవన్నారు.ప్రస్తుతం బావ, బావమరుదులు రాష్ట్ర రైతులను తప్పు దోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ డిక్లరేషన్ సభలో స్పష్టంగా హామీ ఇచ్చిన ప్రకారం రూ,2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు.రాహుల్ గాంధీ,రేవంత్ రెడ్డి నాయకత్వంలో రెండు లక్షల రుణమాఫీ చేసి చూపించామని,కొన్ని సాంకేతిక కారణాల వల్ల అక్కడక్కడ రుణమాఫీ కానీ రైతులకు,త్వరలోనే రుణమాఫీ చేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉన్న 119 నియోజకవర్గాలలో ఎక్కడికైనా వచ్చి రుణమాఫీ కాలేదని నిరూపించే దమ్ము టిఆర్ఎస్ పార్టీకి ఉందా అని సవాల్ చేశారు.కేవలం కల్లబొల్లి మాటలతో కాలం గడిపే వారి మాటలు నమ్మవద్దని పేర్కొన్నారు.రానున్న వర్షాకాలం పంటకు రూ,500 రూపాల బోనస్ ఇచ్చి తీరుతామని పేర్కొన్నారు.గతంలో రైతుల వద్ద వడ్లు కొనుగోలు చేసి అనేక ఇబ్బందులు పెట్టి,కటింగ్ లు పెట్టిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీ దేనాని ఎమ్మెల్యే విజయ రమణ అన్నారు.రైతులు కష్టపడి పండించిన ధాన్యానికి కమిషన్లకు కక్కుర్తి పడిన ప్రభుత్వం మీది అని పేర్కొన్నారు.ప్రస్తుతం ఒక్క కిలో కూడా కటింగ్ చేయకుండా రైతుల వడ్లు కొనుగోలు చేస్తున్నామని, రైతులు కొనుగోలు కేంద్రాలలో విక్రయించిన ఐదు రోజుల్లోనే తమ బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ అవుతున్నాయని పేర్కొన్నారు. రైతులను మోసం చేసే పార్టీ తమది కాదని రైతన్నలను రాజును చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు.రానున్న రోజుల్లో రైతులు ఏ పంట పండించిన కొనుగోలు చేస్తామని, సన్నరకం,దొడ్డురకం అంటూ వంకలు పెట్టే ప్రభుత్వం కాదని పేర్కొన్నారు. రైతు కూలీలకు సైతం రైతులకు అందించే విధంగానే నెలకు రూ,1000 రూల చొప్పున సంవత్స రానికి రూ,12 వేలు అందిస్తామని పేర్కొన్నారు.నిండు అసెంబ్లీలో ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు ప్రతి సవాలు చేసిన వ్యక్తినని తాను అసెంబ్లీలో మాట్లాడినప్పుడు,ఏ ఒక్క ప్రతిపక్ష ఎమ్మెల్యే సమాధానం చెప్పలేదని తాను ఉన్నదే రైతుల ప్రజల సేవ చేసేందుకుకనీ ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్లు అధికారులు,ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు మాజీ జడ్పిటిసి బండారు రామ్మూర్తి, సందెనవేనా రాజేందర్,ఏద్దల్లి శంకర్,మార్కెట్ వైస్ చైర్మన్ మల్లారెడ్డి,గ్రామాల రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సుఖ వ్యాధులు, ఎయిడ్స్‌పై అవగాహన



**పెద్దపల్లి, అక్టోబర్ 1,(నినాదం న్యూస్):**
రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో, ఇంటెన్సిఫైడ్ ఐ.ఇ.సి.క్యాంపెయిన్ లో భాగంగా రాగినేడు పి.హెచ్.సి.పరిధిలోని ఇందిరానగర్ డీసెంట్ ఫంక్షన్ హాల్ లో మంగళవారం ఆరోగ్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో సుఖ వ్యాధులు,హెచ్.ఐ.వి. పై అవగాహన కల్పిస్తూ వివిధ పరీక్షలతో పాటు హెచ్.ఐ.వి.స్క్రీనింగ్ పరీక్షలు కూడా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ హాస్పిటల్ ఐ.సి.టి.సి.కౌన్సిలర్ జి శంకర్,స్థానిక ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఎమ్.ఎల్.హెచ్.పి.నవ్య,ఎ.ఎన్.ఎమ్. శైలజ,ఆశ రేణుక డీసెంట్ ఫంక్షన్ హాల్ యజమానులు,పట్టణప్రజలు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన జడ్జి దుర్గం గణేష్

**సుల్తానాబాద్, అక్టోబర్ 01 (నినాదం న్యూస్):**



అంగన్వాడి కేంద్రాన్ని జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ సందర్శించారు. మంగళవారం సుల్తా నాబాద్ మండల కేంద్రంలోని మార్కండేయ కాల నీ అంగన్వాడి కేంద్రాన్నిమండల్ లీగల్ సర్వీస్ కమిటీ అధ్యక్షులు,జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ సందర్శించారు. గాంధీ జయంతి పురస్క రించుకుని అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు పం డ్లు పంపిణీ చేశారు.అనంతరం పిల్లలకు గర్భిణీ స్త్రీలకు కేంద్రం నుండి రాష్ట్రం నుండి వచ్చే సరు కులు ఇస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకు న్నారు,గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందజేయా లని,పిల్లల ఆరోగ్యరీత్యా టైంకు టీకాలు ఇవ్వా లని,పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలి చెప్పారు ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షు లు పడాల శ్రీరాములు,జోగుల రమేష్, పబ్బతి లక్ష్మీకాంతరెడ్డి, మేకల తిరపతి రెడ్డి,సత్యనారా యణ ,అంబాల రాజు,అంగన్వాడి సెంటర్ శ్రీ లత తదితరులు పాల్గొన్నారు.

## షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలి

• ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి
• మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్
• పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించిన బిఆర్ఎస్ నాయకులు



**పెద్దపల్లి, అక్టోబర్ 01(నినాదం న్యూస్):**
ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ కానీ రైతులందరికీ తక్షణమే వర్తింపజేయాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మంగళవారం రుణ మాఫీ కాని రైతులతో కలిసి పెద్దపల్లి రిలయెన్స్ పెట్రోల్ బంకు నుండి ర్యాలీగా వెళ్లి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం మాజీ మంత్రి కొప్పుల మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో 1,52184మంది రైతులుంటే కేవలం 51,393మందికి రుణ మాఫీ చేసి మిగతా వారికి ఆంక్షలు పెడుతున్నారని మండి పడ్డారు. కేసీఆర్ ప్రభుత్వ హయంలో రైతులందరికీ ఎన్నో పథకాలు అమలు చేసామని గుర్తుచేశారు.9నెలలు గడుస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇంత వరకూ చీమ కట్టినట్టు లేదని ఎద్దేవాచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో ఉందన్నారు. తక్షణమే రైతులందరికీ రుణమాఫీ, రైతు భరోసా ఎలాంటి షరతులు లేకుండా చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు రామగుండం మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, పుట్ట మధుకర్, దాసరి మనోహర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రఘువీర్ సింగ్, దాసరి ఉష, పాల్గొన్నారు

## వయోవృద్ధులకు గుర్తింపు కార్డులు

**-అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ 01( నినాదం న్యూస్) :**
జిల్లాలోని వయోవృద్ధులకు వయోవృద్ధులకు గుర్తింపు కార్డులివ్వాలని జిల్లా కలెక్టర్ కోయశ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ అరుణ శ్రీ పాల్గొన్నారు.వయో వృద్ధులను జిల్లా కలెక్టర్ సన్మానించారు. చట్టాలలో చేయవలసిన మార్పులు, సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో పాల్గొన్న వృద్ధులు తమ అభిప్రాయాలను కలెక్టర్ కు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం పరిధిలోని వృద్ధుల సమస్యలను పూర్తిగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇతర సమస్యలపై ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. వయో వృద్ధులు తమ అనుభవాలను దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగం పనితీరు పట్ల సలహాలు ఇవ్వాలన్నారు. సానుకూల దృక్పథంతో తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. సీనియర్ సిటిజన్స్ సంరక్షణ చట్టంపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, వయోవృద్ధులు, వృద్ధుల ఆశ్రమాల నిర్వాహకులు, పాల్గొన్నారు.

# బిరుదు ఆశయ సాధనకు కృషి చేయాలి

• పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు
• స్వర్గీయ బిరుదు రాజమల్లు 74వ జయంతి వేడుకలు
• పారిశుద్ధ్య సిబ్బందికి దుస్తుల పంపిణీ



**సుల్తానాబాద్, అక్టోబర్ 01 (నినాదం న్యూస్):**
మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ బిరుదు రాజమల్లు ఆ శయ సాధనకు కృషి చేయాలనిపెద్దపల్లి ఎమ్మె ల్యే చింతకుంట విజయరమణారావు పిలుపుని చ్చారు.మంగళవారం మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ బిరుదురాజమల్లు74 వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని బిరుదు నివాసం లోవారి కుటుంబసభ్యులతో కలిసివారిచిత్రపటానికి పూ లమాలలు వేసి నివాళు లుఅర్పించారు.జయం తి సందర్భంగా 55 మంది మున్సిపల్ పారిశు ద్ధ్య సిబ్బందికి దుస్తులు,చీరలు వారి కుటుంబ సభ్యులతోకలిసిపంపిణీ చేశారు.ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూసుదీర్ఘకాలం పాటు ప్రజలకు సేవలు అందించిన బిరుదు విగ్రహాన్ని మండల కేంద్రంలోని పూసాల రోడ్డులో ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు.మొదటి వర్ధంతి వ రకు విగ్రహాన్ని ఆవిష్కరించడం జరుగుతుంద న్నారు. ఎల్ఎంబి బ్యాంకు చైర్మన్ గా,సర్పంచ్ గా,ఎంపీపీగా,ఎమ్మెల్యేగా,జిల్లా తెలుగుదేశం పా ర్టీ అధ్యక్షునిగా రాజమల్లు సేవలందించి ప్రజల హృదయంలో చెరగని ముద్ర వేశారని అన్నారు. ఆయన ఆశయాలసాధన కోసంకృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాజమల్లు స తీమణి బిరుదు సుశీల,బిరుదు కుటుంబ సభ్యు లు, మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజ మల్లు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కాం గ్రెస్ సీనియర్ నాయకులు, పెద్దపల్లి మార్కెట్ క మిటీ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప, కౌన్సిలర్లు, ప లువురు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొ న్నారు.

# తెలంగాణ రైతంగాన్ని నిలువునా ముంచిన కాంగ్రెస్

• సమస్యను పక్కదారి పట్టేందుకే హైడ్రా డ్రామా
• రెండో విడత సభ్యత్వ నమోదు
• సమావేశంలో బిజెపి నేత దుగ్యాల




**పెద్దపల్లి,అక్టోబర్ 01(నినాదం న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కరెంటు కష్టాలు తీరుతాయని ప్రగల్భాలు పలికిన రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే తెలంగాణ రైతులను నిలువునా ముంచు తున్నాడని, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ ధ్వజమెత్తారు.రెండో విడత సభ్యత్వ నమోదులో భాగంగా మంగళవారం జిల్లా కార్యాలయంలో సభ్యత నమోదుపై సమీక్షా సమావేశం నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ,అధికారంలోకి రాగానే రైతు రుణమాఫీ,24 గంటల కరెంటు ఇస్తామని చెప్పిన హామీలు మాటలకే పరిమిత అయ్యాయి.ఆరు గ్యారెంటీలు అటకెక్కాయని దుయ్య బట్టారు.ఇచ్చిన హామీలను అమలు చేయలేక హైడ్రా డ్రామాకు తెరలేపారని విరుచుకుపడ్డారు.తెలంగాణా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు కాంగ్రెస్ పార్టీని వదలబోమని దుగ్యాల అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 20 వేల సభ్యత్వ నమోదు పూర్తయ్యిందని, రెండో విడతలో మరో 30వేల సభ్యత్వాన్ని నమోదు చేయబోతున్నట్లు ప్రదీప్ కుమార్ తెలిపారు.దేశ ప్రధాని నరేంద్రమోదీ తీసుకుంటున్న సాహసోపేతమైన నిర్ణయాలు విశ్వవ్యాప్తంగా ఉన్న యువతను ఆకట్టుకుంటున్నాయని, దీంతో సభ్యత్వ నమోదులో యువత పెద్దమొత్తంలో ఉత్సాహంగా పాల్గొంటున్నారని ఆయన పేర్కొన్నారు.గత సభ్యత్వం కంటే మరింత ఎక్కువ మంది సభ్యులను చేర్చి రికార్డు సృష్టించబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి సోగాల కుమార్,జిల్లా అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి,రామగుండం నియోజకవర్గ ఇంచార్జీ కందుల సంధ్యారాణి,సోమారపు లావన్య, సభ్యత్వ నమోదు నియోజకవర్గం ఇంచార్జీ ఆరుముల్ల పోషం,క్యాతం వెంకటరమణ,పోల్సాని సంపత్ రావు, వివిధ మండలాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ పండుగ మన సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక



**పెద్దపల్లి, అక్టోబర్ 01(నినాదం న్యూస్):**
పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో మంగళవారం ముందస్తు బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి.ఈ సందర్భంగా విద్యార్థినిలు రంగు రంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలు అందరినీ ఆకర్షించాయి.ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల కరస్పాండెంట్ అల్లెంకి రజనీ,శ్రీనివాస్ మాట్లాడుతూ,గత కొన్ని శతాబ్దాలుగా జరుపుకుంటున్న బతుకమ్మ పండగ అనేది మన తెలంగాణ సంస్కృతికి ప్రతీక అన్నారు.ఎంగిలి పూల బతుకమ్మతో మొదలుకొని సద్దుల బతుకమ్మ వరకు ఇలా తొమ్మిది రోజుల పాటు తొమ్మిది రకాలుగా బతుకమ్మని పూజిస్తారు.ఈ పండగ అనేది వర్షాకాలపు చివరిలో, శీతాకాలపు తొలి రోజులలో వస్తుంది. తీరొక్క పూలు విరివిగా దొరికే తంగేడు,గునుగు,బంతి,చామంతి తదితర పూలని తెంపి బతుకమ్మలు పేర్చి మహిళలంతా వాటి చుట్టూ చేరి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ లయబద్ధంగా ఆడుతూ పాడుకునే పాటల్లో మహిళలు తమ కష్ట సుఖాలు,ప్రేమ,స్నేహం, బంధుత్వం,ఆప్యాయతలు,భక్తి అన్నీ వ్యక్తపరుస్తారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక ఈ బతుకమ్మ పండుగని కొనియాడారు.మహిళలు ప్రకృతి సౌందర్యాన్ని అద్భుతమయిన రంగురంగుల పువ్వులతో కీర్తిస్తూ బతుకమ్మ పండుగను జరుపుకుంటారని తెలిపారు.పాఠశాల విద్యార్థినీలు,ఉపాధ్యాయినీలతో కలిసి లయబద్ధంగా బతుకమ్మ ఆడి అందరినీ ఉత్సాహపరిచారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మరియు ప్రత్యేక అతిథి కళాకారిణి, సామాజిక కార్యకర్త రజితా,పవిత్రన్ లు విద్యార్థినీ విద్యార్థులకు, ఉపాధ్యాయ బృందానికి,పోషకులు ముందస్తు దసరా శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్,రజియుద్దీన్,ఉపాధ్యాయ బృందం,విద్యార్థినీ విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రుల్లో మెరుగుపడిన వైద్య సేవలు



**పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ 01( నినాదం న్యూస్):**
జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు మెరుగుపడ్డాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. పెద్దపల్లి మాతా శిశు సంరక్షణ కేంద్రంలో మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష విలేకరులతో మాట్లాడారు. పెద్దపల్లి ఎంసీహెచ్లో ఒక్క నెలలోనే 203 ప్రసవాలు జరిగాయని తెలిపారు. గత ఆరు నెలల కాలంలో సుమారు 130 ప్రసవాలు జరగగా, ఆగస్టు నెల 198 , సెప్టెంబర్ మాసంలో 203 జరిగాయన్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఆర్థోపెడిక్ సంబంధించి 39 మేజర్ సర్జరీలు జరిగాయ న్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ ప్రసవాల సంఖ్య పెంచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రైవేటు లో రూ.3 వేలు విలువ గల టిఫ్ఫా స్కాన్ సేవలు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా అందిస్తున్నామని చెప్పారు.ఓపి అధికంగా వస్తున్న నేపథ్యంలో ప్రజలకు అసౌకర్యం కలగకుండా ప్రత్యేక రిసెప్షన్ కేంద్రం ఏర్పాటు చేశామన్నారు. గైనిక్ సేవలే గాకుండా ఇతర విభాగాలను బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. డెంటల్ సర్జరీలు జరుగుతున్నాయని, త్వరలో కంటి ఆపరేషన్స్ నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రతి విభాగంలో అవసరమైన మేర వైద్యులు అందుబాటులో ఉన్నారన్నారు.ప్రైవేటు ఆసుపత్రి లో జరిగిన డెలివరీ లకు కూడా ఫొటొథెరపి యూనిట్ ద్వారా చికిత్స చేస్తున్నామని ,ఇది మన పని తీరుకు నిదర్శనమన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే సూపరింటెండెంట్ ను సంప్రదించి పరిష్కరించుకోవాలని సూచించారు .ప్రభుత్వ హాస్పిటల్ కి వచ్చే ఆర్థిక స్థోమత ఉన్న పేషంట్లు డబ్బులు చెల్లించి సాధారణ, మరియు ఏసీ గదులు తీసుకోవచ్చని తెలిపారు.జిల్లా హాస్పిటల్ లో డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ ద్వారా పుట్టిన పిల్లల్లో ఏదైనా లోపాలు ఉంటే చికిత్స అందించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు.ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా హాస్పిటల్ సూపరింటెండెంట్ శ్రీధర్ ,డీఎంహెచ్వో ప్రమోద్ కుమార్ , ఆర్ఎంవో రవీందర్,ఆసుపత్రి వైద్యులు ,సిబ్బంది పాల్గొన్నారు

## ఉత్తమ్‌కుమార్ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే



**పెద్దపల్లి రూరల్ అక్టోబర్ 01( నినాదం):**
ఇటీవలే రాష్ట్ర నీటి పారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తమ రెడ్డి పరమ పదించడంతో, మంగళవారం పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ హైదారాబాద్ లోని ఉత్తంకుమార్ రెడ్డి నివాసంలో కలిసి పరామర్శించారు.పురుషోత్తం రెడ్డి మృతికి ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ,ఆయన చిత్ర పటానికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు.

## తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

**-కాకతీయ పాఠశాలలో ముందస్తుగా సంబరాలు**



**మంథని అక్టోబర్ 1 (నినాదం న్యూస్):**
తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ అని కాకతీయ పాఠశాల ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి అన్నారు. మంగళవారం ముందస్తుగా బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినిలు ఉపాధ్యాయునిలు వివిధ రకాల పువ్వులతో బతుకమ్మను పేర్చి బతుకమ్మ పాటలతో అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ ఆడపడుచులంతా అనుబంధాలను గుర్తు చేస్తూ ప్రకృతిని ఆరాధిస్తూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను చాటి చెప్పే తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ పండుగ అన్నారు. ప్రపంచంలో ప్రతి దైవాన్ని పూలతో పూజిస్తే ఆ పువ్వులనే పూజించే అరుదైన పండుగ మన తెలంగాణ పండుగ బతుకమ్మ పండుగ అని అదేవిధంగా పోషకులకు విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులకు అందరికీ బతకమ్మ పండుగ శుభాకాంక్షలు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు విద్యార్థినీలు, ఉపాధ్యాయులు పోషకులు పాల్గొన్నారు.

## భోజనం బాగుంటుందా..!

**-వసతి గృహాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్01( నినాదం న్యూస్):**
హాస్టల్లో భోజనం బాగుంటుందా.. అంటూ జిల్లా కలెక్టర్ విద్యార్థులను ప్రశ్నించారు. పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని రంగంపల్లి లో ఉన్న బీసీ బాలుర కళాశాల వసతి గృహాన్ని సోమవారం రాత్రి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహంలో సౌకర్యాలు విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత పై ఆరా తీశారు. హాస్టల్ లో వార్డెన్ అందుబాటులో ఉంటున్నారా అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య సమస్యలు, పారిశుధ్యం, స్టడి అవర్స్ గురించి విద్యార్థులతో ముచ్చటించారు.

## పట్టభద్రులంతా ఓటరు నమోదు చేసుకోవాలి

**-టిఎంసి మెంబర్, డాక్టర్ రాజ్‌కుమార్**

**మంథని అక్టోబర్ 1 (నినాదం న్యూస్):**



కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్ నిజామాబాద్ పట్టభద్రుల ఎం.ఎల్.సి ఎన్నికలలో పాల్గొనే పట్టభద్రులంతా ఓటరు నమోదు చేసుకోవాలని తెలంగాణ మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ బండారి రాజ్ కుమార్ కోరారు. మంథని ప్రెస్ క్లబ్ లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాము ఇటీవల నూతనంగా తెలంగాణ గ్రాడ్యుయేట్స్ ఫోరమ్ ఏర్పాటు చేశామని ఇందులో భాగంగా నాలుగు జిల్లాలలో కలిపి 42 నియోజకవర్గాలలో 42 మంది కో ఆర్డినేటర్లను నియమించి ఓటరు నమోదుకు విస్తృత ప్రయత్నాలు చేస్తున్నామని అన్నారు . పట్టభద్రుల ఎమ్మెల్సీ పరిధిలో ఐదు లక్షల ఓటర్ల నమోదే లక్ష్యంగా విస్తృతంగా పర్యటిస్తూ తీవ్ర కృషి చేస్తున్నామని ఆయన అన్నారు.

# ప్రపంచాన్ని మార్చే అత్యంత శక్తివంతమైన సాధనం విద్య

**మహిళా సాధికారత కోసం మలబార్ నేషనల్ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్ - 21000 మంది బాలికలకు స్కాలర్‌షిప్స్ ప్రకటించిన మలబార్ గ్రూప్**

**ముంబై, (నినాదం న్యూస్) ::** ప్రముఖ భారత వ్యాపార సంస్థ, విభిన్న వ్యాపారాల సమ్మేళనం, మలబార్ గోల్డ్, డైమండ్స్ యొక్క మాతృ సంస్థ మలబార్ గ్రూప్, ముంబైలోని BKCలోని భారత్ డైమండ్ బోర్స్‌లో జరిగిన కార్యక్రమంలో, 2024 సంవత్సరానికి తమ జాతీయ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్‌ను ప్రకటించింది. మలబార్ గ్రూప్ యొక్క ప్రధాన సామాజిక సేవ కార్యక్రమాల్లో 'మలబార్ నేషనల్ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్' సాధించిన ఒక ముఖ్యమైన మైలురాయిని ఈ ప్రకటన సూచిస్తుంది, ఈ ప్రోగ్రాం బాలికల విద్యకు మద్దతు ఇవ్వడంలో మలబార్ గ్రూపు యొక్క నిబద్ధతను నొక్కి చెబుతుంది. ఈ కార్యక్రమాన్ని కేంద్ర వాణిజ్య మరియు పరిశ్రమల శాఖామాత్యులు మంత్రి పీయూష్ గోయల్ ప్రారంభించారు. మలబార్ గ్రూప్ యొక్క అగ్ర నాయకత్వం ఎం.పి.అహమ్మద్, (ఛైర్మన్ - మలబార్ గ్రూప్), అషెర్ ఓ (ఎం.డి - ఇండియా ఆపరేషన్స్ - మలబార్ గ్రూప్), అబ్దుల్ సలామ్ కె.పి (వైస్-ఛైర్మన్ - మలబార్ గ్రూప్), నిషాద్ ఎ.కె (ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, మలబార్ గ్రూప్) షౌనక్ పారిఖ్ (డైరెక్టర్, మహేంద్ర బ్రదర్స్) మొదలగు వారి సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ ఏడాది భారతదేశ వ్యాప్తంగా 21,000 మంది బాలికల విద్యకు మద్దతుగా 16 కోట్ల రూపాయలను కేటాయించారు. మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి.అహమ్మద్ ఈ కార్యక్రమం గురించి మాట్లాడుతూ, "ఈ ప్రపంచాన్ని మార్చే అత్యంత శక్తివంతమైన సాధనం విద్య. విద్యావకాశాలను విస్తృతం చేయడం, జీవితాలను మార్చడం అనే మలబార్ గ్రూప్ యొక్క బలమైన నమ్మకానికి ప్రత్యక్ష నిదర్శనం మా స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్. సమాజంలో యువతులకు ఉన్న అడ్డంకులను తొలగించడానికి మేము కట్టుబడి ఉన్నాము, తద్వారా వారు తమ విద్యావకాశాలను మెరుగుపరుచుకుని, తమ ఆకాంక్షలను నెరవేర్చుకుంటారు మరియు సమాజానికి అర్థవంతంగా ఉపయోగపడతారు. మలబార్ గ్రూప్ ప్రారంభించినప్పటి నుండి, తమ సామాజిక సంక్షేమ కార్యకలాపాల ద్వారా సమ్మిళిత వృద్ధికి బలమైన నిబద్ధతను ప్రదర్శించింది. ఈ ప్రయత్నాలను రూపొందించడానికి మరియు




విస్తరించడానికి, 1999 సంవత్సరంలో మలబార్ ఛారిటబుల్ ట్రస్ట్ ప్రారంభించబడింది. మలబార్ గ్రూపు లాభాలలో 5% విద్య, ఆరోగ్య సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ మరియు పేదరిక నిర్మూలన వంటి సామాజిక సేవా కార్యక్రమాలకు కేటాయిస్తుంది. ముఖ్యంగా సమాజంలో అట్టడుగు వర్గాల సాధికారతపై ప్రత్యేక దృష్టి సారించింది. 2007లో ప్రారంభించబడిన 'మలబార్ నేషనల్ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్' మలబార్ గ్రూపు సామాజిక సేవా కార్యక్రమాల్లో ఒక ముఖ్య చొరవగా నిలుస్తుంది. ఇప్పటి వరకు, భారతదేశ వ్యాప్తంగా 95,000 మందికి పైబడి బాలికలకు ఆర్థిక సహాయం అందించడం ద్వారా ఈ కార్యక్రమంలో ?60 కోట్ల రూపాయలు వెచ్చించారు. బాలికల విద్యపై దృష్టి సారించడం ద్వారా, కేవలం వ్యక్తులను మాత్రమే కాకుండా మొత్తం సమాజాన్ని ప్రగతి పథంలో నడిపించమే లక్ష్యంగా పనిచేస్తుంది, భావితరాలకు సామాజిక మరియు ఆర్థిక పురోగతికి సాధనాలు ఉండేలా కృషి చేస్తుంది. సమాజంలోని అట్టడుగు వర్గాలకు చేయూత ఇచ్చే లక్ష్యంతో మలబార్ గ్రూప్ యొక్క సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా వెనుకబడిన వర్గాలకు వైద్య సహాయం, గృహ నిర్మాణానికి మద్దతు ఇవ్వడం మరియు నిరుపేద మహిళల వివాహాలకు ఆర్థిక సహాయం అందించబడుతుంది. ఇప్పటి వరకు, మలబార్ గ్రూప్ వివిధ సామాజిక సేవా కార్యక్రమాలలో 263 కోట్ల రూపాయలకు పైగా ఖర్చు పెట్టింది, ఇది స్థిరమైన అభివృద్ధికి గ్రూప్ నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.

విద్య మరియు ఆకలి లేని ప్రపంచం వంటి ప్రభావవంతమైన కార్యక్రమాలపై మలబార్ గ్రూప్ నిరంతరం దృష్టి సారిస్తుంది. అట్టడుగు వర్గాలకు సాధికారత కల్పించడం మరియు సాధ్యమైనంత వరకు అన్ని విధాలుగా మద్దతు ఇచ్చినప్పుడే స్థిరమైన వృద్ధి సాధ్యమవుతుందని సంస్థ నమ్ముతుంది. మలబార్ గ్రూప్ వ్యాపార మరియు సామాజిక బాధ్యతలు రెండింటినీ అంకితభావంతో విస్తరింపజేయడం కొనసాగిస్తుంది, భవిష్యత్తులో చేసే అన్ని ప్రయత్నాలకు ఇది కీలకం.

## కార్యాలయం బోర్డ్ గిట్లనేనా




ఇంటి లక్షణం పందిరి చెబుతుందనేది సామెత. మంథని సిడిపిఓ కార్యాలయం బోర్డు చూస్తే ఎవరైనా విస్మయం చెందాల్సిందే. ఫ్లెక్సీ చినిగిపోయి ఎప్పుడు ఊడుతుందో అన్నట్లుగా ఉంది. ఇన్చార్జ్ సి.డి.పి.ఓ, సిబ్బంది ఇదేమి పట్టించుకోవడం లేదు. - (కొట్టె రవీందర్, పెద్దపల్లి ప్రతినిధి, నినాదం న్యూస్):

# రాష్ట్ర రాజధానిలో కూల్చివేతలు

**కోరుట్లలో ఇష్ట రాజ్యాంగ కట్టడాలు - కోరుట్ల ఎమ్మెల్యే డా. సంజయ్**



**కోరుట్ల అక్టోబర్ 01(నినాదం, న్యూస్):** కోరుట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మాట్లా డుతూ నిన్న మొన్న రెండు రోజులు హైడ్రా చుట్టూ తిరిగాను అక్కడేమో వాటిని కూల్చేస్తు న్నారు మన కోరుట్ల నియోజక వర్గంలో పర్మిషన్ లేకుండా కాంగ్రెస్ నాయకులు నిర్మాణాలు చేపడుతున్నారన్నారు. మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు గారి హయంలో మెట్పల్లి పాత బస్టాండ్ ఏరియా అభివృద్ధి చేస్తే, అక్కడ బస్టాండ్ కడతామని మొదలు పెట్టారని.

కోరుట్ల పట్టణంలో మాజీ మంత్రి రత్నాకర్ రావు గారి విగ్రహం పెట్టడానికి మున్సిపల్‌లో మేమందరం ఒప్పుకున్న కల్లూర్ రోడ్డులో మొదలు పెట్టారని, కానీ ప్రజలు అభ్యంతరం తెలపడంతో ఇప్పుడేమో వెటర్నరీ కాలేజ్ వద్ద మొదలుపెట్టారన్నారు. కోరుట్ల మున్సిపల్ కార్మికులకు గత మూడు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని, రోడ్లు అధ్వానంగా మారాయని, మొన్న కురిసిన వర్షాలకు గుంతలు గుంతలుగా ఏర్పడ్డాయని, వాటిని బాగుచేసేందుకు మున్సి పల్‌లో నిధులు లేవు కానీ విగ్రహ నిర్మాణానికి నిధులెక్కడి నుండి వచ్చాయని ఆయన ప్రశ్నిం చారు. ఇటువంటి క్లిష్ట పరిస్థితిలో మున్సి పల్ నుండి రత్నాకర్ రావు గారి విగ్రహానికి 21 లక్షలు పెట్టడం చాలా బాధాకరమని, అంతే కాకుండా కేవలం కాంగ్రెస్ కౌన్సిలర్లకు సంబంధించిన వార్డులకు మాత్రమే 35 లక్షల రూపాయల ప్రతిపాదనలు పెట్టడం అమాను షమన్నారు.

రత్నాకర్ రావు గారి విగ్రహం పెట్టడానికి కావాలంటే వారిపై గౌరవంతో నేను నా స్వంత డబ్బులు డొనేట్ చేస్తానని, మున్సి పల్ డబ్బుల ఖర్చు పెట్టొద్దని కోరారు. మన నియోజకర్గంలో ఎక్కడ చూసిన కాంగ్రెస్ నాయకుల ఆరాచకాలు ఎక్కువయ్యాయని. మెట్పెల్లి పాత బస్టాండ్‌లో షెడ్ నిర్మాణం బస్టాండ్ నిర్మాణం వెంటనే ఆపేయాలని కోరారు. వ్యవస్థలను పాడుచేయొద్దని అన్ని డిపార్ట్మెంట్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై వెంటనే కలెక్టర్ స్పందించాలని కోరారు. అధికారులందరు రూల్స్ పాటించాలని మొన్నటికి మొన్న ఆంధ్రప్రదేశ్ డిజిపి సస్పెండ్ అయిన విషయాన్ని మర్చిపోవద్దన్నారు. రాష్ట్రాన్ని కాంగ్రెస్ భ్రష్టు పట్టిస్తుందన్నారు.

# పట్టభద్రుడికి బాసటగా నిలిచేందుకే రాజకీయాల్లోకి

- నిరుద్యోగ సమస్యలపై నిరంతరం పోరాడుతా
- గజ్వేల్ పట్టణంలో ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి విస్తృత ప్రచారం



**కరీంనగర్, అక్టోబర్ 1(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులకు బాసటగా నిలిచేందుకే రానున్న పట్టభద్రులు ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు కరీంనగర్, అదిలా బాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎన్నికల్లో ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్లు ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలో విస్తృతంగా పర్యటించి పలు ప్రైవేటు ప్రభుత్వ కళాశాల బృందంతో సమావేశం నిర్వహించి తనకు మద్దతు పలకాలని కోరారు అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎమ్మెల్సీగా గెలిచిన నాయకులు పట్టభద్రుల సమస్యలను విస్మరించి పూర్తిగా రాజకీయాలకే సమయం కేటాయించారని అన్నారు. రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనను గెలిపిస్తే ఉద్యోగ నిరుద్యోగ సమస్యలపై మండలిలో గలమెత్తుతానని అన్నారు. విద్యారంగ సమస్యలపై తనకు పూర్తిస్థాయిలో అవగాహన ఉందని వెల్లడించారు. ప్రతి ఒక్క పట్టభద్రుడు నవంబర్ 6 లోపు తమ ఓటును నమోదు చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో కేవలం 1లక్ష 97 వేలు మాత్రమే ఓటును నమోదు చేసుజకున్నారని కేవలం 1 లక్ష 7 వేలు మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. ఈసారి ఎక్కువ మొత్తంలో సభ్యత్వ నమోదు చేపట్టాలని ఉమ్మడి నాలుగు జిల్లాల వ్యాప్తంగా పర్యటిస్తూ ఓటు నమోదు పై అవగాహన కల్పిస్తున్నట్లు వెల్లడించారు. గజ్వేల్ పట్టణంలో డాక్టర్స్ ని అడ్వకేట్స్ ని ఉద్యోగులను నిరుద్యోగులను పట్టబద్దులను సుమారు 2000 మందిని కలిసి ఓటు సభ్యత్వ నమోదుపై అవగాహన కల్పించినట్లు వెల్లడించారు.

# నిన్నెవరూ మ్యాచ్ చేయలేరు అన్‌మ్యాచ్‌బుల్

## రామ్‌చరణ్‌కు సమంత కితాబు



హీరో రామ్‌చరణ్ నటిస్తున్న గేమ్ ఛేంజర్ నుంచి తాజాగా 'రా మచ్చా మచ్చా' అంటూ రెండో పాట విడుదలైంది. ఈ పాట ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. ఈ క్రమంలో పాటలో రామ్‌చరణ్ డ్యాన్స్‌పై ఉపాసన, సమంతలు ప్రశంసలు కురిపించారు. రామ్‌చరణ్ తన పాటను షేర్ చేస్తూ.. 'ఈ భారీ పాటను నేను ఆనందించినట్లు.. మీరూ ఆనందిస్తు న్నారని ఆశిస్తున్నా' అని రాశారు. ఈ పోస్ట్‌పై ఉపాసన స్పందిస్తూ.. మిస్టర్ సీ.. మీ డ్యాన్స్‌తో హై ఓల్టేజ్ పుట్టించారని రిప్లై ఇచ్చారు. ఇక, సమంత స్పందిస్తూ.. నిన్నెవరూ మ్యాచ్ చేయలేరు అంటూ.. 'అన్‌మ్యాచ్‌బుల్' అని పేర్కొన్నారు. దాని కింద ఫార్మల్ ప్యాంట్, షర్ట్ ధరించి ఎవరు ఇలా డ్యాన్స్ చేయగలరు.. అంటూ రాసుకొచ్చారు. ఇదిలాఉండగా..

రామ్‌చరణ్ కథానాయకుడిగా, శంకర్ దర్శకత్వంలో 'గేమ్‌ఛేంజర్' తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. తాజాగా ఈ చిత్రంలోని' రా మచ్చా మచ్చా' పాటని సోమవారం విడుదల చేశారు. ఈ పాటకి తమన్ స్వరాలు సమకూర్చగా, అనంత శ్రీరామ్ సాహిత్యం అందించారు. నకాశ్ అజీజ్ ఆలపించారు. ఈ సినిమా క్రిస్మస్ సందర్భంగా పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ చిత్రంలో రామ్‌చరణ్‌తో కియారా అద్వానీ, అంజలి, ఎస్‌జే సూర్య, శ్రీకాంత్, జయరామ్, నవీన్‌చంద్ర, ప్రకాశ్‌రాజ్‌తో పాటు పలువురు కీలక ప్రాతల్లో నటిస్తున్నారు.



# ఆ లెజండరీల గురించి నా పిల్లలకు చెబుతా

## నటి శోభితా ధూళిపాళ్ల ఆసక్తికర పోస్ట్

నినాదం సినిమా



శోభిత ధూళిపాళ్ల. పేరుకి తెలిగింటి ముద్దుగుమ్మే కానీ హవా నడిపించేది మాత్రం బాలీవుడ్‌లో. అద్భుతమైన కథల ఎంపికతో పాటు తనదైన నటన శైలితో శోభిత తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందారు. అక్కినేని నాగ చైతన్యతో ఎంగేజ్మెంట్ తర్వాత ఈ భామ తరుచుగా న్యూస్‌లో కనిపిస్తున్నారు. మణిరత్నం దర్శకత్వం వహించిన 'పొన్నియన్ సెల్వన్' సినిమా ఫ్రాంచైజీతో ఆమె మరోసారి నేషనల్ వైడ్‌గా తన యాక్టింగ్ కెపాసిటీని నిరూపించుకున్నారు. 'పొన్నియన్ సెల్వన్-1' సినిమా రిలీజై రెండు సంవత్సరాలు పూర్తైన సందర్భంగా చిత్ర బృందంతో కలిసి ఆమె సందడి చేశారు. ఈ క్రమంలో ఆమె సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్ ఒకటి వైరల్ అవుతోంది. తమిళనాడులో అత్యంత సంచలనం సృష్టించిన 'పొన్నియిన్ సెల్వన్' నవల ఆధారంగా దర్శకుడు మణిరత్నం తెరకెక్కించిన సినిమా పొన్నియిన్ సెల్వన్. రెండు భాగాలుగా తీర్చిదిద్దిన ఈ సినిమా ఘన విజయం సొంతం చేసుకుంది. తాజాగా ప్రకటించిన ప్రతిష్టాత్మక ఐఫా అవార్డులలో ఈ సినిమా సత్తా చాటింది. ఉత్తమ నటుడిగా విక్రమ్ అవార్డ్ అందుకోగా, క్రిటిక్స్ ఛాయిస్‌లో ఉత్తమ నటిగా ఐశ్వర్యారాయ్ నిలిచింది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ అంతా కలిసి ఫోటో షూట్ నిర్వహించారు. ఈ ఫోటోలను శోభిత ఇన్స్టాలో పోస్ట్ చేస్తూ ఆసక్తికరమైన క్యాప్షన్ పెట్టారు. ఈ ఫోటోలో హీరో విక్రమ్‌తో పాటు జయం రవి, కార్తి, ఐశ్వర్యారాయ్, త్రిషలతో కలిసి శోభితా ధూళిపాళ్ల ఫొటోలకి పోజ్ ఇవ్వగా 'వీరందరు ఎవెంజర్స్, నా పిల్లలకు వీళ్ల గురించి చెప్తాను' అంటూ ఆమె తన అభిమానాన్ని చాటుకున్నారు. 2016లో బాలీవుడ్ విలక్షణ దర్శకుడు అనురాగ్ కశ్యప్ దర్శకత్వం వహించిన 'రామన్ రాఘవ్ 2.0' చిత్రంతో తెరంగ్రేటం చేసిన శోభిత హిందీ ఇండస్ట్రీలో స్థిరపడిపోయారు. కాగా 2018లో అడివి శేష్ యాక్షన్ స్పై ఫిల్మ్ 'గూఢచారి'తో తెలుగు ప్రేక్షకులకు పరిచయమయ్యారు. 2022లో వచ్చిన పొన్నియన్ సెల్వన్‌తో మరోసారి జాతీయ గుర్తింపు పొందారు.

# ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ కాంబో

## చిత్రంలో సప్తసరాగాలు దాటి.. ఫేం రుక్మిణి వసంత్



గ్లోబల్ స్టార్ యాక్టర్ జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం దేవర సక్సెస్‌ను ఎంజాయ్ చేస్తున్నాడని తెలిసిందే. ఈ మూవీకి సీక్వెల్ కూడా రాబోతుంది. కాగా మరోవైపు ప్రశాంత్ నీల్ డైరెక్షన్‌లో ఎన్టీఆర్ 31 కూడా లాంఛ్ చేసి అభిమానులకు అదిరిపోయే గుడ్‌న్యూస్ చెప్పాడు. ఆగస్టులో హైదరాబాద్‌లోని రామానాయుడు స్టూడియోలో ఈ మూవీ లాంచింగ్ ఈవెంట్ కూడా గ్రాండ్‌గా జరిగింది. ఈ చిత్రాన్ని 2026 జనవరి 9న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు మేకర్స్. ఇప్పుడు రెండు వార్తలు అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తున్నాయి. ఈ చిత్రంలో సప్తసరాగాలు దాటి ఫేం రుక్మిణి వసంత్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించనుందట. దీనిపై అధికారిక ప్రకటన రావడమే తరువాయి అని ఇన్‌సైడ్ టాక్. అంతేకాదు ఈ చిత్రం బంగ్లాదేశ్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే కథతో ఉండబోతున్నట్టు ఇంకో వార్త నెట్టింట చక్కర్లు కొడుతోంది. బంగ్లాదేశ్‌కు వలస వెళ్లిన తెలుగు వాళ్లకు అండగా నిలిచే పాత్రలో తారక్ కనిపిస్తాడట. మొత్తానికి ప్రశాంత్ నీల్ పాన్ ఇండియా ప్రేక్షకులకు రీచ్ అయ్యేలా సినిమాను సిద్ధం చేస్తున్నాడని తాజా అప్‌డేట్ చెప్పకనే చెబుతోంది. ఈ క్రేజీ వార్త అఫీషియల్ కానప్పటికీ మూవీ లవర్స్, ఫ్యాన్ మాత్రం ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు.


# ప్రభాస్ మూవీలోకి మిథున్ చక్రవర్తి



సలార్', 'కల్కి' సినిమాల సక్సెస్‌తో రెబల్ స్టార్ ప్రభాస్ అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ప్రభాస్ నెక్ట్స్ లైనప్‌తో కూడా ఫ్యాన్స్ ఖుషీగా ఉన్నారు. ఈ నేపథ్యంలో సీతారామం చిత్రంతో నేషనల్ వైడ్‌గా క్రేజ్ సంపాదించుకున్న డైరెక్టర్ హను రాఘవాపుడితో ఓ సినిమా చేయనుండటం ఫ్యాన్స్‌కి మరింత కిక్కునిచ్చింది. ఫౌజి వర్కింగ్ టైటిల్‌తో ఈ సినిమా తెరకెక్కనుంది. ఇప్పటికే ఈ సినిమాలో యూట్యూబ్ సెన్సేషన్ ఇమాన్వి ఇస్మాయిల్ తో పాటు లెజెండరీ నటి జయప్రద నటించనుడటంతో సినీవర్గాలల్లో మూవీపై మరింత ఇంట్రెస్ట్ పెరిగింది. తాజాగా మరో లెజెండ్ ఈ సినిమాలో నటిస్తున్నట్లు నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ ప్రకటించడటంతో ఫ్యాన్స్ మరింత సంబరపడిపోతున్నారు. ఇటీవల రిలీజైన 'కల్కి 2898 సినిమాలో బాలీవుడ్ సూపర్ స్టార్ బిగ్ బి అమితాబ్ బచ్చన్ ప్రభాస్ కోసం నటించి మెప్పించాడు. కేవలం యాక్ట్ చేశాడన్నట్లు కాకుండా సినిమాకే ఆయువు పట్టులా వ్యవహరించి తన యాక్టింగ్ ఇంప్యాక్ట్ చూపించాడు. తాజాగా భారతదేశ చలన చిత్ర రంగంలో అత్యున్నత పురస్కారమైన దాదాసాహెబ్ పాల్కే అవార్డ్ పొందిన మిథున్ చక్రవర్తిని హను రాఘవపూడి ఫౌజి సినిమా కోసం కాంటాక్ట్ అయ్యారు. ఆయన కూడా ఈ ప్రాజెక్ట్ కి ఓకే చెప్పేశారు. దీంతో మరో సారి ఇంకో బాలీవుడ్ లెజెండ్ ప్రభాస్ సినిమాలో కీలకం కానున్నాడు. గతంలో 'గోపాల గోపాల' చిత్రంలో నెగిటివ్ షేడ్స్‌లో తన నటన ప్రావీణ్యంతో తెలుగు ప్రజలకు ఆయన పరిచయమే. గోపాల గోపాల ఒరిజినల్ వెర్షన్ ఓ మై గాడ్ మూవీలోను ఇదే పాత్రలో ఆయన నటించి అవార్డులు సాధించారు. అలాగే దేశంలోనే మూడో అత్యున్నత పురస్కారం పద్మభూషణ్‌తో పాటు 3 నేషనల్ అవార్డులు, రెండు ఫిల్మ్‌ఫేర్ అవార్డులు సాధించారు. కాగా ఈ సినిమాకి విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తుండగా సుదీప్ ఛటర్జీ సినిమాటోగ్రాఫర్‌గా పని చేస్తున్నారు.



# బేబీజాన్ షూట్‌లో పాల్గొననున్న సల్మాన్



బాలీవుడ్ స్టార్ యాక్టర్ సల్మాన్ ఖాన్‌లో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్నాడని తెలిసిందే. ఓ వైపు లీడ్ యాక్టర్‌గా చేస్తూనే.. మరోవైపు కామియో రోల్‌లో కూడా కనిపించబోతు న్నాడు. ఈ స్టార్ యాక్టర్ గెస్ట్ రోల్‌లో నటిస్తున్న చిత్రం బేబీ జాన్ నేషనల్ అవార్డు విన్నింగ్ హీరోయిన్ కీర్తి సురేశ్ బాలీవుడ్ డెబ్యూ ప్రాజెక్ట్ వరుణ్ ధవన్ లీడ్ రోల్‌లో నటిస్తున్నాడు. సల్మాన్ ఖాన్ ఈ మూవీ షూట్‌లో ఎప్పుడు జాయిన్ అవుతాడనే దానిపై ఆసక్తికర అప్‌డేట్ బయటకు వచ్చింది. తాజా టాక్ ప్రకారం అక్టో బర్ మొదటి వారంలో బేబిజాన్ చిత్రీకరణలో జాయిన్ కాబోతు న్నాడు. ఈ షెడ్యూల్‌లో వరుణ్ ధవన్, సల్మాన్ ఖాన్‌పై వచ్చే యాక్షన్ సీక్వెన్స్‌ను షూట్ చేయబోతున్నారట. ఈ సినిమాను డిసెంబర్ 25న ప్రపంచవాప్తంగా క్రిస్మస్ కానుకగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ఇప్పటికే ప్రకటించారు మేకర్స్. ఈ చిత్రంలో వామికా గబ్బి మరో హీరోయిన్‌గా నటిస్తోంది. బేబిజాన్ నుంచి ఇప్పటికే లాంఛ్ చేసిన ఫస్ట్ లుక్ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ మూవీకి థమన్ సంగీతం అందిస్తున్నాడు. ఈ చిత్రాన్ని సినీ1 స్టూడియోస్, జియో స్టూడియోస్‌తో కలిసి ప్రియాఅట్లీ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741